జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 12 జనవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 308 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షిణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:43 AM , సూర్యాస్తమయం : 06:11 PM. దిన ఆనందాది యోగము : చత్ర యోగము, ఫలితము: స్త్రీ లాభము, మర్యాద మన్ననలు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## అంతరిక్షంలో ఇస్రో 'అన్వేషణ'..

**2026 తొలి ప్రయోగానికి మొదలైన కౌంట్‌డౌన్!**

ఈ ఏడాది మొదట్లోనే తొలి ప్రయోగాన్ని చేపట్టేందుకు ఇస్రో సర్వం సిద్ధం చేసుకుంది. ఇప్పటివరకు భారత రక్షణ వ్యవస్థకు మూడో నేత్రంలా పనిచేస్తున్న ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్లను

మిగతా1 2లో..

## సుప్రీంకు చేరిన ఈడీ, దీదీ పంచాయితీ

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మధ్య తలెత్తిన వివాదం కలకత్తా హైకోర్టులో రసాభాసగా మారిన నేపథ్యంలో ఇరుపక్షాలూ సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఈ కేసు విచారణను హైకోర్టు ఈ నెల 14వ తేదీకి వాయిదా వేసిన నేపథ్యంలో

మిగతా 2లో..



## గజనీ, ఔరంగజేబులు మట్టిలో కలిసిపోయారు..

- సోమనాథ్ ఆలయం అలాగే ఉంది
- ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు
- సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ లో పాల్గొన్న ప్రధాని

మూడు రోజుల గుజరాత్ పర్యటనలో భాగంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్‌లో పాల్గొన్నారు. శనివారం ప్రధాని మోదీ సోమనాథ్ చేరుకున్నారు. ప్రముఖ క్షేత్రాన్ని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాత్రి

మిగతా 12లో..



# దాడులు తప్పవా?





- ఇరాన్‌పై మళ్లీ దాడులకు సిద్ధమైన అమెరికా?
- ఇప్పటికే పలుమార్లు టెహ్రాన్‌కు ట్రంప్ హెచ్చరిక
- ఇరాన్‌లో మిన్నంటిన ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలు
- నిరసనలు, అల్లర్లలో ఇప్పటికే 203మంది మృతి
- నిరసనకారులకు మద్దతు పలుకుతున్న అమెరికా
- నిరసనలను అణచివేస్తే జోక్యం తప్పదన్న అమెరికా

ఇరాన్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా మొదలైన ఆందోళనలు అంతకంతకూ పెరుగుతున్నాయి. అధికార యంత్రాంగం వాటిపై ఉక్కుపాదం మోపుతుండటంతో అమెరికా జోక్యం చేసుకునేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ విషయమై అగ్రరాజ్యం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టెహ్రాన్‌కు పలుమార్లు హెచ్చరిక చేశారు. శాంతియుతంగా జరుగుతున్న ఆందోళనలను హింసాత్మక చర్యలతో అణిచివేస్తే తాము జోక్యం చేసుకోవాల్సి వస్తుందన్నారు. అదే జరిగితే టెహ్రాన్ పెద్దకష్టంలో పడినట్లేనని పేర్కొన్నారు. అమెరికా ప్రతిస్పందనలో పదాతి దళాలు పాల్గొనవంటూ ట్రంప్ తెలిపారు. ఇరాన్‌కు గట్టి దెబ్బ తగిలేలా దాడులు ఉంటాయని హెచ్చరించారు. ఎప్పుడూ లేనివిధంగా స్వాతంత్ర్యం కోసం ఉద్యమిస్తున్న ఇరాన్ ప్రజలకు తమ మద్దతు ఉంటుందని సామాజిక మాధ్యమం ద్వారా ట్రంప్ శనివారం ప్రకటించారు. ఆ తర్వాత అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో సంభాషించారు. ఇరాన్‌లో ప్రజా

మిగతా 2లో..

## ఎస్ఎల్‌బీసీ సొరంగం తవ్వకాలకు ఆధునిక పరిజ్ఞానం

**ప్రాజెక్టు పూర్తిచేసి నల్గొండలో ఫ్లోరోసిస్ లేకుండా చేస్తాం**

**ఎస్ఎల్‌బీసీ పనుల పురోగతిపై మంత్రి ఉత్తమ్ సమీక్ష**



ఎస్ఎల్‌బీసీ పనుల పురోగతిపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ఇంజనీర్ ఇన్ చీఫ్ అంజద్ హుస్సేన్, ఇంజనీర్లతో మంత్రి సమావేశమై పనుల పురోగతిపై చర్చించారు. యుద్ధ ప్రాతిపదికన పునఃప్రారంభ పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. సొరంగం తవ్వడానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించనున్నట్లు తెలిపారు. లగించిన

మిగతా 12లో..

# మేడారంలో పెరిగిన భక్తుల రద్దీ

### వనదేవతల వద్ద కిక్కిరిసిన భక్తజనం

### వనదేవతలను దర్శించుకున్న భట్టి

### అడవి తల్లులకు మంత్రుల పూజలు

వరుస సెలవులు రావడంతో భారీగా తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. రద్దీ కారణంగా సమ్మక్క సారలమ్మ గద్దెల మీదకు భక్తులను పోలీసులు అనుమతించడం లేదు. మేడారంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పర్యటించారు. ఆయనతో పాటు మంత్రులు కొండా సురేఖ, సీతక్క, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌లు ఈ పర్యటనలో పాల్గొన్నారు. అధికారులతో కలిసి మేడారం జాతర పనులపై సమీక్షా సమావేశం నిర్వహించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. మేడారం మహాజాతర తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మహాజాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. మేడారంలో శాశ్వత నిర్మాణాలు

మిగతా 2లో..

## తెలంగాణలో సినిమా పాలిటిక్స్..

- సచివాలయంలో సస్పెన్స్ థ్రిల్లర్!
- మంత్రికి తెలియకుండానే జీవోలా?
- సినిమా పరిశ్రమపై రాజకీయ కక్షలు
- మాట ఇచ్చి తప్పిన ముఖ్యమంత్రి?
- గవర్నర్ విచారణకు డిమాండ్ చేస్తున్నాం
- రాష్ట్ర ప్రభుత్వంపై హరీష్ రావు సెటైర్లు

తెలంగాణలో ప్రస్తుతం థియేటర్ల కంటే సెక్రటేరియట్ లోనే పెద్ద సస్పెన్స్ థ్రిల్లర్ సినిమా నడుస్తోందని విపక్షాలు విమర్శిస్తున్నాయి. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా, ఉంటే అది ఎవరి కంట్రోల్‌లో ఉందనే అనుమానాలు

# వంద కిలోమీటర్ల క్యూ..

### సంక్రాంతికి పల్లెబాట పట్టిన జనం

### పంతంగి టోల్ ప్లాజా వద్ద భారీ రద్దీ

సంక్రాంతి సెలవులు మొదలైన వేళ ప్రజలు సొంతూరి బాట పడుతున్నారు. ఖమ్మం జిల్లాలోని ఆర్టీసీ బస్టాండ్‌లు కిక్కిరిసిపోతున్నాయి. పండగ రద్దీతో ప్రధాన బస్టాండ్లు కిటకిటలాడుతున్నాయి. హైదరాబాద్, ఖమ్మం జిల్లా ఆంధ్ర సరిహద్దు కాటంతో జనం పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. పండుగకు సొంతూళ్లకు వెళ్లే వారితో ప్రయాణ ప్రాంగణాల్లో రద్దీ నెలకొంది. ప్రయాణికులతో హైదరాబాద్ తో పాటు తెలంగాణలోని పలు బస్టాండ్స్ కిటకిటలాడుతోంది. ఆంధ్ర వైపు వెళ్లే అన్ని బస్సుల్లో రద్దీ విపరీతంగా పెరిగింది. ఖమ్మం సహా ఇతర జిల్లాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. చీఎ 65 పై సంక్రాంతి పండగవాహనాల రద్ది పై మరింత సమాచారం పంతంగి టోల్ ప్లాజా వద్ద కార్లు

మిగతా 2లో..



## రూ.547 కోట్ల సైబర్ క్రైమ్..

ఎంత అవగాహన కల్పిస్తున్నా.. నిరక్షరాస్యుల కన్నా చదువుకున్న వారే సైబర్ మోసగాళ్లకు చిక్కి దారుణంగా మోసపోతున్నారు. మొన్న ఏకంగా సీనియర్ ఐపీఎస్ అధికారి సతీమణి కొన్ని కోట్ల రూపాయలు మోసపోగా తాజాగా మారుమూల ప్రాంతంలో ఏకంగా వందల కోట్ల సైబర్ నేరం జరిగింది. రూ.547 కోట్ల సైబర్ నేరం జరగడం తీవ్ర సంచలనం రేపగా.. ఈ సంఘటనపై

మిగతా 12లో..

## డిజిటల్ అరెస్ట్ కు వృద్ధ దంపతులు బలి

**రూ.14.85 కోట్లు పోగొట్టుకున్న దంపతులు**

మిగతా 12లో..

దేశ రాజధాని ఢిల్లీలో అత్యంత భారీ సైబర్ మోసం వెలుగులోకి వచ్చింది. పోలీసు, టెలికాం అధికారులుగా నమ్మించి, 'డిజిటల్ అరెస్ట్ల పేరుతో ఓ ఎన్ఆర్ఐ వృద్ధ డాక్టర్ దంపతుల నుంచి సైబర్ నేరగాళ్లు ఏకంగా రూ.14.85 కోట్లు కాజేశారు. దాదాపు 17 రోజుల పాటు వారిని భయభ్రాంతులకు గురిచేయడం

మిగతా 12లో..

# రాష్ట్రంలో చంపేస్తోన్న చలి

### శీతల గాలులతో ప్రజలు తీవ్ర అవస్థలు

### రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల కనిష్ఠ ఉష్ణోగ్రతలు



రాష్ట్రంలో చలి చంపేస్తోంది. శీతల గాలులతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే బెంబేలెత్తిపోతున్నారు. రాత్రి నుంచి ఉదయం వరకు చలి వణికిస్తుంటే, ఉదయం 8 గంటల నుంచి 11 గంటల మధ్య, సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల మధ్య శీతల గాలులు పంజా విసురుతున్నాయి. శనివారం సాయంత్రం నుంచి ఆదివారం ఉదయం వరకు రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా భీంపూర్‌లో అత్యల్పంగా 7 డిగ్రీల సెల్సియస్, సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో 7.9 డిగ్రీల సెల్సియస్ ఉండగా, 8 జిల్లాల్లో

మిగతా 2లో..

# సంపాదకీయం

## నిర్వాసితులను ఆదుకోవాలి

పోలవరం కావచ్చు...మల్లన్న సాగర్ కావచ్చు లేదా కొండపోచమ్మ సాగర్ కావచ్చు లేదా..గతంలో గంగవరం పోర్టు కావచ్చు..ప్రాజెక్టులు ఏవైనా త్యాగం ప్రజలది, భోగం కార్పోరేట్లది అవుతోంది. వేలకోట్లు పెట్టి ప్రభుత్వాలు కట్టించే ప్రాజెక్టులు సైతం కార్పోరేట్లకు ధారదత్తం చేస్తున్నారు. భూముల సేకరణ, ఇళ్లను సేకరించడం తరవాత వారికి కబుర్లు చెప్పడం ఆ తరవాత వారి త్యాగాలను మరచిపోతున్నారు. గంగవరం పోర్టు కోసం త్యాగం చేసిన మత్స్యకారులు రోడ్డున పడ్డారు. పోర్టును పొందిన ఆదానీ ఒడ్డున పడ్డారు. ఇలా ఏ ప్రాజెక్టు తీసుకున్నా ఇదే చరిత్ర కనిపిస్తుంది. ఘనత వహించిన తెలంగాణ వల్లభుడు కెసిఆర్ హయాంలో మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌లకు భూములు ఇచ్చి, ఊర్లను త్యాగం చేసిన వారు ఆగమయ్యారు. కెసిఆర్, ఆయన అనుయాయులు పొలాలు మాత్రం పచ్చగా తడుస్తున్నాయి. తాజాగా అమరావతి రాజధాని కోసం లక్ష ఎకరాలు సేకరిస్తున్నారు. అయినా పాలకలు భూదాహం తీరడం లేదు. అమరావతిలో భూమి తీసుకున్న రైతులకు అరకొరగానే పరిహారం అందించారు. ప్లాట్లను సక్రమంగా అందించలేదు. బహిరంగంగా వారిపై ప్రశంసలు కురిపించడం తప్పవారికి లబ్ది చేకూర్చడం లేదు. ఇంకా ప్లాట్ల కోసం అక్కడి రైతులు పాట్లు పడుతూనే ఉన్నారు. తాజాగా రెండోదఫా భూసేకరణ మొదలయ్యింది. ఈ అభివృద్ధి ఏ ప్రజల కోసమన్నది పాలకులు ఆలోచన చేయాలి. ప్రజలను ముంచి చేసే పనులు మంచి ఎలా అవుతాయి. పోలవరం సంగతి చూస్తే అక్కడి నిర్వాసితులు దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారిని పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ఇలా దేశవ్యాప్తంగానే కాదు... తెలుగు రాష్ట్రాల్లో ఘనత వహించిన పాలకులు రైతులను నట్టేట ముంచుతున్నారు. పోలవరంలో సర్వస్వం కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయమైన పరిహారం, పునరావాసం లభించని దుస్థితి ఇప్పటికీ కొనసాగడం అత్యంత విచారకరం.ప్రాజెక్టు పూర్తయి అన్ని ప్రాంతాలకు నీరు అందించడం మునక ప్రాంతంలో 1.20 లక్షల కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారమైతేనే సాధ్యమవుతుంది. నిర్వాసితులకు భూమికి భూమిగానీ, ఇల్లు కట్టించడంగానీ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలుగానీ జరగలేదు. కట్టించిన కాలనీల్లో వర్షం వస్తే ఇళ్లు కారుతున్నాయి. శ్మశానాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రార్థనా స్థలాల వంటివేవీ లేవు. 1986లో ఒకసారి, 2022లో మరోసారి వచ్చిన వరద ప్రభావ ప్రాంతాలను పరిశీలిస్తే మునక ప్రాంతంలో జరిగిన కాంటూరు సర్వే, తరువాత చేపట్టిన లైడార్ సర్వే ఏదీ వాస్తవాలను వెల్లడించడం లేదని రుజువైంది. తాజాగా నిర్వాసితుల బ్యాంకు ఎకౌంట్లలో జమచేస్తున్న పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ 2017కు ముందు అంచనాల ప్రకారం నిర్ణయించినవి కావడం గమనార్హం. 2017 తర్వాత డ్యామ్ అంచనాలు రెండుసార్లు సవరించారు కానీ నిర్వాసితులకు మాత్రం పాత ప్యాకేజిలే! పెళ్లయిన యువతులకు పునరావాస ప్యాకేజీ ఇవ్వడం లేదు. పురుషులతో సమానంగా స్త్రీలకు కూడా ప్యాకేజీ అమలు చేయాలి కదా! నాటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించినా అది అమలుకు నోచుకోలేదు. ఈ ప్రభుత్వం అయినా ప్యాకేజీ తాజా ధరలకు అనుగుణంగా సవరించి పెంచి ఇస్తుందేమోనని నిర్వాసితులు ఆశిస్తున్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు వాటి ఊసే ఎత్తుకోలేదు. పర్యటనలో డ్యామ్ నిర్మాణ పనులను ఆమూలాగ్రం పరిశీలించిన ఆయన ముంపు ప్రాంతాలను, పునరావాస కాలనీలను కూడా సందర్శిస్తే బాగుండేది. అక్కడి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటే వాటిని సత్వరం పరిష్కరించడానికి, అనేక అవకతవకలను, సర్వేలో జరిగిన పొరపాట్లను సరిదిద్దడానికి అవకాశం వుండేదని ప్రాజెక్టు బాధితుల భావన. వచ్చే సంవత్సరం జరిగే గోదావరి పుష్కరాల్లోగా అంటే మార్చి నెలకల్లా పోలవరం ప్రాజెక్టు జాతికి అంకితం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వాసితులకు న్యాయం చేయడానికి కృషి చేయడం లేదు. తీయని మాటలు తప్ప చిత్తశుద్ధ ఇకానరావడం లేదు. జలయజ్ఞంలో పోలవరం ప్రాజెక్టు ప్రతిపాదించినపుడు ఒకటే దశ. కానీ రాష్ట్ర విభజన చట్టం దాన్ని జాతీయ ప్రాజెక్టుగా పేర్కొనడంతో నిర్మాణ బాధ్యత కేంద్రానిదయ్యింది. నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మొదటంతా కేవలం ఇరిగేషన్ కాంపొనెంట్ మాత్రమే బాధ్యతని, అంటే డ్యాం, ప్రధాన కాలువల నిర్మాణమేనని బుకాయించి, పునరావాస పునర్నిర్మాణ విషయాన్ని దాటవేస్తూ వచ్చింది. ఆ తరువాత ప్రాజెక్టును రెండు దశలుగా మార్పించింది. డ్యాం 41.15 మీటర్ల ఎత్తు వరకు మొదటి దశగానూ, పూర్తి రిజర్వాయర్ మట్టం 45.72 మీటర్లు రెండోదశ అన్నారు. రాష్ట్రంలో అధికార పార్టీలు మారినా అప్పుడు, ఇప్పుడూ కేంద్రం కనుసన్నల్లో నడుచుకుంటున్నవే కనుక తలాడించాయి. అయితే, డ్యాం నిర్మాణం విషయంలో మాత్రం ఇది వర్తించదనీ, నిర్మాణం మొత్తం ఒకటిగానే పూర్తవుతుందని అప్పటి, ఇప్పటి ముఖ్యమంత్రులు చెబుతున్నారు. కాబట్టి నిర్వాసితులను పొమ్మనకుండా పొగబెట్టిన చందంగా రిజర్వాయర్‌లో నీరు నింపి వెళ్లగొట్టడానికే ఈ కుట్ర. అందుకనే దశలవారీ కాకుండా పూర్తి ఎత్తు వరకూ ఆర్ ఆండ్ ఆర్ మొదట పూర్తి చేశాకనే ప్రాజెక్టు నిర్మాణం అని నిర్వాసితులు ఘోష పెడుతున్నారు. మొదటి దశకు సంబంధించిన 41.15 మీటర్ల పరిధిలోని నిర్వాసితులకు 2027 జనవరికల్లా పునరావాసం పూర్తి చేయనున్నట్లు బుధవారంనాడు ముఖ్యమంత్రి చెప్పారు. ఆ లెక్కలు చూసినా మొదటి దశకు సంబంధించిన ఆర్‌అండ్‌ఆర్ అమలు సైతం ఇంకా ఆమడదూరంలో వుందని తేటతెల్లమవుతోంది.దయాఫ్రం వాల్ నాణ్యంగా నిర్మించనందున వరదలకు దెబ్బతిన్నది. విదేశీ నిపుణులు సైతం దీన్ని నిర్ధారించారు కానీ వారిచ్చిన నివేదికను బహిరంగపరచలేదు. మరమ్మతులకు అదనంగా రూ.900 కోట్లు ఇచ్చారేతప్ప దయాఫ్రం వాల్ దెబ్బతినడానికి కారణమైన కాంట్రాక్టర్లపై ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. నిర్మాణంలో అవకతవకలను సరిచేయడానికి భవిష్యత్తులో డ్యాం భద్రతకు అవసరమైన చర్యలను పారదర్శకంగా తీసుకోవాలి. కానీ దయాఫ్రం వాల్ దెబ్బతిన్నా కనిపెట్టలేక పోయారని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఆరేడు సంవత్సరాలు ఆలస్యం అవుతోందని సిఎం చంద్రబాబు చెప్పారే తప్ప అందుకు కారణమైన కాంట్రాక్టర్, ఆనాటి పనులు సర్టిఫైచేసిన ఉన్నతాధి కారులు, గత ప్రభుత్వంలో ఈ అంశాల్లో నిర్ణయాలు చేసినవారిపై ఎలాంటి చర్యలనూ వెల్లడించలేదు. ఇప్పటికైనా ముందు నిర్వాసితులను ఆదుకోవాలి. దుబారా హెలికాప్టర్ ఖర్చులు తగ్గించుకుని వారికి న్యాయం చేయాలి.

# పురోగతి పథంలో రెండేళ్ల ప్రజాపాలన

ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించి దశాబ్దం దాటిన తర్వాత, తెలంగాణను సమానత్వం, సమృద్ధి, సంక్షేమం దిశగా నడిపించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రేవంత్ రెడ్డి సారథ్యంలోని 'ప్రజా ప్రభుత్వం' రెండేళ్లు పూర్తి చేసుకుంది. ఈ సమయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, ప్రారంభించిన పథకాలు, అమలు చేసిన సంస్కరణలు.. రాష్ట్ర పాలనకు కొత్త దిశ నిర్దేశించాయి. సరికొత్త పాలనకు బాటలు వేశాయి. నాణ్యమైన విద్య మొదలు ఉద్యోగాల కల్పన వరకు, మెరుగైన వైద్యం నుంచి ప్రజారోగ్యం వరకు, స్త్రీ, శిశు సంక్షేమం నుంచి మహిళా సాధికరత వరకు, వ్యవసాయం మొదలు టూరిజం వరకు, యువత నుంచి వృద్ధుల వరకు.. ఇలా సబ్బండ వర్గాల సంక్షేమం కోసం 'ప్రజా ప్రభుత్వం' ఎన్నో కార్యక్రమాలు, పథకాలను విజయవంతంగా అమలు చేస్తోంది. రెండేళ్ల పాలనలో ఆరు గ్యారెంటీల అమలుకు రూ.76,382 కోట్లు ఖర్చు చేసిందంటేనే ప్రజల కోసం నిరంతరం పని చేయాలన్న తపన ప్రజా ప్రభుత్వానికి ఎంతలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణానికి రూ.8,402 కోట్లు, గృహజ్యోతికి రూ.3,438 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లకు రూ. 3,200 కోట్లు, ఆరోగ్యశ్రీకి రూ.3,000 కోట్లు, రైతు రుణమాఫీకి రూ.20,616 కోట్లు, రైతు భరోసాకు రూ.20,000 కోట్లు, యంగ్ ఇండియా స్కూళ్లకు రూ. 15,600 కోట్లు, రూ.500కే గ్యాస్ సిలిండర్ స్కీమ్‌కు రూ.700 కోట్లు వెచ్చించింది ప్రజా ప్రభుత్వం. ప్రజా ప్రభుత్వం గడిచిన రెండేళ్లలో రైతు సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యమిచ్చి, రూ.లక్ష కోట్లకు మించి ఖర్చు చేసింది. వ్యవసాయ రంగం రాష్ట్ర స్థూల ఉత్పత్తి విలువలో (GSVA) 6.7 శాతం వృద్ధిని నమోదు చేసుకుంది. వ్యవసాయ రంగం వాటా గత ఏడాది రూ. 1,00,004 కోట్ల నుంచి 2024-25 అంచనాల ప్రకారం రూ. 1,06,708 కోట్లకు చేరింది. 2024-25 సీజన్‌లో సాగు విస్తీర్ణం 220.77 లక్షల ఎకరాలకు పెరిగడంతో పాటు దిగుబడి రికార్డ్ స్థాయిలో 320.62 లక్షల మెట్రిక్ టన్నులకు చేరింది. అంతేకాదు.. తెలంగాణ వరి సాగు విస్తీర్ణం, దిగుబడిలో పంజాబ్‌ను అధిగమించింది. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే అగ్రగామిగా నిలిచింది. దేశంలోనే వరిసాగు విస్తీర్ణంలో తెలంగాణ నెంబర్ వన్ స్థానాన్ని నిలబెట్టుకుంది. దాదాపు 25 లక్షల రైతు కుటుంబాలకు ఒకేసారి రూ.2 లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేసింది. తొలి ఏడాదిలోనే రూ. 20,616 కోట్ల రుణాలను మాఫీ చేసింది. రైతు భరోసా ద్వారా ఎకరానికి రూ.12 వేల చొప్పున రాష్ట్రంలోని రైతులందరికీ ఈ ఏడాది వానాకాలం పంటలకు కేవలం 9 రోజుల్లోనే రూ. 8,744 కోట్ల నిధులను జమ చేసి రికార్డు వేగం నమోదు చేసింది. వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు పథకాన్ని నిరాటంకంగా కొనసాగించి, ప్రతి ఏడాది దాదాపు రూ. 10,444 కోట్లు సబ్సిడీగా చెల్లించింది. అటు.. 42.16 లక్షల మంది రైతు కుటుంబాల పేరిట ప్రీమియం చెల్లించి, ఏ కారణంతో మరణించినా రూ. 5 లక్షల బీమా పరిహారం అందిస్తోంది. సన్న వడ్లకు రూ. 500 బోనస్ ప్రకటించి, సన్నాలు అమ్మిన రైతులకు ఇప్పటికే రూ. 314 కోట్ల బోనస్ చెల్లించింది. ప్రకృతి విపత్తుల నుంచి రైతులకు నష్టపరిహారం అందేలా పంటల బీమాను పునరుద్ధరించింది. భారీ వర్షాలకు నష్టపోయిన 94,462 మంది రైతులకు రూ. 95.39 కోట్లు, ఇటీవల నష్టపోయిన 36,449 మంది రైతులకు రూ. 44.19 కోట్లు పరిహారం అందించింది. 'ధరణి' పోర్టల్‌ను రద్దు చేసి, రైతులకు తమ భూములపై హక్కులు కల్పించే భూభారతి చట్టంను అమల్లోకి తెచ్చింది. రైతులకు సలహాలు, సూచనలు అందించేందుకు రైతు నేస్తం పథకాన్ని అమలు చేసింది. కొత్తగా వ్యవసాయ అధికారులు(144), ఉద్యానవన శాఖలో హార్టికల్చర్ ఆఫీసర్ల (18) నియామకాలు చేపట్టింది. రెండేళ్లలో ప్రజాప్రభుత్వం 61,379 ఉద్యోగాలు ఇచ్చింది. త్వరలోనే లక్షన్నర ఉద్యోగాల మైలురాయిని అందుకునే దిశగా చర్యలు చేపట్టింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా 13 సార్లు 'కొలువుల పండగ' వేడుకలు నిర్వహించి, నిరుద్యోగులకు నియామక పత్రాలను అందించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో వార్షిక జాబ్ క్యాలెండర్ ప్రకటించి, నియామకాలను నిరంతర ప్రక్రియగా నిర్వహించే వినూత్న విధానాన్ని అమల్లోకి తెచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి యూపీఎస్సీ తరహాలో టీజీపీఎస్సీ ప్రక్షాళన చేపట్టి, వయో పరిమితిని సడలించి, నియామకాలకు ఉన్న అడ్డంకులను తొలగించారు. అంతేకాదు, విద్యా వ్యవస్థలో ఖాళీల భర్తీకి ప్రాధాన్యమిస్తూ, తొలి ఏడాదిలోనే మెగా డీఎస్సీ నిర్వహించి 10,006 పోస్టులు భర్తీ చేసింది. కానిస్టేబుల్ పోస్టులకు ఉన్న అడ్డంకులను అధిగమించి, ఎంపికైన 16,067 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించింది. మెడికల్, హెల్త్ రిక్రూట్‌మెంట్ బోర్డు విషయానికి వస్తే, ఆరోగ్యశాఖలో 8,666 మంది ఉద్యోగ నియామకాలు పూర్తి చేసింది. వీటిలో 6,956 స్టాఫ్ నర్స్ పోస్టులు ఉన్నాయి. రద్దైన గ్రూప్-1 పరీక్షను కొత్త నోటిఫికేషన్‌తో (562 పోస్టులు) విజయవంతంగా నిర్వహించింది. గ్రూప్ 2 ఫలితాలు విడుదల చేసి 782 మందికి నియామక పత్రాలు అందించింది. రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉచిత వైద్య పరిమితిని రూ. 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచింది. కొత్తగా 163 రకాల చికిత్సలను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చి, మొత్తం చికిత్సల సంఖ్యను 1835కి పెంచింది. నెట్‌వర్క్ హాస్పిటల్స్ సంఖ్య 496కి పెరిగింది. 9 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను అందుబాటులోకి తెచ్చి, ఎంబీబీఎస్ సీట్లను 4140కి పెంచింది. కొత్తగా 16 నర్సింగ్ కాలేజీలు (960 సీట్లు), 28 పారామెడికల్ కాలేజీలు (1680 సీట్లు) ప్రారంభించింది. ప్రతి జిల్లాలో ఎన్‌సీడీ క్లినిక్స్‌ను అందుబాటులోకి తెచ్చింది. అన్ని జిల్లా కేంద్రాల్లో డే కేర్ కేన్సర్ సెంటర్లను ప్రారంభించింది. కొత్తగా 18 డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేసింది, ప్రస్తుతం మొత్తం 102 సెంటర్లు ఉన్నాయి. లక్షల ఖరీదైన ఐవీఎఫ్ (IVF) సేవలను ఉచితంగా అందించాలని నిర్ణయించింది. 213 కొత్త అంబుస్స్ లను ప్రారంభించి, ప్రతి మండలానికి ఒక అంబులెన్స్ అందుబాటులోకి తెస్తోంది. మహిళల సాధికారత, స్వావలంబనకు ఈ రెండేళ్లలో 'ప్రజా ప్రభుత్వం' దేశంలోనే ఎక్కడా లేని విధంగా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టింది. మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.26,000 కోట్ల రుణాలను పంపిణీ చేసింది. కొత్తగా 2,25,110 సంఘాలు రూ.4825.54 కోట్ల వ్యాపారాలను ప్రారంభించాయి. 22 జిల్లాల్లో ఇందిరా మహిళాశక్తి భవనాల నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. తెలంగాణ సచివాలయంతో పాటు జిల్లా కలెక్టరేట్లు, పర్యాటక ప్రదేశాల్లో 214 ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్లు ప్రారంభమయ్యాయి. అంతేకాదు.. పారిశ్రామికవేత్తలతో పోటీ పడేలా మహిళా సంఘాలతో పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయించిన ఘనత ప్రజా ప్రభుత్వానికే దక్కుతుంది. మహిళా సమాఖ్యల వద్ద ఉన్న రూ.54 కోట్లతో 151 కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకు ఇవ్వడంతో, మహిళా సంఘాలను బస్సులకు ఓనర్లను చేసింది. మరో 449 బస్సులను కొనుగోలు చేయాలని నిర్ణయించింది. తెలంగాణ వ్యాప్తంగా కోటి మంది మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇటీవలే లాంఛనంగా ప్రారంభమైంది గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన అనేక అంశాలను పునరుద్ధరించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల గుండెల్లో ఆత్మగౌరవాన్ని నింపింది. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సాంస్కృతిక, సామాజిక అవశ్యకతలను తీర్చే దిశగా ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాయి. తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే "జయ జయహే తెలంగాణ" గేయానికి రాష్ట్ర గీతంగా అధికారిక గుర్తింపు ఇవ్వడం చారిత్రాత్మక నిర్ణయం. ఈ గీతాన్ని రచించిన అందెశ్రీకు ప్రభుత్వం ఇచ్చిన గౌరవం, తెలంగాణ సాంస్కృతిక చైతన్యానికి తెలిపిన మన్ననగా నిలిచింది. తొలి స్వరాల్లోనే తెలంగాణ గర్వాన్ని పలికించే ఈ గేయాన్ని అధికారిక గీతంగా ఆమోదించడం ద్వారా ప్రజా ప్రభుత్వం తెలంగాణ భావజాలాన్ని మరింత బలపరిచింది. గతంలో విస్మరణకు గురైన సృజన, సంస్కృతి, సాహిత్యాన్ని మళ్లీ వెలుగులోకి తెచ్చే ప్రయత్నాలతో ప్రజల మనసులు గెలుచుకుంది. పదేళ్ల విధ్వంసపు ఆనవాళ్లను చెరిపేసి తెలంగాణ పునర్ వైభవాన్ని కొనసాగిస్తూనే.. సమగ్ర అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చినట్లు వెల్లడించింది. తెలంగాణను ఫ్యూచర్ స్టేట్‌గా, హైదరాబాద్‌ను ఫ్యూచర్ సిటీగా ప్రపంచానికి పరిచయం చేసేందుకు నిర్వహించిన 'గ్లోబల్ సమ్మిట్' విజయవంతం కావడమే కాకుండా.. ఏకంగా రూ.5.75 లక్షల పెట్టుబడులు రావడం యావత్ తెలంగాణకు గర్వకారణం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం రెండేళ్లలో వ్యవసాయ రంగం వృద్ధి, ఉద్యోగ కల్పన, ఆరోగ్య సేవల్లో అనూహ్యమైన వేగాన్ని ప్రదర్శించింది. కఠినమైన సవాళ్లను అధిగమించి, ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పాలనను అందిస్తూ, తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపే దిశగా ఈ ప్రస్థానం కొనసాగుతోంది. తెలంగాణను వచ్చే 30 ఏళ్లకు సిద్ధం చేసే విజన్‌ను ముందుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాలు, ప్రజల జీవితాల్లో శాశ్వత మార్పుకు దారి తీయగలిగే బాటలు వేస్తున్నాయి. తెలంగాణ పున:నిర్మాణ దార్శనికుడిగా రేవంత్ రెడ్డి నిలువనున్నారు.



– ఎక్కులూరి నాగార్జున్ రెడ్డీ,
సీనియర్ జర్నలిస్ట్,
9032042014

# దాడులు తప్పవా?

ఆందోళనలు, సిరియా, గాజాలో పరిస్థితులపై చర్చించినట్లు సమాచారం. ధైర్యవంతులైన ఇరాన్ ప్రజలకు అమెరికా మద్దతు ఉంటుందని సోషల్ మీడియాలో రూబియో ఓ పోస్టు పెట్టారు. టెహ్రాన్‌లో మొదలైన నిరసనలు ఇరాన్‌లోని ఇతర ప్రాంతాలు సహా విదేశాలకు విస్తరించటమే కాకుండా అమెరికా మద్దతు ప్రకటించటంతో సుప్రీం లీడర్ ఖమేనీ తీవ్రంగా స్పందించారు. ట్రంప్ పేరు ప్రస్తావించకుండా మరోదేశం అధ్యక్షుడిని సంతోషపరిచేందుకు ఆందోళనకారులు తమ వీధులను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ఖమేనీ ప్రసంగాన్ని రెండు రోజులక్రితం ఇరాన్ అధికార ఛానల్ ప్రసారం చేసింది. నిరసనలను కట్టడి చేయాలని అధికార యంత్రాంగాన్ని ఆయన ఆదేశించినట్లు సమాచారం. ఈ ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. పలుచోట్ల వాహనాలకు, ప్రభుత్వ కార్యాలయాలకు నిప్పుపెట్టారు. దీంతో ఇరాన్ సైన్యం కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు వంద మందికిపైగా చనిపోయినట్లు తెలుస్తోంది. వాస్తవంగా ఆ సంఖ్య చాలా ఎక్కువే ఉంటుందని మానవ హక్కుల సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. అక్కడి పరిస్థితులు బయటి ప్రపంచానికి తెలియకుండా ఆంక్షలు విధించారు. ఇంటర్నెట్, అంతర్జాతీయ టెలిఫోన్ కాల్స్‌ను నిలిపివేశారు. తాజా పరిణామాల వేళ ఇరాన్ పార్లమెంట్ సమావేశమైంది. దేశంలో నెలకొన్న పరిస్థితులపై చర్చించింది. ఈ క్రమంలో ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ అమెరికా, ఇజ్రాయెల్‌కు హెచ్చరిక చేశారు. పలువురు సభ్యులు అమెరికాకు వ్యతిరేకంగా, తమ సుప్రీం లీడర్ ఖమేనీకి అనుకూలంగా నినాదాలు చేసినట్లు తెలుస్తోంది.ఇరాన్‌లో కొనసాగుతున్న ఆందోళనలు విదేశాలకు సైతం వ్యాపించాయి. లండన్‌లో ఇరాన్ ఎంబసీ కార్యాలయం వద్ద నిరసనలు జరిగాయి. ఇరాన్ ఎంబసీ బల్కనీపైకి ఎక్కి ఇస్లామిక్ రిపబ్లిక్ జెండాను తొలగించిన ఆందోళనకారులు, దానిస్థానంలో 1979 నాటి పతాకాన్ని ఎగురవేశారు.

# రాష్ట్రంలో చంపేస్తోన్న చలి

10.1 డిగ్రీల నుంచి 11 డిగ్రీల మధ్య, 12 జిల్లాల్లో 10 డిగ్రీల్లోపు, మిగిలిన జిల్లాల్లో 11.1 నుంచి 14 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తెలంగాణవైపు తూర్పు, ఆగ్నేయ దిశల నుంచి దిగువస్థాయి గాలులు వీస్తుండటంతో రానున్న 3 రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని, 11 నుంచి 15 మధ్య ఉష్ణోగ్రతలు ఉంటాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం వల్ల తెలంగాణ రాష్ట్రంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. గత కొన్నిరోజులుగా రాత్రివేళల్లో చలి తీవ్రత అంతకంతకూ పెరుగుతోంది. మధ్యాహ్న సమయంలోనూ ప్రజలు బయటకు వచ్చేందుకు భయపడుతున్నారు. ముఖ్యంగా శనివారం పట్టపగలే చలి గజగజ వణికించింది. ఈ చలికి తోడు పొద్దున పూట మంచు దట్టంగా అలుముకుంటోంది. 9, 10 గంటలు దాటుతున్నా మంచు తెర వీడటం లేదు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో శనివారం ఉదయం నుంచి శీతలగాలులు వీస్తుండగా, సూర్యుడు మాత్రం మబ్బుల మాటు నుంచి బయటకు కనిపించలేదు. సాయంత్రానికి పలుచోట్ల చిరుజల్లులు కురిశాయి. రోజంతా చలి తీవ్రత ఉంటుండటంతో చిన్నారులు, వృద్ధులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ 2 జిల్లాల్లో శనివారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆయా ఆటోమేటిక్ వెదర్ స్టేషన్‌లలో నమోదైన ఉష్ణోగ్రతల వివరాలు ఇలా ఉన్నాయి.

# వంద కిలోమీటర్ల క్యూ..

బారులు తీరడంలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఏకంగా వంద కిలోమీటర్ల వరకు వాహనాలు బారులు తీరాయి. ముఖ్యంగా ఈ రూట్లో జాతీయ రహదారులకు సంబంధించిన పనులు కూడా నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు మరింత పెరిగాయి. మరోవైపు హైదరాబాద్ మహా నగరంలో సిటీలో సంక్రాంతి రద్దీ కొనసాగుతోంది. శనివారం నుండి విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించడంతో ఊర్లకు వెళ్లేందుకు అందరూ పయనమవుతున్నారు. హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి నుంచే వాహనాలతో రద్దీ మొదలైంది. ఏపీలో సంక్రాంతి పండుగను చాలా గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకుంటారు.

# అంతరిక్షంలో ఇస్రో 'అన్వేషణ'..

అనేకం అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన ఇస్రో తాజాగా జరుగుతున్న పీఎస్ఎల్వి సి.62 ప్రయోగం ద్వారా మరో ఉపగ్రహాన్ని పంపనుంది. శత్రుదేశాల కదలికలను గుర్తించేందుకు ఇస్రో చేపడుతున్న ఈ ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్ల పరంపరలో ఈ ప్రయోగానికి ఇస్రో శాస్త్రవేత్తలు అన్వేషణ అనే నామకరణం చేశారు. ఇక నుంచి భూ పరిశీలన అలాగే సరిహద్దులో దేశ భద్రత కోసం రక్షణ



కవచనంలో పనిచేసే ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్లను అన్వేష సీరిస్ లో ప్రయోగించాలని ఇస్రో నిర్ణయించింది. దీనికి ఉన్న మరో ప్రత్యేకత ఏంటంటే ఇది వాతావరణంలో మార్పులు, విపత్తులు సంభవించే సమయంలో ముందస్తు సమాచారం కూడా ఇస్తుంది. నేడు శ్రీహరికోటలోని షార్ నుండి రాకెట్ ప్రయోగం ద్వారా ఈ శాటిలైట్‌ను నింగిలోకి పంపున్నారు శాస్త్రవేత్తలు. ఇందుకోసం ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి. అయితే ప్రస్తుతం శాస్త్రవేత్తలు నింగిలోకి పంపుతున్న ఈ ( అన్వేష) శాటిలైట్ సుమారు 1,485 కేజీలు బరువు కలిగి ఉంది. దీనిని 600 కిలోమీటర్ల దూరంలో ఉన్న సింక్రనైజ్ ఆర్బిట్‌లోకి శాస్త్రవేత్తలు ప్రవేశపెట్టనున్నారు. ఇదొక్కటే కాదు దీనితో పాటు 200 కేజీల బరువుతో కూడిన మరో 15 ఉపగ్రహాలను కూడా కక్ష్యలోకి పంపనున్న శాస్త్రవేత్తలు సింగపూర్, లక్సెంబర్గ్, యూరప్, యునైటెడ్ స్టేట్స్, యూఏయి దేశాలుకు చెందిన చిన్న ఉపగ్రహాలను ఇస్రో ఈ ప్రయోగం ద్వారా అంతరిక్షంలోకి పంపనుంది. స్వదేశీ అవసరం కోసం మన దేశానికి చెందిన ఉపగ్రహాన్ని కక్ష్యలోకి పంపడంతో పాటు కమర్షియల్‌గా కూడా ఇతర దేశాలకు చెందిన 15 ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపి ఆదాయం మార్గంగా కూడా ఈ ప్రయోగం ఇస్రోకి దోహదపడుతోంది. రేపటి నుంచి అంతరిక్షంలో పొరుగు దేశాల కదలికలను గమనించే అన్వేషణ మొదలవుతుంది.

# సుప్రీంకు చేరిన ఈడీ, దీదీ పంచాయితీ

ఈడీ నిన్న సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. బొగ్గు స్కామ్ దర్యాప్తులో భాగంగా చేపట్టిన సోదాలు, ఆధారాల సేకరణను సీఎం మమతా బెనర్జీ మద్దతుతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు అడ్డుకున్నారని ఈడీ తన పిటిషన్‌లో ఆరోపించింది. మరో నాలుగు నెలల్లో పశ్చిమ బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అధికార టీఎంసీ పార్టీ ఎన్నికల వ్యూహాల కోసం పనిచేస్తున్న ఐ-ప్యాక్ సంస్థ కార్యాలయం, ఆ సంస్థ డైరెక్టర్ ప్రతీక్ జైన్ ఇంట్లో గురువారం ఈడీ సోదాలు నిర్వహించడం తీవ్ర కలకలాన్ని రేపింది. అయితే తమ ఎన్నికల వ్యూహాలను దోచుకునేందుకే ఈడీ ఈ దాడులు చేపట్టిందని టీఎంసీ ఆరోపించింది. ఈడీ చర్యలకు నిరసనగా మమతా బెనర్జీ భారీ ప్రదర్శన కూడా నిర్వహించారు. సోదాల సమయంలో జరిగిన వరుస ఘటనలను ఈడీ తన పిటిషన్‌లో వివరించింది. రాష్ట్ర ప్రభుత్వ చర్యలను 'బలప్రదర్శన'గా అభివర్ణిస్తూ, పోలీసులు సహా రాష్ట్ర అధికారులు జోక్యం చేసుకోవడం వల్ల బొగ్గు స్మగ్లింగ్ కేసు దర్యాప్తు సమగ్రత దెబ్బతిన్నట్టేనని పేర్కొంది. స్వేచ్ఛాయుతంగా, స్వతంత్రంగా దర్యాప్తు జరిపే తమ హక్కును రాష్ట్ర యంత్రాంగం హరించిందని ఆక్షేపించింది. ఈ ఘటనలపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించాలని సుప్రీంకోర్టును కోరింది. బొగ్గు స్కామ్‌కు సంబంధించిన రూ.20 కోట్లను హవాలా మార్గాల ద్వారా ఐ-ప్యాక్‌కు మళ్లించినట్టు కీలక ఆధారాలు లభించాయని ఈడీ తెలిపింది. అయితే సోదాల సమయంలో ప్రతీక్ జైన్ ఇంట్లోకి మమత ప్రవేశించి కీలక పత్రాలు, డిజిటల్ పరికరాలను లాక్కెళ్లారని ఆరోపించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద జరుగుతున్న సోదాల్లో జోక్యం చేసుకోవద్దని కోరినప్పటికీ, మమత పోలీసుల సాయంతో బలవంతంగా ఆధారాలను తీసుకెళ్లారని పేర్కొంది.

# మేడారంలో పెరిగిన భక్తుల రద్దీ

జరుగుతున్నాయని, రూ.251 కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. మరో 2 రోజుల్లో పనులన్నీ పూర్తవుతాయని వెల్లడించారు. సమ్మక్క-సారలక్కలకు సంబంధించిన ఉత్సవాలను కేవలం ఒక జాతరగానే కాకుండా తెలంగాణ గుండె చప్పుడులాగా, ప్రజల ఆత్మగౌరవ ప్రతీకలాగా దీన్ని దేశానికి ప్రపంచానికి చాటి చెప్పాలనే ఉద్దేశంతోనే మా ప్రభుత్వం శాశ్వత నిర్మాణాలను చేపట్టింది. లక్షలాదిగా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నాం. ఇప్పటికే జాతరకు సంబంధించి రూ.150 కోట్లు, అలాగే శాశ్వత నిర్మాణాలకు రూ.101 కోట్లు ఖర్చు చేస్తున్నాం. అభివృద్ధి పనులు నిధుల ఖర్చుపై ఇక్కడే అధికారులతో కలిసి సమావేశం నిర్వహించడం జరిగింది. పనులు చక్కగా జరుగుతున్నాయి. కొద్ది పనులు ఇంకో రెండు మూడ్రోజుల్లో పూర్తి కాబోతున్నాయి. ఈ జాతరకు దేశం, ప్రపంచంలో మంచి పేరు ప్రఖ్యాతలు వచ్చే విధంగా చేయబోతున్నాం. అదే విధంగా వనదేవతల ఆశీస్సులు కూడా తెలంగాణ ప్రజలపైన ఉండే విధంగా కోరుకుతున్నానని అన్నారు. డిప్యూటీ సీఎం బృందం ఆర్టీసీ బస్టాండ్, జంపన్న వాగు వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు. పనులు మరింత వేగవంతం చేయాలని దిశా నిర్దేశం చేశారు. మేడారం మహా జాతర తెలంగాణ గుండెచప్పుడుగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అభివర్ణించారు. రూ. 251 కోట్లతో కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి పనులు చేస్తున్నామని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా శాశ్వత నిర్మాణాలు చేపట్టామని తెలిపారు. సమీక్షా సమావేశం అనంతరం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో పాటు మంత్రులు వనదేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.మేడారం జాతర ఈ నెల జనవరి 28 నుంచి 31 వరకు అంగరంగ వైభవంగా జరగనుంది. దీనికి తెలంగాణతో పాటు చుట్టుపక్కల ఉండే రాష్ట్రాల నుంచి కోటి మందికి పైగా భక్తులు తరలి వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఒక రోజు రాత్రి మేడారంలోనే బస చేయనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

# ఉచిత మెగా వైద్య పరీక్షలతో పాటు మందులు అందజేయడం అభినందనీయం

- పాత ఎల్లాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్
- ఆదివాసి గ్రామాల్లోనూ నిర్వహించాలి







**ఖానాపూర్ జనవరి 11(ప్రజాజ్యోతి) :** మానవానిలో ముఖ్యంగా మనిషి జీవితంలో ఆరోగ్యం ప్రథమమైనదని దీన్ని కాపాడే దిశలో నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల పాత ఎల్లాపూర్ సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి ఉచిత మెగా వైద్య పరీక్షలతో పాటు మందులను అందజేయడానికి క్యాంపు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఖానాపూర్ శాసనసభ్యులు వెడమ బొజ్జపటేల్ అన్నారు ఆదివారం ఉదయం ఎల్లాపూర్‌లో మెగా క్యాంపును ప్రారంభించిన సంద ర్భంగా మాట్లాడుతూ పరవస్తు క్రియేటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని పాతెల్లాపూర్ గ్రామాల్లో సేవలు వినియోగించుకోవడానికి కృషిచేసిన సర్పంచ్ సేవలు స్లాగనీయ మని అయితే ఇవి ఇంతటితో ఆగకుండా నిరంతరంగా గ్రామాల్లో సాగిస్తూ గిరిజన ఆదివాసి గ్రామాల్లోగుడాల్లో కూడా క్యాంపులు నిర్వహించి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు 13 రకాల వ్యాధులకు సంబంధించిన డాక్టర్లు రావడం ఇందులో ముఖ్యంగా కార్డియాలజీ న్యూరో దంత వైద్య స్త్రీ ప్రత్యేక గైనకాలజిస్ట్ తో పాటు జనరల్ సర్జన్ డాక్టర్స్ హైదరాబాద్ తో పాటు ఇతర ప్రాంతాల నుంచి తరలివచ్చి ఎల్లాపూర్ ప్రాంతంలో 2వేల500మంది రోగస్థులను పరీక్షించి మందులను ఉచితంగా అందజేయడం పట్ల ఫౌండేషన్ తో పాటు స్థానిక సర్పంచ్ ప్రశాంత్ రెడ్డి నిర్ణయాన్ని ప్రశంసించారు ఈ సందర్భంగా ఆ గ్రామ యువకులు రక్తదానం సైతం చేయడం గమనార్హం ఉచిత పరీక్షల్లో షుగర్ బిపి ఈసిజి కంటి పరీక్షలతోపాటు గుండె చెవి ముక్కు గొంతు పరీక్షలు నిర్వహించారు. జనరల్ జ్వరము తదితర తాత్కాలిక వ్యాధులను గుర్తించి మందులు ఉచితంగా అందజేశారు ప్రజలకు విద్య వైద్య సహాయ సహకారాలకు తాము ముందుంటామని ఈ సందర్భంగా నిర్వాహకులు గ్రామ సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి తెలిపారు ఏవైనా పరీక్షల్లో దీర్ఘ వ్యాధులుగా తేలితే హైదరాబాద్ నగరంలో ఉచిత సప్త చికిత్సలు ఆపరేషన్లు సైతం చేయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లాపూర్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు పాలకవర్గం యువజన సభ్యులు వాలంటీర్లు గ్రామ నాయకులు మాజీ పి ఎ సి ఎస్ చైర్మన్ అమందా శ్రీనివాస్ వీరేశం బత్తుల నారాయణ కరిపే శేఖర్ ఫౌండేషన్ సభ్యులు ఎనగందుల సాయి కృష్ణ,శ్రీనివాస్ నారాయణ లు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ వెంట ఖానాపూర్ ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం కాంగ్రెస్ పార్టీ ఖానాపూర్ మండల, పట్టణ అధ్యక్షులు దొనికని దయానంద్ నిమ్మల రమేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ మైనార్టీ నాయకులు షౌకత్ పాషా నేత శ్యామ్,కడార్ల గంగా నరసయ్య తదితరులు పాల్గొన్నారు క్యాంపులో వైద్య పరీక్షలు చేసుకున్న ప్రజలకు నేచురల్ జ్యూస్‌తో పాటు డాక్టర్లకు వాలంటీర్లకు వైద్య సిబ్బందికి భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేశారు.

## ఆలయ కమాన్ నిర్మాణదాతగా మాజీ ఏపీపీఎస్ సభ్యులు పి.రవీందర్ రావు



**ఖానాపూర్ జనవరి 11 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలో గల శ్రీ వీరాంజనేయ శివ సాయి సమాజ్ జంగల్ హనుమాన్ ఆలయ కమాన్ నిర్మాణానికి దాతగా మాజీ ఏపీపీఎస్ సభ్యులు పైడిపల్లి రవీందర్రావు ముందుకు రావడం పట్ల ఆలయ కమిటీ వర్షం వ్యక్తం చేసింది 29వ శ్రీ సాయిబాబా వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని జాతర సందర్భంగా వివిధ విరాళాలను సేకరిస్తున్న దరిమిల పట్టణంలోని స్థానిక ఐబీ చౌరస్తా వద్ద కమాన్ నిర్మిస్తానని అరవింద రావు హామీ ఇచ్చారని కమిటీ అధ్యక్షులు కొక్కుల ప్రదీప్ మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ బీసీ రాజన్న సంజీవరావు శేఖర్ర య్య రాకేష్ బండారి కిషోర్ కరిపే శ్రీనివాస్ దాసరి రాజన్న పరంకుశం శ్రీనివాస్ నిమ్మల శ్రీనివాస్ మహేష్ ద్యా వతి రాజేశ్వర్ ఆలయ అర్చకులు రామోజుల రామకృష్ణ శర్మ శశిధర్ శర్మ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా దాత రవీంద్రరావు సన్మానించారు

## ఉచిత శిబిరంలో వైద్య పరీక్షలు చేసుకున్న ఎమ్మెల్యేవెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్ జనవరి 11 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మండలం పార్టీ ఎల్లాపూర్ లో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభించిన సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించు కొని ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని కోరారు కార్యక్రమంలో పాత ఎల్లాపూర్ సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి స్థానిక నాయకులు డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చూపిన బాట మనందరికీ ఆదర్శనీయం : ఎమ్మెల్యే





**ఆసిఫాబాద్, జనవరి 11 (ప్రజాజ్యోతి) :** రెబ్బెన మండలం నవేగాం గ్రామంలో భారత రత్న డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి విగ్రహ ప్రాంగణంలో కొబ్బరికాయ కొట్టి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చూపిన బాట మనందరికీ ఆదర్శనీయం అన్నారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి వెలకట్టలేనిదన్నారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం పట్ల నేడు మనందరికీ సమాన హక్కులు, అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా, ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించి సమాజంలో గౌరవప్రదమైన స్థానాన్ని పొందాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రెబ్బన మండల అధ్యక్షుడు పోటు శ్రీధర్ రెడ్డి, కైరిగాం సర్పంచ్ ముంజం రూపేశ్వర్, వంకులం సర్పంచ్ అజ్మీరా మురళి,ఉప సర్పంచ్ మానేం నాగేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ కర్నాతం సంజీవ్ నాయకులు వడాయి పోశం,దోమల వెంకన్న, దోమల పోషన్న, కర్నాతం వెంకన్న, ఓమాజీ, బాబురావు, పంబాల శ్రీనివాస్, శంకర్ నాయక్,భారతీయ బౌద్ధ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పజల మధ్యే ప్రజా నేతగా సుగుణక్కా ఆసిఫాబాద్‌లో మార్నింగ్ వాక్‌తో సమస్యల పరిశీలన



**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 11 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని జనకాపూర్, వైఎస్ఆర్ నగర్, ఆర్ఆర్ కాలనీల్లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ఆదివారం ఉదయం మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల్లో పర్యటించి స్థానిక ప్రజలను పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్ల పరిస్థితి, వీధి దీపాలు, పారిశుధ్యం తదితర అంశాలపై సుగుణక్క స్వయంగా పరిశీలన చేపట్టారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి అవసరాలను తెలుసుకోవడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని సుగుణక్క పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పల్లెల్లో సినీ కళాకారులు తయారవడం హర్షనీయం

ఈ మట్టి నీది కాదురా ప్రోమో రిలీజ్‌లో సీఐ సిహెచ్ అజయ్ కుమార్ వెల్లడి







**ఖానాపూర్ జనవరి 11 (ప్రజా జ్యోతి) :** పల్లె ప్రాంతాల నుండి సినీ కళాకారులతో పాటు డైరెక్టర్ మ్యూజిక్ డైరెక్టర్ సింగర్లుగా ఎదగడం హర్షనీయమని ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ అజయ్ కుమార్ అన్నారు ఆదివారం మండలంలోని కొత్తపేట బావపూర్ కళాకారులు నిర్మించిన షార్ట్ ఫిలిం ఈ మట్టి నీది కాదురా తండ్రి ఎమోషనల్ సాంగ్ ప్రోమో రిలీజ్ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కంప్యూటర్ యుగంలో అంతరించిపోతున్న ప్రేమలను తెలియజేసేందుకు కుటుంబ సందేశాత్మక షార్ట్ ఫిలింలో రావడం ఇందులో తండ్రి పడ్డ బాధల్ని పాట రూపంలో చిత్రీకరించడం అభినందనీయమని కళాకారులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాట రచయిత దర్శకత్వం పెద్ది గణేష్ రంగు సింగర్ మల్లె బాగా రామకృష్ణ నిర్మాతలు అమరగోని శ్రీనివాస్ రూప డిఓపి ఎడిటింగ్ వరుణ్ బట్టు మెయిన్ లీడ్ యాక్టర్ బొమ్మన రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ ఎంపీఎంపీ గోడం నగేష్‌కి ఆహ్వానం



కెరమెరి మండలంలోని చిన్న సాకడ (శ్యాంరావుగూడ) గ్రామంలో ఈ నెల 12 నుంచి నిర్వహించనున్న స్వర్గీయ శ్రీ పెండోర్ జంగు పటేల్ స్మారక కబడ్డీ 26వ క్రీడోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్‌ను గ్రామస్తులు ఆహ్వానించారు. ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న పలు సమస్యలపై వినతిపత్రాన్ని కూడా అందజేశారు. అనంతరం ఎంపీ గోడం నగేష్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పెండోర్ మోతిరాం, కెరమెరి సర్పంచ్ పెండోర్ ఆనందరావు, బీజేపీ మండల అధ్యక్షుడు సెడ్మకి తుకారాం, గ్రామ పటేల్ పెండోర్ దంబీరావు, పెండోర్ శ్రీనివాస్, మడవి శంకర్, మడవి తుకారాం, భీంరావు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ను సన్మానించిన కాలనీ వాసులు



**జన్నారం, జనవరి 11 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలం పొనకల్ గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీలంక కాలనీ వాసులు ఆదివారం రోజున భారీ మెజార్టీతో గెలుపొందిన పొనకల్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్, ఉప సర్పంచ్ అప్పాల జలపతి,వార్డ్ సభ్యుడు మోసిన్ షా ఖాన్ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీ కి చెందిన పలు సమస్యలను వారికి విన్నవించగా ఎమ్మెల్యే సహాయ సహకారాలతో పొనకల్ గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కాలభైరవ స్వామిని దర్శించుకున్న బాసర భక్తులు





**బాసర జనవరి 11 (ప్రజాజ్యోతి) :** బాసర నుండి అధిక సంఖ్యలో భక్తులు నవీపేట్ మండల్ బినోలలో కాలభైరవ స్వామిని దర్శనానికి బాసర నుండి అధిక సంఖ్యలో భక్తులు బయలు దేరారు బహుళ అష్టమి నీ కాలభైరవ అష్టమిగా భావించి బాసర నుండి అధిక సంఖ్యలో భక్తులు ప్రత్యేక పూజలు చేసి కాలభైరవ స్వామి దర్శించుకుని తీర్థప్రసాదాలు తీసుకున్నారు.

# కుల బహిష్కరణకు మూల ధారణ:బాధితుడు శరత్ చంద్ర





**ఆసిఫాబాద్, జనవరి 11 (ప్రజాజ్యోతి) :** అవినీతి అక్రమాలను ప్రశ్నించి,వెలుగులోకి తెస్తే ఊరిలోని పలు కార్యక్రమాల్లో పాల్గొన్నాడానికి వీలు లేదని చిన్నచూపు ఎంతవరకు సమంజసం కాదని,కుల బహిష్కరణకు మూల ధారణమని బాధితుడు శరత్ చంద్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ఒకంతకు కుల బహిష్కరణకు మూల కారణమని సందేహం కలుగుతుంద న్నారు. కౌటాల మండలం తాటి నగర్ గ్రామానికి చెందిన బాధితుడు దుర్గం శరత్ చంద్ర ఈ సందర్భంగా ఆదివారం మీడియా తో మాట్లాడారు.. తాను గ్రామాభివృద్ధికి సేవలు అందించినా, అవినీతి అక్రమాలపై ఉక్కుపాదం మోపుతూ వెలుగులోకి తెస్తే ఇది గమనించిన గ్రామంలోని కొంతమంది అనుమాన దృష్టితో చూడటం ప్రారంభించారని సంకోసించారు. దుర్గం శరత్ చంద్ర తాతయ్య దుర్గం మల్లయ్య గ్రామ హితం కోసం గతంలోనే డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహం నిర్వహణకు 8 గుంటల భూమిని దానంగా ఇచ్చారని తెలిపారు. ఆ దాన భూమిలోనే కమిటీ హాల్ నిర్మాణం జరిగిందన్నారు. ఇది గ్రామ చరిత్రలో కీలక ఘట్టంగా గ్రామస్తులే అప్పట్లో ప్రశంసించారన్నారు. ప్రస్తుతం అదే భూమిలో బుద్ధుని మందిరం నిర్మాణం కొనసాగుతోందని, ఇది సమానత్వం, శాంతి, మానవత్వానికి ప్రతీకగా గ్రామానికి గర్వకారణమైన విషయం అన్నారు. కొంతమంది రాజకీయ నాయకుల మాటలు విని గ్రామంలోని కొందరు పెద్దమనుషులు దుర్గం శరత్ చంద్రను తొక్కేందుకు పన్నగాలు పన్నుతున్నారని భావించారు. బాధితుడు బుద్ధుని మందిరం కోసం చందా ఇవ్వలేదన్న బుద్ధుని మందిరం కోసం చందా ఇవ్వలేదన్న నెపంతో కారణాన్ని చూపుతూ, దుర్గం శరత్ చంద్ర కుటుంబాన్ని సామాజికంగా, కులపరంగా బహిష్కరించినట్లు బాధితుడు దుర్గం శరత్ చంద్ర ఆరోపించారు. ఈ విషయమై ప్రశ్నించగా మేమంతా గ్రామస్తులు కలిసి కులానికి దూరంగా ఉంచాం అని కొంతమంది గ్రామస్తులు చెప్పినట్లు బాధితుడు పేర్కొన్నారు. ఇది ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్‌లోని సెక్షన్ల ప్రకారం సామాజిక బహిష్కరణగా పరిగణించబడే నేరమని బాధితుడు పేర్కొంటున్నారు. ఈ రోజు నన్ను టార్గెట్ చేశారేరేపు. ఇంకెవరని చేస్తారని జంకుతున్నారు. గ్రామమంతా కలిసి ఎంతమందిని కుల బహిష్కరణ చేస్తారని గ్రామంలో పలువురు భయాందోళనకు గురవుతున్నారు అంటూ దుర్గం శరత్ చంద్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికార యంత్రాంగం స్పందించి కేసు నమోదు చేసి, బాధ్యులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. బాధిత కుటుంబానికి పూర్తి రక్షణ కల్పించాలని,న్యాయం చేయాలని కోరుతున్నారు.

## మున్సిపల్ ఎన్నికల సన్నాహ సమావేశంలో కేటీఆర్‌తో ఖానాపూర్ ఇన్చార్జ్ జాన్సన్ నాయక్



**ఖానాపూర్ జనవరి 11(ప్రజాజ్యోతి) :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పురపాలక సంఘాలకు సంబంధించిన మున్సిపల్ ఎన్నికల వ్యూహాలపై సన్నాహక సమావేశం హైదరాబాద్ టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ మంత్రి హరీష్ రావుల ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో ఖానాపూర్ టిఆర్ఎస్ ఇంచార్జ్ జాన్సన్ నాయక్ తో పాటు ఉమ్మడి జిల్లాలోని బోత్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి మాజీ మంత్రి జోగు రామన్న బాల్క సుమన్ కోనేరు కోనప్ప రమాదేవి దుర్గమ్మ మల్లేష్ లోలం శ్యాం సుందర్ రాంకిషనణ్ రెడ్డి నడిపల్లి సంజీవరావు తదితరులు పాల్గొన్నారు. ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్ నిర్మల్ భైంసా ఖానాపూర్ మంచిర్యాల్ సిర్పూర్ కాగజ్నగర్ మందమర్రి తదితర మున్సిపాలిటీలో గెలుపే ధ్యేయంగా పనిచేస్తూ గెలుపు గుర్రాల అభ్యర్థులను ఎన్నుకోవాలని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీమంత్రి హరీష్ రావులు తెలిపినట్లు తెలిసింది.

## చలో హైదరాబాద్ పోస్టర్ల ఆవిష్కరణ



**జన్నారం, జనవరి 11 (ప్రజాజ్యోతి) :** ఈ నెల 20 న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద తెలంగాణ ఉద్యమ కళాకారులు నిర్వహించే పోరు దీక్షకు సంబంధించిన గోడప్రతులను మంచిర్యాల జిల్లా ఇన్చార్జి కొండుకూరి రాజు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం 550 మంది కళాకారులకు మాత్రమే సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని, తెలంగాణ మలిదశ ఉద్యమంలో కాలుకు గజ్జగట్టి భుజాన గొంగడేసి తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆటపాటలతో ప్రజలను చైతన్య పరచడం జరిగిందని కానీ 550 మంది మాత్రమే ఉద్యోగాలు కల్పించడం జరిగిందని ఇంకా ఎంతోమంది ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు ఆటపాట ఉపాధి లేక అల్లాడిపోతున్నాము. నిరుద్యోగ కళాకారుల కుటుంబాలు రోడ్డున పడి పూట గడవని పరిస్థితిని ఎదుర్కొంటున్నామని ,గత 12 సంవత్సరాలుగా శాంతియుతంగా పోరాటం చేస్తున్నాము కానీ గత ప్రభుత్వం మరియు ఈ ప్రభుత్వం కళాకారుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. కావున ఈనెల 20వ తేదీన హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే బోరు దీక్షకు కళాకారులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధూంధాం కళాకారుడు లింగంపల్లి రాజలింగం, గూడ రాజేందర్, కొల్లూరు రమేష్, కొండకూరు ప్రశాంత్, జిలకర హరీష్ తదితరులు పాల్గొన్నారు

## చోర్పల్లి గ్రామ ఉప సర్పంచ్ చిట్ల నారాయణకు శాలువాతో సన్మానం

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 11 ప్రజా జ్యోతి :** బెల్లంపల్లి మండలంలోని ఎల్లారం పోచమ్మ దేవాలయంలో ఆదివారం అనుకోకుండా కలుసుకున్న సందర్భంగా ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో ఏకగ్రీవంగా వార్డు సభ్యుడిగా ఎన్నికై, రెండోసారి చోర్పల్లి గ్రామ ఉప సర్పంచ్‌గా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్ల నారాయణ ను కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా విద్యాశాఖ పర్యవేక్షులు శ్రీనివాస్ శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా మాట్లాడిన వారు రానున్న రోజుల్లో చిట్ల నారాయణ రాజకీయాల్లో మరింత ఉన్నత స్థాయికి చేరుకుని ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మండల విద్యాధికారి అనుకుమార్, సహాయ విద్యాధికారి పోషన్నా, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు చిట్ల తిరుపతి, శంకర్, తిరుపతి, సాయి, సాయి నాథ్, సంజు తదితరులు పాల్గొన్నారు.




## యువత క్రీడల్లో రాణించాలి

- అనిల్ అన్న యువ సైన్యం పిలుపు



**తిర్యాణి, జనవరి 11(ప్రజా జ్యోతి) :** యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడల వల్ల ఆత్మవిశ్వాసం పెంపొందదడమే కాకుండా మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం చేకూరుతాయని అనిల్ అన్న యువ సైన్యం పేర్కొంది. ఆదివారం మండల కేంద్రంలో అనిల్ అన్న యువ సైన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిత్తారి సాగర్ ముఖ్య అతిథిగా హాజరై క్రికెట్ క్రీడాకారులకు జెర్సీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. దేశభవిష్యత్ యువత చేతుల్లో ఉందన్నారు. చెడు వ్యసనాలకు అలవాటుపడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దన్నారు. క్రీడాకారులకు ప్రతేక అభిందనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెరుమండ్ల వెంకటేశం గౌడ్, బొల్లం శంకర్, ఎస్సీ సెల్ తిర్యాణి మండల అధ్యక్షులు పడగల అమర్, యూత్ మండల్ అధ్యక్షులు పున్నం హరీష్ కుమార్, తిర్యాని సర్పంచ్ మడావి రాజేష్, జువ్వాజీ వైభవ్ గౌడ్, కుర్సెంగ శ్రీనివాస్ పడాల శేఖర్ భోగే రవి తదితర క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఖాజీపూర్ గ్రామంలో కేపీఎల్-2 క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ సాయప్ప

మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి జనవరి11:
నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో కేపీఎల్ సీజన్-2 క్రికెట్ టోర్నమెంట్‌ను గ్రామ సర్పంచ్ యం.సాయప్ప ఘనంగా ప్రారంభించారు.ఈ





సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడల్లో పాల్గొని శారీరకంగా,మానసికంగా బలంగా ఎదగాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు.క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని,గ్రామీణ యువత ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భీమమ్మ,వీరారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు సి.చంద్రప్ప,లాలప్ప, క్రికెట్ మేనేజ్మెంట్ సభ్యులు సి.కృష్ణ,యండి.ఖాజా, కే.బాలు,యం.ప్రభాకర్,బి.లాలు గ్రామ పెద్దలు,యువకులు, క్రీడాకారులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దేశ సంస్కృతిని కాపాడుకుందాం: సి పి ఐ

సదాశివపేట జనవరి 11 ప్రజాజ్యోతి:-
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో సదాశివపేట సిపిఐ పట్టణ కార్యాలయం వద్ద ముగ్గుల పోటీలు నిర్వహించడం అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన పురం రమాదేవి కటకం సప్న చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.తాజుద్దీన్ మాట్లాడుతు దేశంలో నేడు యువత మన భరత్





దేశ సంస్కృతిని మర్చిపోయి ప్రపంచీకరణ లో భాగంగా పాశ్చాత్తా సంస్కృతి కీ అలవాటు పడి తల్లిదండ్రుల మాటలు వినకుండా చెడు వ్యాసనాలకు అలవాటు పడి తెలిసి తెలియని వయసులో నేరాలు చేస్తూ వారి జీవనాలను నరకం చేసుకుంటా ఉన్నారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో అనేక సంవత్సరాల నుండి సంస్కృతి మరియు యువతను కాపాడేందుకు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి తన వంతు కృషి చేస్తుంది అలాగే ప్రభుత్వం మరియు ప్రభుత్వ అధికారులు కళా ప్రదర్శనలు సెమినార్లను ఏర్పాటు చేసి యువతను కాపాడేందుకు తమ వంతు కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి.షఫీ అహ్మద్, సత్యమ్మ అను సుజా గంగమ్మ,సాధకాలి యాకూబ్,పూలమ్మ,వినోద మంజుల,రజిని,లక్ష్మి,బిపాషా, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సంతలో చిరు వ్యాపారులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

కొల్లాపూర్ జనవరి 11 ప్రజా జ్యోతి
మునిసిపల్ పట్టణంలో ఆదివారం రోజు సంతలో చిరు వ్యాపారాలను ఎలా ఉన్నారు అని



మార్కెట్లో ఉన్న ప్రజలను అందరిని పలకరిస్తూ వ్యాపారాలు జీవన ఉపాధి ఎలా కొనసాగుతున్నా యని వ్యాపారులతో అడిగి తెలుసుకున్నా మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి. మునిసిపల్ ఎన్నికలు రాబోతున్న సందర్భంగా 4.1.5, వార్డులో ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే నేను మునిసిపల్ పట్టణ అభివృద్ధిని మాకు తోచినంత అభివృద్ధి చేశాను ఎందుకంటే నేను ఎమ్మెల్యేగా ఉన్న టైంలో రెండున్నర సంవత్సరాలు కరోనా ఉన్నందువలన అభివృద్ధి కార్యక్రమాలు చేయలేకపోయాను. మిగతా రెండున్నర సంవత్సరాలలో కొల్లాపూర్ డివిజన్ కేంద్రంగా ఉండాలని నా సహాయ శక్తులతో పోరాడి కొల్లాపూర్ డివిజన్ చేయించాను పట్టణంలో రోడ్లు డ్రైనేజీలు రోడ్లో మధ్యలో డివైడేటర్లలో చెట్ల మొక్కలు పెట్టి పచ్చదనం పరిశుభ్రతగా కొల్లాపూర్ ప్రాంతాన్ని తోచినంతగా అభివృద్ధి చేశానని మాట్లాడారు.



## చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎస్సీ,ఎస్టీ సర్పంచులకు ఘన సన్మానం

మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి జనవరి11:







నారాయణపేట జిల్లా,మద్దూరు మండల కేంద్రంలో చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎస్సీ,ఎస్టీ వర్గాలకు చెందిన నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు,గ్రామ పెద్దలు,యువత పెద్ద సంఖ్యలో హాజరై సర్పంచులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వివిధ సర్పంచ్ లు మాట్లాడుతూ,భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే ఎస్సీ, ఎస్టీ మరియు బలహీన వర్గాలకు రిజర్వేషన్ వంటి అవకాశాలు లభించాయని తెలిపారు.ఈ అవకాశాల ద్వారానే నేడు ఎస్సీ,ఎస్టీ వర్గాల వారు ప్రజాప్రతినిధులుగా ఎదిగి,సర్పంచులుగా ఎన్నిక కావడం గర్వకారణమని పేర్కొన్నారు.సర్పంచులు గ్రామ పాలనలో కీలక పాత్ర పోషిస్తూ,ప్రజల సమస్యలను గుర్తించి,అభివృద్ధి పనులను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.గ్రామాల్లో మౌలిక వసతులు,పారిశు ద్ధ్యం,తాగునీరు,విద్య,సంక్షేమ పథకాల అమలులో సర్పంచుల పాత్ర మరింత బలోపేతం కావాలని తెలిపారు.సర్పంచులు మాట్లాడుతూ,తమపై చూపిన గౌరవానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ,గ్రామాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని,ప్రజలకు న్యాయం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన చేయూత స్వచ్ఛంద సంస్థను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు పి. ఈశ్వరమ్మ,ఉపాధ్యక్షులు ఎం.ప్రవీణ్ కుమార్,ప్రధాన కార్యదర్శి మాధవ్,జిల్లా ఉపాధ్యక్షులు సోఫీ,కోరేవాణి అనిత,మద్దూరు మండల ఎస్సీ ఎస్టీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ అనుకూల జాతీయ విత్తన బిల్లును రద్దు చేయాలి

**ఎం శ్రీనివాసులు తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి**

**వికసిక్ భారత్ జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శి లు చింతల ఆంజనేయులు పి నరసింహా**

**నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి**

కొల్లాపూర్ జనవరి 11 ప్రజా జ్యోతి:
కొల్లాపూర్ మండల కేంద్రంలో కార్మిక కర్షక పోరుయాత్ర జీపు కొల్లాపూర్ చేరుకున్న సందర్భంగా.గత 11 సంవత్సరాలుగా



కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాయడమే కాక రాష్ట్ర నాయకులు చట్టాలను చేసింది ఒక వైపున ప్రజా సంక్షేమం వల్లిస్తూనే 11 సంవత్సరాల పాలనలో కార్పొరేట్ సంస్థలకు 16 లక్షల కోట్ల రాయితులు ఇచ్చింది చివరికి ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని అంబానీ వంటి బడా పెట్టుబడిదారులకు కొత్తపెడతా ఉన్నది అత్యంత ప్రమాదకరమైనటువంటి నాలుగు లేబర్ కార్డులను అమలు విద్యుత్తు సవరణ చట్టం విత్తన బిల్లు చట్టం భీమా రంగంలోకి 100% విదేశీ పెట్టబడులకు అనుమతి అనురంగంలోకి ప్రవేటి కంపెనీలకు అనుమతులను ఇస్తూ అనుచట్టం చేసింది వీటికి వ్యతిరేకంగా సిఐటియు తెలంగాణ రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా జరిగే ఆందోళన పోరాటాల్లో కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు ప్రజలు ప్రజాస్వామ్యవాదులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారి సందర్భంగా కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి బి బాలపిరు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం శ్రీనివాసులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కార్యదర్శిలు చింతల ఆంజనేయులు నరసింహ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి శివవర్మ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దశరథం ఆవాజ్ జిల్లా కన్వీనర్ ఎండి సలీం నాయకులు సంజీవ్ సాయికుమార్ శివశంకర్ బాలకృష్ణ రాజేష్ కాశీం రమేష్ తదితరులు పాల్గొన్నారు

## వడ్డే ఓబన్న 219వ జయంతి వేడుకలు

కొల్లాపూర్ జనవరి 11 ప్రజా జ్యోతి:
పెంట్లవెల్లి మండలం పరిధిలో ఉన్న వడ్డెర సంఘం భవన ఆవరణలో ఉన్న వడ్డెర ఓబన్న విగ్రహానికి వడ్డెర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండల వెంకటస్వామి పూలమాలలు వేసి వడ్డెర






ఓబన్న.219వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, సంచార జాతుల సైన్యాన్ని నడిపించి అడవుల్లో చెంచులతో బోయలను వేల మంది సైన్యంతో అడవుల్లో కాపు కాసి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని నీలమట్టం చేసిన వడ్డెర ఓబన్న. కర్నూలు జిల్లా రేనాటి గ్రామంలో జన్మించాడు.తొలుత స్వతంత్ర సమరయోధుడు వడ్డెఓబన్న ఉ య్యాలవాడ నరసింహారెడ్డికి వ్యక్తిగత సైనికునిగా ఉండి బ్రిటీషు వారిపై జరిపిన పోరాట పటిమ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని చెప్పారు అలాంటి మహనీయుని చరిత్ర పుస్తకరూపంలో రావడం ఎంతో హర్షణీయమని చెప్పారు ఓబన్న వంశీయుడు బాల నరసింహుడు తమ వంశానికి చెందిన ఓబన్న పోరాట చరిత్రను రచయిత ఆయన ఆశయాలూ ఎప్పటికీ నిలిచిపోయావని కొనియాడారు.ఓబన్నలాంటి పోరాట యోధుల చరిత్ర వెలికితీసుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు చరిత్రలో జరిగిన వాస్తవాలను యథవిధిగా అజీజ్ రాసి తన ప్రతిభను చాటుకున్నారు ఆయన లాంటి స్వాంతంత్ర్య సమరయోధుల చరిత్ర భావితరాలకు అందించాలని చెప్పారు.ఉ య్యాలవాడ నరసింహారెడ్డి పోరాట యోధుడు వడ్డె ఓబన్న చరిత్ర ఎంతో ఆసక్తి కలిగించిందని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పల్లె నాగరాజు వడ్డెర సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విఐపి జూపల్లి రామేశ్వరరావుని సన్మానించిన కుడికిల్ల సర్పంచ్ జూపల్లి రఘుపతిరావు

కొల్లాపూర్ జనవరి 11 ప్రజా జ్యోతి :
కొల్లాపూర్ మండల్ కుడికిల్ల గ్రామంలోని పాఠశాలకు వచ్చిన మై హోమ్ ఇండస్ట్రీస్ డాక్టర్ జూపల్లి రామేశ్వరావుని





శాలువాతో సన్మానించిన కుడికిల్ల గ్రామ సర్పంచ్ జూపల్లి రఘుపతి రావు.అలాగే కుడికిళ్ల గ్రామ సర్పంచిగా గెలుపొందిన జూపల్లి రఘుపతిరావుకు శుభాకాంక్షలు తెలిపిన విఐపి జూపల్లి రామేశ్వరరావు. మాట్లాడుతూ.మై హోమ్ ఇండస్ట్రీస్ జూపల్లి రామేశ్వరరావు గ్రామాల్లోని పాఠశాలకు సంబంధించిన పలు విషయాలపై గ్రామ సర్పంచ్ జూపల్లి రఘుపతిరావుతో అలాగే స్కూల్ హెచ్ఎంలతో గ్రామ పెద్దలు తో చర్చించారు, దేశంలోనే నెంబర్ వన్ గ్రామ పాఠశాలగా తీర్చిదిద్దడానికి నా సహకారం ఉంటదని మై హోమ్ ఇండస్ట్రీస్ డాక్టర్ జూపల్లి రామేశ్వర రావు తెలియజేశారు పాఠశాలకు సంబంధించి మౌలిక వసతులను కుడికిల సర్పంచ్ చోరువుతో మరియు మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో ఏర్పాటు చేసుకుందాం అలాగే మనందరం కలిసి మన గ్రామ పాఠశాలను భారతదేశంలోనే నెంబర్ వన్ చేసుకుందాం అని మాట్లాడారు. అనంతరం గ్రామ డెవలప్మెంట్ కు అందరం కలిసికట్టుగా పార్టీల విభేదాలు లేకుండా ముందుకొచ్చి గ్రామాన్ని అన్ని విధాలుగా డెవలప్ చేసుకోవాలని వారు తెలియజేశారు.కార్యక్రమంలో డాక్టర్ రామేశ్వరావు గారి బ్రదర్ జూపల్లి జగన్నాథం రావు. డాక్టర్ రామేశ్వరరావు వ్యక్తిగత కార్యదర్శి వెంకట్రావు. మాజీ సర్పంచ్.జూపల్లి శ్రీనివాసరావు ప్రైమరీ స్కూల్ హెచ్ఎం చెన్నయ్య. హై స్కూల్ హెచ్ఎం మల్లికార్జున గ్రామ ఉప సర్పంచ్ మల్లేష్ యాదవ్. గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి, ఎంపీ

గద్వాల (ప్రజా జ్యోతి) జనవరి 11:
మహబూబ్ నగర్ రీజియన్ ఎస్సీ,ఎస్టీ, వెల్ఫేర్ అసోసియన్ 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించిన మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి,ఎంపీ మల్లు రవి గార్లచే క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో తెలంగాణ పిసిసి కోఆర్డినేటర్ దారా భాస్కర్,రీజినల్ సెక్రటరీ దారాసుందర్,రీజనల్ కోశాధికారి రామన్న,రీజనల్ సభ్యుడు బి.కిష్టన్న,గద్వాల డిపో అధ్యక్షుడు సురేష్,డిపో సెక్రటరీ డి.ప్రభాకర్ పాల్గొనడం జరిగింది.



## పెద్దాపూర్ లో పి.పి.ఎల్ -3 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

వెల్దండ (ప్రజా జ్యోతి ) జనవరి 11:
వెల్దండ మండలం పెద్దాపూర్ లో పి పి ఎల్ 3 క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ఉప సర్పంచ్ చెన్నోజు ప్రసాద్ చారి టాస్ వేసి ప్రారంభించారు. ఈ





సందర్భంగా వారు క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, స్నేహపూర్వకంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో క్రీడాకారులు క్రీడల్లో పాల్గొని మానసికంగా, శారీరకంగా, ఆరోగ్యంగా ఎదగాలని అభిప్రాయపడ్డారు. క్రీడలు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందిస్తాయని, క్రీడలతో పోటీతత్వం బలపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చక్రవర్తి గౌడ్, వార్డ్ సభ్యులు నిరంజన్, తిరుపతి, మమత అనిల్, యువజన సంఘం నాయకులు దుగ్గాపురం యాదయ్య, పోలె రాజేష్, పోలె నరసింహ, ఆర్గనైజర్ ప్రశాంత్, వినయ్, షకీల్, కుమార్, అరుణ్, లోకేష్, మహేష్ గౌతమ్, శ్రీశైలం శివకుమార్, కిరణ్, ప్రకాష్, పవన్, క్రీడాకారులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


## వడ్డే ఓబన్న 219 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన బీఆర్ఎస్ నేతలు

కొల్లాపూర్ జనవరి 11 ప్రజా జ్యోతి :
భారత స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యాధ్యక్షుడు రేనాటి ప్రాంతంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన వీరుడు వడ్డే ఓబన్న 219 జయంతి సందర్భంగా పెంట్లవెల్లి మండలం కేంద్రంలోని ఒడ్డె ఓబన్న విగ్రహానికి పూలమాలలు సమర్పించిన బిఆర్ఎస్ పార్టీ నేతలు సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోవురాజు మాట్లాడుతూ.కర్నూలు జిల్లా రేనాటిలో జన్మించిన ఓబన్న వడ్డెర కులానికి చెందినవారు సంచార జాతుల సైన్యాన్ని నడిపించి నల్లమల అడవుల్లో బ్రిటిష్ సైన్యంని ఎదుర్కొన వీరుడు అని కొనియాడారు.నాయకత్వం వ్యూహాలు భయం ఎరుగని వడ్డెర్లు, బోయలు చెంచులతో కూడిన వేలాది మంది సైన్యాన్ని నల్లమల అడవుల్లో సమర్థవంతంగా నడిపించి బ్రిటిష్ సైన్యాన్ని ఎదుర్కొని వారిని పదే పదే ఓడించారు.ఒడ్డె ఓబన్న సుమారు 39 ఏళ్ల వయసులో జగన్నాథకొండ వద్ద బ్రిటిష్ వారి చేతిలో వీరమరణం పొందారన్నారు.కార్యక్రమంలో 13 వార్డు మెంబెర్ కొత్తపేట కురుమూర్తి, 10వార్డు మెంబెర్ ఖలీల్, 6వార్డు బత్తిని రాజు, 5వార్డు మెంబెర్ తుపాకుల సురేష్, బీజేపీ నాయకులు ద్యారంగుల విష్ణు, అలకుంట రాజు తదితరులు పాలుగోన్నారు.



## చీకటికి చెక్ - భద్రతకు వెలుగు సర్పంచ్ మీసాల పార్వతమ్మ

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.
మండల కేంద్రంలో ప్రజలు రాత్రి వేళలో ఎదుర్కొంటున్న చీకటి సమస్యకు ముగింపు పలుకుతూ గ్రామ సర్పంచ్ మీసాల పర్వతమ్మ చొరవతో వాడవాడల వీధి దీపాలను ఆదివారం రోజు ఏర్పాటు చేశారు. ప్రధాన వీధుల గురించి కీలక ప్రాంతాల్లో ఏర్పాటు చేయడంలో ప్రజలకు ఎంతో ఊరట లభించింది ఈ కార్యక్రమం ప్రారంభించిన అనంతరం సర్పంచ్ మీసాల పర్వతమ్మ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే మా లక్ష్యం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ప్రజల భద్రత సౌకర్యం మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తాం అని స్పష్టం చేశారు. రాత్రి వేళలో మహిళలు వృద్ధులు, విద్యార్థులు నిర్భయంగా రాకపోకలు సాగించేందుకు వీధి దీపాలు ఎంతో ఉపయోగపడతాయని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల గ్రామంలోని పేదవారికి చేరేలా కృషి చేస్తామని పారిశుద్ధ్యం, త్రాగునీరు, రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ, వంటి మౌలిక వసతులు అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తామని వారు అన్నారు ఇప్పటికే గ్రామాభివృద్ధికి సంబంధించి వివిధ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులు ప్రారంభించామని వారు అన్నారు వీధి దీపాల ఏర్పాట్లతో గ్రామంలో రాత్రి వేళలో ప్రమాదాలు, దొంగతనాలు,తగ్గుతాయని స్థానికులు అభిప్రాయపడ్డారు. ప్రజల భద్రతకు భరోసా కలిగించిన సర్పంచ్ మీసాల పార్వతమ్మకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు



## బిజెపి నాయకుల పరామర్శ



**పరకాల, జనవరి 11, (ప్రజాజ్యోతి) :** పరకాల రూరల్ మండలం హై బోత్ పల్లి గ్రామానికి చెందిన బీజే వైఎం జిల్లా నాయకులు దయ్యాల దేవరాజ్ అన్న నరేందర్ ఇటీవల మర ణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సహాయం అందచేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ డా. పెసరు విజయచందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. సిరంగి సంతోష్ కుమార్.ఈ కార్యక్రమంలో పరకాల మండల అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ గౌడ్, ఆత్మకూరు మండల అధ్యక్షులు ఉప్పుగాళ్ల శ్రీకాంత్ రెడ్డి, దామెర మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నర్సయ్య, ఉప సర్పంచ్ కాలే సంపత్ బిజెపి నాయకులు శ్రీకాంత్, సుమంత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓసీల డిమాండ్లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా

ఓసీ సింహగర్జనలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 11, (ప్రజా జ్యోతి) :** ఓసీల డిమాండ్లను,కోర్కెలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రంలో ఓసి జేఏసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్ట్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో నిర్వహించిన సింహ గర్జన సభకు హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాలు, అన్ని కమ్యూనిటీల సమావేశాలకు హాజరవుతున్నామని, అదే విధంగా ఓసీల సమస్యలు, కోరికలను కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు తాను కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు. ఓసీల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వ స్థాయిలో చర్చ జరగేలా ప్రయత్నిస్తానన్నారు. క్రిమిలేయర్ ప్రవేశపెట్టి దాన్ని ఆమోదిస్తే అన్ని కులాలలో అన్ని వర్గాలకు అన్ని కమ్యూనిటీలకు సరైన న్యాయం జరుగుతుందని శాసనసభ్యులు రాజెందర్ రెడ్డి అన్నారు. ఈ సభలో మాజీ శాసనసభ్యులు టి. రాజేశ్వరరావు మాట్లాడుతూ ఎవరు దేశవ్యాప్తంగా కోరుకున్న ప్రధాని నరేంద్ర మోడీ ఈబిసి ప్రవేశపెట్టి దేశవ్యాప్తంగా ఓసీలకు కొంత ఊరట కల్పించారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఓసి జేఏసీ కన్వీనర్ గోపు జైపాల్ రెడ్డి, గంగు ఉపేంద్ర శర్మ,దుబ్బ శ్రీనివాస్, నాయకులు, వివిధ జిల్లాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ఓసి సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయస్థాయి ఖోఖో పోటీలు ప్రారంభం

- గ్రామీణ క్రీడలకు ప్రభుత్వం పెద్ద పీట
- మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వాకిటి శ్రీహరి







**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 11, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా జాతీయస్థాయి సీనియర్ మహిళలు, పురుషుల 58వ ఖోఖో పోటీలు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కాజీపేటలో ఆదివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడా మైదానాలు, మినీ స్టేడియంల నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా గ్రామీణ క్రీడలకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం క్రీడలను నిర్లక్ష్యం చేసిందని, తమ ప్రభుత్వం క్రీడల బడ్జెట్‌ను పెంచేందుకు చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఐదు రోజుల పాటు ఈ పోటీలు కొనసాగుతాయని రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి తెలిపారు. భారత ఖోఖో ఫెడరేషన్ సౌజన్యంతో తెలంగాణ ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ జాతీయస్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ పోటీలలో దేశంలోని 29 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, రైల్వే, ఎయిర్‌పోర్ట్ అథారిటీ, ఆల్‌ఇండియా పోలీస్, కేంద్ర బెటాలియన్ల నుంచి 40 పురుషుల జట్లు, 39 మహిళల జట్లు పాల్గొంటున్నట్లు తెలిపారు.పోటీల ప్రారంభోత్సవానికి సూచికగా కాజీపేట ఫాతిమా బ్రిడ్జి నుంచి రైల్వే స్టేడియం వరకు సుమారు 2 వేల మంది క్రీడాకారులతో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ, దొంతి మాధవ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, జిల్లా గ్రంథలయ సంస్థ అధ్యక్షుడు అజీజ్‌ఖాన్, వివిధ రాష్ట్రాల ఖోఖో అసోసియేషన్ ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి అడ్డు పడుతున్న బిఆర్ఎస్ నాయకులు



- ప్రభుత్వ నిధులతో చేపట్టిన రోడ్డు పనులను అడ్డుకుంటున్నారూ
- ఏటూర్ నాగారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మండల ఇన్చార్జి ఇర్స వడ్ల వెంకన్న



**ఏటూర్ నాగారం జనవరి 11 ప్రజా జ్యోతి :** ఏటూరు నాగారం మండల కేంద్రంలో ముక్కెర లాలయ్య ఇంటి వద్ద నుంచి హనుమాన్ ఆలయం వరకు ప్రభుత్వం సుమారు రూ.2 కోట్ల 50 లక్షలు నిధులు విడుదల చేసి చేపట్టిన అభివృద్ధి పనులు రాజకీయ కక్షతో అడ్డంకులకు గురవుతున్నాయని గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మండల ఇన్చార్జి ఇర్స వడ్ల వెంకన్న. ములుగు జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్. మాజీ మండల అధ్యక్షుడు సీనియర్ నాయకులు చిటమట రఘు. మైనార్టీ అధ్యక్షుడు అయూబ్. ఖలీల్. మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య. మాజీ జెడ్పిటిసి సీనియర్ నాయకులు నామకరం చంద్ గాంధీ. జిల్లా నాయకులు ముక్కెర లాలయ్య. తాజ్. శివాలయం చైర్మన్ ప్రసాద్. ఏటూర్ నాగారం ఆత్మా చైర్మన్ కర్ల అరుణ. తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏటూర్ నాగారం మండల కేంద్రంలో ముక్కెర లాలయ్య ఇంటి వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకంను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం సందర్శించారు. శిలాఫలకం వద్ద నుండి హనుమాన్ ఆలయం వరకు గ్రామంలో పర్యటిస్తూ రోడ్డు సైడ్ కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోడ్డు అభివృద్ధి పనులను 2025 నవంబర్ 24న తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారికంగా ప్రారంభించారు. అనంతరం స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలు రావడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చి పనులు తాత్కాలికంగా నిలిచిపోయాయి. ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం, సంబంధిత టెండర్ పొందిన కాంట్రాక్టర్ తిరిగి పనులు ప్రారంభించగా, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, అలాగే గ్రామ సర్పంచ్ శ్రీలతలు ఈ అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

గ్రామానికి ఎంతో అవసరమైన రోడ్డు నిర్మాణాన్ని రాజకీయ కారణాలతో నిలిపివేయడం అన్యాయమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న తమకు ఇప్పుడు ప్రభుత్వం నిధులు మంజూరు చేసి పనులు చేపడితే, వాటిని అడ్డుకోవడం ప్రజల అభివృద్ధిని నిరాకరించడమేనని వారు మండిపడుతున్నారు. ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పందిస్తూ, బిఆర్ఎస్ నాయకుల తీరును తీవ్రంగా ఖండించారు. అభివృద్ధి కార్యక్రమాలను రాజకీయాలకు అతీతంగా చూడాలని, గ్రామ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలని వారు డిమాండ్ చేశారు. వెంటనే అడ్డంకులు తొలగించి పనులు నిరాఘాటంగా కొనసాగించేందుకు అధికారులు జోక్యం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం ప్రజల కోసం మంజూరు చేసిన నిధులను రాజకీయ లాభాల కోసం అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ఇటువంటి చర్యలను గ్రామస్తులు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. మంత్రి ధనసరి అనసూయా డాక్టర్ సీతక్క గ్రామ అభివృద్ధికి కోట్ల రూపాయలు కేటాయిస్తూ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. గ్రామంలో సెంట్రల్ లైటింగ్. బస్ డిపో. కరకట్ట నిర్మాణానికి నిధులు కేటాయింపు. భూటారం గ్రామాన్ని ముప్పు నుంచి కాపాడడానికి కరకట్ట నిర్మాణానికి 1కోటి రూపాయలు కేటాయింపు. ప్రతి వాడవాడల సీసీ రోడ్ల నిర్మాణం సైడ్ కాలువల నిర్మాణం. మహిళా సంఘాలకు పావుల వడ్డీ రుణాలు అందజేత. నిరుపేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ. రేషన్ కార్డులు. సన్న బియ్యం. రైతులకు రుణమాఫీ.200. మీటర్ల ఉచిత విద్యుత్ సరఫరా.500 లకే గ్యాస్ సిలిండర్. ప్రపంచ స్థాయిలోనే గొప్పగా గుర్తింపు పొందే విధంగా మన ములుగు జిల్లా తాడువాయి మేడారంను అభివృద్ధి చేస్తున్న ఘనత సీతక్క ది. నిత్యం ప్రజల మధ్యలో ప్రజా శ్రేయస్సు కోసం. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు అభివృద్ధి చూసి ఓర్వలేక జీర్ణించుకోలేక బిఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి ప్రజా ప్రభుత్వం పై అక్కస్ తో అభివృద్ధిని అడ్డుకుంటూ . ప్రజలకు మాయమాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు చేయడమే లక్ష్యంగా చేసుకొని సోషల్ మీడియాలో మతిభ్రమించి తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని బిఆర్ఎస్ నాయకుల తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. అభివృద్ధికి అడ్డుపడుతూ తమ పద్ధతులు మార్చుకోకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖలీల్ .సర్వ అక్షిత్ కుమార్.ఎండి గౌస్. సరికొప్పుల శ్రీనువాస్. రంజిత్. గంపల శివకుమార్. ఇర్సవడ్ల కిరణ్. కర్ల తరుణ్. పడిదల హనుమంతు. బిక్షపతి. కృష్ణ. పోలబోయిన గోపాల్. కాటుకూరి రాధిక. కోపుల శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.

## కొత్త తండాలో వీధి దీపాలు ఏర్పాటు చేసిన సర్పంచ్ బద్దం సుగుణమ్మ



**రాయపర్తి జనవరి 11 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జగన్నాథపల్లి గ్రామపంచాయతీ లోని కొత్తతండాలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ సర్పంచ్ బద్దం సుగునమ్మ ఆధ్వర్యంలో మరియు 8వ వార్డు యూత్ ఆధ్వర్యంలో ఆదివారం వీధి దీపాల ఏర్పాటు కోసం గ్రామ పంచాయితీలో తీర్మానం చేయడం జరిగింది. ఆనంతరం పండుగ సందర్భంగా తండాలోని వాడ వాడల వీధి రోడ్లు డోజర్ బండితో శుభ్రం చేయడం జరిగింది. తండాను పరిశుభ్రంగా ఉంచడంలో భాగంగా రోడ్లపైకి ప్రజలు మట్టి కుప్పలను మరియు ప్లాస్టిక్ వ్యర్థాలను వేయరాదని నిర్ణయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్దం సుగుణమ్మ కుమారుడు బద్దం వీరేందర్ రెడ్డి, మరియు గుగులోత్ రాజు నాయక్ , 8వ వార్డు సభ్యులు గుగులోత్ విజయ వెంకన్న నాయక్, 7వ సభ్యులు బానోతునరేష్,సుధాకర్ సందీప్ వంశి,వెంకటేష్,అనిల్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



## మానవాళి దోపిడి విముక్తికి మార్క్సిజమే శరణ్యం

- మోసపూరిత హామీల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలి
- ఎంసిపిఐ ఖియూరి డివిజన్ సదస్సులో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



**నర్సంపేట జనవరి 11 (ప్రజా జ్యోతి) :**
నర్సంపేట మానవాళి దోపిడి విముక్తికి మార్క్సిజమే శరణ్యం అని ఎం సిపిఐ ఖియురి వరంగల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పెద్దారపు రమేష్ అన్నారు. మార్క్సిజం అధ్యయనం - ఆచరణ ఓంకార్ పాత్ర అనే అంశంపై డివిజన్ సదస్సును నర్సంపేట పట్టణంలోని ఓంకార్ భవన్ ఎం సిపిఐ ఖియురి కార్యాలయంలో ఎండి రాజా సాహెబ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకు దోపిడి విస్తృతమవుతూ ప్రజల మధ్య అంతరాల పెరుగుతున్నాయని లాభాల పేరుతో పెట్టుబడిదారులు శ్రమజీవుల కష్టాన్ని దోచుకుంటూ పాలకుల సహకారంతో సంపదను సైతం కాజేస్తున్నారని ఈ క్రమంలో ప్రజలకు కనీస అవసరాలు అందని ద్రాక్షగా మారుతున్నాయని పెట్టుబడిదారులు కార్పొరేట్ శక్తుల ఆస్తులు అనేక రెట్లు పెరిగిపోతుండగా పేద మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలు భారీగా పడిపోతున్నాయని ఆకలి దారిద్రం నిరుద్యోగం ఆత్మహత్యలు నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని ఇలాంటి పరిస్థితులలో పోరాటాలే ఏకైక మార్గమని శాస్త్రీయ అవగాహనతో ఉద్యమాలను ఉధృతం చేసి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీల అమలుకై మోసపూరిత వాగ్దానాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాల్సిన గురుతరమైన బాధ్యత ఎర్రజెండా కార్యకర్తలపై ఉందని సామాజిక రాజకీయ ఆర్థిక అంతరాలను రూపుమాపేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు.

డివిజన్‌లో పేరుకుపోయిన ప్రజా సమస్యలపై ప్రజా సమస్యలపై ఎక్కడికక్కడ పోరాటాలను చేపట్టాలని పిలుపునిచ్చారు.పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాపూరావు,వంగల రాగసుధ నాగెల్లి కొమురయ్య, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి,సింగతి మల్లికార్జున్ కలకోట్ల యాదగిరి, ఎండి మా షూక్, దామ సాంబయ్య గాజుల వెంకటయ్య, అనుమాల రమేష్, మాజీ సర్పంచులు కర్నే సాంబయ్య గీస పాక కొమురయ్య, బుడిమే సురేందర్ మోటం సురేష్, బుడిమే కుమార్, గటికే కోటేశ్వర్, ఎండి అలీ సాబ్,సిరిబొమ్మల భాస్కర్, బండారి మల్లేష్, పవన్ కళ్యాణ్, భాస్కర్, లాసాని బాబురావు,గుర్రం రవి,కేశెట్టి శ్రీను ప్రమీల, నీల, చెక్క వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అలనాటి మధుర స్మృతుల కోసం ఒక్కటైన పూర్వ విద్యార్థులు



**ఆత్మకూరు, జనవరి 11 (ప్రజా జ్యోతి) :** అలనాటి మధుర స్మృతుల కోసం మళ్లీ ఒక్కరోజు అని విజయవాడ ఆర్థిక సమత మండలి ప్రాజెక్ట్ డైరెక్టర్ చందా సత్యనారాయణ అన్నారు. ఆత్మకూరు మండలం లోని పెంచకలపేట జిల్లా పరిషత్ పాఠశాల 1975-76 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమావేశం ఆదివారం స్థానిక పాఠశాలలో జరిగింది. ఈ సమావేశానికి వరంగల్ పిల్లల వైద్యనిపుణుడు డాక్టర్ కందకట్ల నరహరి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిధి సత్య నారాయణ మాట్లాడుతూ.. గ్రామాల మౌలిక సదుపాయాల కల్పనకు తమవంతు కృషి చేస్తానని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందిచేలా ప్రజా ప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని అన్నారు. గత 51 సంవత్సరాల క్రితం చదివిన పాఠశాలలో కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బత్తిని అశోక్ గౌడ్, రేవురి నారాయణ రెడ్డి, నరిశెట్టి ప్రవీణ్ కుమార్, గజేందర్ రెడ్డ్, మాధవ రెడ్డి, నిమ్మటూరి ప్రకాశం, బి జె కమలాకర్, పి బీమురావు తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సూరారం ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

- యూనియన్ సభ్యులను సన్మానించిన సీఐ పులి రమేష్,ఎస్సై.అక్కినపల్లి ప్రవీణ్ కుమార్



**ఎల్కతుర్తి జనవరి 11 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సూరారం గ్రామంలో ఆటో యూనియన్ నూతన కమిటీని ఆదివారం అధికారికంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పులి రమేష్ మరియు స్టేషన్ హౌస్ ఆఫీసర్ అక్కినపల్లి ప్రవీణ్ కుమార్ లను మర్యాదపూర్వకంగా కలిసి అభివాదం చేశారు. ఈ సమావేశంలో యూనియన్ కమిటీ బాధ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ కమిటీ అధ్యక్షుడిగా మౌటం చంద్రమౌళి మరియు గౌరవ అధ్యక్షుడిగా హింగే భాస్కర్, ఉపాధ్యక్షుడిగా బుగ్గ తిరుపతి, కార్యదర్శిగా వేముల రమేష్, కార్యదర్శిగా గడ్డం రమేష్, ప్రచార కార్యదర్శిగా ఎండి ఇమ్రాన్ (చోటు) లను నియమించారు. అలాగే కమిటీ సభ్యులుగా చల్లూరి వేణు, భాస్కర్, సదానందం, సంపత్, రమేష్, ఎండి హాజ్ ఇమ్రాన్, మల్లేశం, ప్రవీణ్, సదాశివుడు, సురేష్, వెంకటేష్, శంకర్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పనిచేస్తామని ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పులి రమేష్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ అక్కినపల్లి ప్రవీణ్ కుమార్, యూనియన్ సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పోచమ్మ గుడి వద్ద నర్సరీ ఏర్పాటును విరమించుకోవాలి

- నారాక్కపేట గ్రామ నాయకుల డిమాండ్



**నల్లబెల్లి, జనవరి 11 (ప్రజా జ్యోతి) :** నల్లబెల్లి మండలం నారాక్కపేట గ్రామంలో గల పోచమ్మ ఆలయ ప్రాంగణంలో నర్సరీ ఏర్పాటు చేసే నిర్ణయాన్ని గ్రామపంచాయతీ పాలకవర్గం వెంటనే విరమించుకోవాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ డిమాండ్ చేసింది. ఆదివారం గ్రామంలో విలేకరులతో నాయకులు మాట్లాడుతూ.భక్తుల మనోభావాలకు విరుద్ధంగా వ్యవహరించవద్దని కోరారు. పోచమ్మ గుడి వద్ద నర్సరీ ఏర్పాటు చేయడం వల్ల బోనాల పండుగ సమయంలో మహిళలకు, భక్తులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని, బతుకమ్మ ఆడుకోవడానికి స్థలం ఉండదని వారు ఆందోళన వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సిడిఎఫ్ నిధులతో భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టారని, ఇప్పుడు అదే స్థలంలో నర్సరీ ఏర్పాటు చేయడం సరికాదని పేర్కొన్నారు.ఈ విషయంపై ఇప్పటికే మండల అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి స్పందన లేదని వారు మండిపడ్డారు. గతంలో నర్సరీ ఎక్కడైతే ఉండేదో, అక్కడే తిరిగి ఏర్పాటు చేయాలని సూచించారు.?ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీపతి సుమన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పోగుల కుమారస్వామి, బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు కుంచాల రాజు, నాయకులు అడుపా రాజు, పాక కుమారస్వామి, దండెం రాజేష్, అడిచర్ల శ్రీనివాస్, వైనాల సురేష్, గజ్జి క్రాంతి, బోడిగే సుమన్, కలిమి రాకేష్, వారికల శ్రీను, గొర్రె అఖిల్, మాట్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


## అభివృద్ధి పనులను పర్యవేక్షించిన పీసీసీ సభ్యులు పెండెం రామానంద్





**నర్సంపేట జనవరి 11 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత దొంతి మాధవరెడ్డి సహకారంతో నర్సంపేట మున్సిపాలిటీలోని 25వ వార్డులో సరోజినీదేవి రోడ్డు వీరభద్ర రైస్ మిల్ నుండి నర్సంపేట మెయిన్ రోడ్ కోర్టు వరకు జరుగుతున్న సీసీ రోడ్లు సైడ్ కాలువల నిర్మాణ పనులను వార్డులో దాదాపు 70లక్షలతో జరుగుతున్న ఇతర అభివృద్ధి పనులను పర్యవేక్షించిన టీపీసీసీ సభ్యులు స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ పెండెం లక్ష్మీరామానంద్. ఈ కార్యక్రమంలో నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి,సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి రమేష్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పంబి వంశీకృష్ణ, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్,గుడికందుల సదానందం,కొర్ర రాహుల్, భూక్య గణేష్, పర్శ వెంకన్న, కీసరి భార్గవ్,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబలకు అండగా ఎస్అర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి జనవరి11 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు బోయిని దేవేందర్ తండ్రి బోయిని కొమురయ్య గారులి ఇటీవల మరణించగా ఫౌండేషన్ల ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్‌ను సహాయం చేసి.. మరియు బోయిని సారమ్మా ఇటీవల అనారోగ్యంతో చికిత్స తీసుకోగ వారిని పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, పార్టీ ముఖ్య నాయకులు లేతకుల మధుకర్ రెడ్డి, పరుపటి రవీందర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, గుడెల్లి వెంకటయ్య, బెల్లి ఎల్లయ్య, గాడిపెల్లి రాములు, గబ్బేట కొమురయ్య, గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, బాధ వీరన్న, బాధ సుధాకర్, చెన్నంగి తదితరులు పాల్గొన్నారు.

## సైరా నరసింహారెడ్డి సర్వ సైన్యాధ్యక్షుడే వడ్డే ఓబన్న

### వడ్డెరల ఆరాధ్య దైవం వడ్డే ఓబన్న

కోదాడ టౌన్, జనవరి 11 (ప్రజా జ్యోతి):
కోదాడ పట్టణంలో బస్టాండ్ వద్ద వడ్డే ఓబన్న 219 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వడ్డే ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్స్ పంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వడ్డే ఓబన్న విగ్రహ



కమిటీ నాయకులు మరియు వడ్డెర సంఘం రాష్ట్ర మరియు జిల్లా నాయకులు మాట్లాడుతూ.. తొలితనం స్వతంత్ర సమరయోధుడు, రేనాటి వీరుడు అయినటువంటి సైరా నరసింహారెడ్డికి సర్వసైన్యాధ్యక్షుడుగా వడ్డే ఓబన్న ఉండి దేశ ప్రజలకోసం ఎనలేని సేవలు అందించారని ఈ సందర్భంగా కొనియాడారు. ఇలాంటి స్వతంత్ర సమరయోధుడు ఒడ్డెర జాతిలో పుట్టడం ఎంతో గర్వకారణమని అలాంటి వడ్డే ఓబన్నను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో... విగ్రహ దాత..వేముల వెంకన్న,వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు పల్లపు నారాయణ, విగ్రహ నిర్మాణ కమిటీ అధ్యక్షులు నాగేశ్వరావు, బండ్ల దాసు, ఓర్సు దుర్గారావు, ఉప్పతల శ్రీనివాస్, ఉప్పతల కోటేశ్వరరావు, బత్తుల బాలకృష్ణ, తమ్మిశెట్టి శ్రీనివాస్, ఉప్పతల నరసింహరావు, చింతల కొండలు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాపని శ్రీను,దేరంగుల శ్రీను, మరియు కోదాడ వడ్డెర సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి పత్రికలు వారధిగా నిలవాలి : ఎస్సై ఎం. తేజం రెడ్డి

### ప్రజా జ్యోతి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

### కొద్ది కాలంలోనే ప్రజాధరణ పొందిన ప్రజా జ్యోతి

### గుండాల పోలీస్ స్టేషన్లో ప్రజా జ్యోతి క్యాలెండర్ ఆవిష్కరణ

గుండాల జనవరి 12(ప్రజా జ్యోతి):
పత్రికలు ప్రజా సమస్యల పరిష్కారానికి వారధిగా నిలవాలని గుండాల మండల స్థానిక ఎస్సై ఎం. తేజం రెడ్డి అన్నారు.ఆదివారం గుండాల



మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ప్రజా జ్యోతి దినపత్రిక రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..నిర్భయంగా నిజాలను నిరూపిస్తూ అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చే పత్రికలకే ఎల్లప్పుడూ ప్రజాదరణ ఉంటుందన్నారు.కొద్ది కాలంలోనే ప్రజా జ్యోతి పత్రిక ప్రజల్లో మంచి గుర్తింపు సాధించిందని ప్రశంసించారు.ఇదే విధంగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి,అధికారులను మరియు ప్రజాప్రతినిధులను అప్రమత్తం చేస్తూ ప్రజల ఆదరణను మరింతగా పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రజా జ్యోతి మండల రిపోర్టర్ సుదగాని హరికృష్ణ గౌడ్,ప్రాతికేయులు ప్లస్ క్లబ్ అధ్యక్షులు సిరిపురం దశరథ,ప్లస్ క్లబ్ వ్యవస్థాపకులు ఆవుల సురేందర్,సోమనారాయణ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

గుండాల, జనవరి11 (ప్రజా జ్యోతి):
గుండాల మండల కేంద్రంలోని వెల్మజాల గ్రామానికి చెందిన గురుకు ప్రశాంత్ (కారోబార్) తండ్రి గురుకు మల్లయ్య ఇటీవల అకాలంగా మృతి చెందడంతో వారి కుటుంబానికి అండగా నిలిచేందుకు 10వ తరగతి (2006--2007) బ్యాచ్ సభ్యులు ముందుకు వచ్చారు. స్నేహబంధాన్ని చాటుతూ, మానవత్వానికి నిదర్శనంగా 10వ తరగతి (2006--2007) బ్యాచ్ సభ్యులు మొత్తం 15,100 రూపాయల ఆర్థిక సహాయాన్ని గురుకు మల్లయ్య కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా బ్యాచ్ సభ్యులు మాట్లాడుతూ, కష్టకాలంలో ఒకరికొకరు అండగా ఉండటమే నిజమైన స్నేహమని తెలిపారు.ఈ కార్యక్రమంలో 10వ తరగతి (2006--2007) బ్యాచ్ సభ్యులు పాల్గొని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి పత్రికలే వారధి

### ప్రజల పక్షాన నిలిచే పత్రికలకు ఎప్పుడూ ఆదరణ ఉంటుంది

### నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి

### ఘనంగా ప్రజా జ్యోతి జాతీయ తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

నాగార్జునసాగర్ జనవరి 11 ప్రజా జ్యోతి:
నిజాయితీతో కూడిన జర్నలిజం సమాజానికి వెలుగునిస్తుందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు.ఆదివారం నాగార్జునసాగర్ పట్టణంలోని తన నివాసంలో ప్రజా జ్యోతి జాతీయ తెలుగు దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆయన ఆవిష్కరించారు,ఈ సందర్భంగా పత్రికా యాజమాన్యానికి మరియు విలేకరులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు,అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కలం పదును సమాజపు గమనాన్ని మారుస్తుంది అక్షరం వెనుక ఉన్న ఆశయం పవిత్రమైనప్పుడు,ఆ పత్రిక జనహృదయాల్లో శాశ్వత స్థానం సంపాదిస్తుంది ప్రజల పక్షాన నిలబడి అలుపెరగని పోరాటం చేస్తున్న ప్రజా జ్యోతి జాతీయ తెలుగు దినపత్రిక క్షేత్రస్థాయిలో సామాన్యుడు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు వెలుగులోకి తెస్తోంది,ప్రజల పక్షాన నిలబడటం అభినందనీయం,అని ఆయన కొనియాడారు,నేటి డిజిటల్ యుగంలో వార్తలలో విశ్వసనీయత చాలా ముఖ్యం విలువలతో కూడిన వార్తలను అందిస్తూ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా జ్యోతి పత్రికా



నాగార్జునసాగర్ ప్రతినిధి అప్పారావు, స్థానిక పాత్రికేయులు సుబ్బన్న, నాగార్జున సాగర్ ఫోటో , వీడియో గ్రాఫర్స్,యూనియన్ నాయకులు నరసింహ,జటావత్ కృష్ణ,పత్రికా అభిమానులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

నాంపల్లి,జనవరి,11(ప్రజా జ్యోతి):
లేబర్ కోడ్స్ తెచ్చి కార్మిక వర్గ హక్కుల్ని కాలరాస్తూ,ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తూ, విద్యుత్ సవరణ చట్టం పేరుతో



రైతులను ప్రజలను మోసం చేస్తున్న మోడీ ప్రభుత్వం పై సమరశీల ఐక్య ఉద్యమాలకు కార్మిక వర్గం, రైతాంగం సిద్ధం కావాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య,సిఐటియు జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఆదివారం సిఐటియు రైతు వ్యవసాయ కార్మిక సంఘాల జీపు జాతాను మండల కేంద్రంలో ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం, రైతాంగం వ్యవసాయ కార్మికులు ఐక్యంగా జనవరి నెల మొత్తం పెద్ద ప్రచార క్యాంపెయిన్ చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం ప్రజలను సమీకరించి సమరశీల ఉద్యమాలు చేస్తామని అన్నారు. మోడీ విధానాలు మార్చుకోకపోతే ప్రజల నుండి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. పోరాడి వర్గా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ,దేశంలో సహజ వనరులన్నీ బడా కార్పొరేట్ పెట్టుబడుదారులకు అప్పనంగా అప్పజెప్తోందని అన్నారు. ఈ విధానాలపై కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే దేశవ్యాప్త ప్రచార క్యాంపెయిన్ జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, సిఐటియు మండల కన్వీనర్ ఏదుళ్ళ సునీత, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రేవెల్లి యాదయ్య,, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు పిల్లి మోహన్, ప్రధాన కార్యదర్శి వట్టికోటి వెంకటయ్య , కోరి లలిత గాదపాక మరియమ్మ, ఈరమ్మ, పార్వతమ్మ,, యాదయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచిలో కొత్త ఉత్సాహం

### గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనులు

చింతపల్లి జనవరి 11(ప్రజాజ్యోతి):
స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన కొంతమంది నూతన సర్పంచుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.ప్రజాసేవ చేయడమే లక్ష్యంగా చేసుకొని కొంతమంది యువత ఎన్నికల్లో పోటీచేసి విజయం సాధించారు.అదే తరహాలో గ్రామాల అభివృద్ధి కోసం కొంతమంది నూతన సర్పంచులు పనులు ముమ్మరంగా చేస్తున్నారు.అయితే చింతపల్లి మండలంలోని మొత్తం 36 గ్రామపంచాయతీల్లో నూతన పాలకవర్గం కొలువుదీరిన సంగతి తెలిసిందే.ఇందులో సగానికి పైగా సర్పంచులు గ్రామాల వైపు చూడకపోవడం ఆశ్చర్యనికి గురిచేస్తోంది.ఇక కొన్ని పంచాయతీల్లో మాత్రం గెలిచింది మహిళ సర్పంచులు అయితే పెత్తనం మాత్రం భర్తలదే అంటూ ప్రచారం జరుగుతోంది. సర్పంచులుగా గెలిచింది ఒకటేనా లేక గ్రామాల అభివృద్ధికి సహకారం ఉంటుందా లేదా అంటు కొంతమంది సర్పంచుల మీద దుమారం రేపుతోంది.ఇక మోదుగులమల్లెపల్లి గ్రామ సర్పంచి మాత్రం ఏ మాత్రం తగ్గకుండా గ్రామంలో ఎటువంటి సమస్యలు తన దృష్టికి వచ్చిన వెంటనే పరిస్కారం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు.ప్రభుత్వం అండదండలు మెండుగా ఉ



ఒడటంతో గ్రామ సమస్యలు స్థానిక అధికారుల దృష్టికి తీసుకుపోవడంతో గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.


## బ్యాట్ పట్టిన సర్వోత్తమ్ ..

### క్రీడలతో ఐక్యత పెరుగుతుంది

### క్రికెట్ క్రీడోత్సవాలను ప్రారంభించిన రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి



తుంగతుర్తి, జనవరి 11,(ప్రజా జ్యోతి):
క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు స్నేహబంధాలను మరింత బలోపేతం చేస్తాయని ఎఐసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దీప్లా నాయక్ ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నీని ఆయన గ్రామ సర్పంచ్ గుగులోతు రాజశేఖర్ తో కలిసి ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ...యువత క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, సహకారం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. క్రీడలతో గ్రామాల్లో ఐక్యత పెరుగుతుందని, యువతను తప్పుదారులకు వెళ్లకుండా సానుకూల దిశలో నడిపించడంలో



క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి క్రీడా కార్యక్రమాలకు ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి బ్యాట్ పట్టి క్రీడాకారులను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గుడిపాటి నరసయ్య, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు, బండ రామారం సర్పంచ్ కోరుకొప్పుల నరేష్ గౌడ్, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ రామడుగు నవీన్ చారి, గ్రామ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్రీడాకారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వస్తాకొండూరు గ్రామంలో బీఆర్ఎస్ ఖాళీ

### కాంగ్రెస్లోకి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వీరమల్ల సోమన్న చేరిక

గుండాల జనవరి 11 (ప్రజా జ్యోతి):
వస్తాకొండూరు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వీరమల్ల సోమన్నతో పాటు పలువురు టిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఆదివారం ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని



,ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్లో చేరిన నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లో చేరిన నాయకులు మాట్లాడుతూ,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నాయకత్వం,కాంగ్రెస్ పార్టీ విధానాలు నచ్చి పార్టీలో చేరినట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువవుతున్నాయని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా జ్యోతి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

గుండాల, జనవరి 11 (ప్రజా జ్యోతి):
గుండాల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కారాబారు సూదగాని రామచంద్రయ్య గౌడ్ సోదరుడు, సూదగాని సత్యనారాయణ గౌడ్ కుమారుని కూతురు 21వ సందర్భంగా ప్రజా జ్యోతి నూతన



సంవత్సర క్యాలెండర్ను ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నిర్భయంగా నిజాలను వెలుగులోకి తీసుకువచ్చి అక్రమాలను ఎండగట్టే పత్రికకు ప్రజల ఆదరణ ఎప్పటికీ ఉ ంటుందన్నారు.కొద్ది కాలంలోనే ప్రజా జ్యోతి పత్రిక ప్రజల మధ్య మంచి గుర్తింపు సాధించిందని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ప్రజా జ్యోతి మండల రిపోర్టర్ సూదగాని హరికృష్ణ గౌడ్,సూదగాని యాదగిరి గౌడ్, నాగరాజు, ఉష, యాదమ్మ, భాగ్యమ్మ, పద్మ, తేజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## గాయం శ్యాంసుందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు పరామర్శ

నార్కట్ పల్లి, జనవరి 11( ప్రజా జ్యోతి):
మండల కేంద్రంలోని అక్కినపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాయం శ్యామసుందర్ రెడ్డి తండ్రి గాయం



సత్యనారాయణ రెడ్డి ప్రమాదవశాత్తు కింద పడడంతో కాలుకు గాయమై శస్త్ర చికిత్స చేసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను నార్కట్ పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్ పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి, జాల సైదులు యాదవ్, పుల్లెంల అచ్చాలు, పాల్గొన్నారు.

## నార్కట్ పల్లి పట్టణ ఎస్సైగా విష్ణు ప్రమాణస్వీకారం

నార్కట్ పల్లి, జనవరి 11 ( ప్రజా జ్యోతి):
నార్కట్ పల్లి ఎస్సైగా పందిరి విష్ణు పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై క్రాంతి కుమార్ పై పలు ఆరోపణలు రావడంతో ఆయనను జిల్లా ఎస్పీ కార్యాలయంలో అటాచ్ చేశారు. పందిరి విష్ణు హైదరాబాదు నుండి బదిలీపై నార్కట్ పల్లి ఎస్సైగా నియమిత ులయ్యారు. ఈ మేరకు ఆయన ఎస్ఐ గా పదవి బాధ్యతలు స్వీకరించారు.



# అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

– జై భీమ్ నినాదంతో ముందుకు వెళ్తా – అధ్యక్షులు పాశం చిన్న నర్సయ్య





ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్ ) జనవరి11 ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్ష,కార్యదర్శులను ఆదివారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా పాశం చిన్న నర్సయ్య,ఉపాధ్యక్షులు,జెగ్గ లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి తుమ్మల నరేష్,జాయింట్ సెక్రటరీ పాశం ప్రవీణ్,కోశాధికారి కేపీ గంగారం ఆటల కార్యదర్శి పూజం వీరయ్యలను ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు పాశం చిన్న నరసయ్య మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధన కొరకు అనునిత్యం పోరాడుతానని తెలిపారు.దళిత,బహుజనుల సమస్యల సాధనకై స్థానిక ఎమ్మెల్యే సహకారంతో సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారు. రాబోవు రోజులలో దళితులపైన అవాంఛనీయ ఘటనలు జరిగినట్లయితే సహించేది లేదన్నారు.గ్రామంలో ప్రస్తుతమున్న అంబేద్కర్ భవనానికి మరమ్మత్తులు,వసతులు కల్పించడం, జరుగుతుందన్నారు.తనతో పాటు సభ్యులందరూ కలిసి ఉండి ముందుకు వెళ్లేలా సహకరించాలని కోరారు. ఇందల్వాయి గ్రామ అంబేద్కర్ యువ సంఘాన్ని అభివృద్ధితోపాటు,జిల్లా స్థాయిలో మంచి పేరు ఉండేలా చూడడమే తమ కర్తవ్యం అన్నారు.ఈ కార్యక్రమంలో సదర్ పెద్దమనిషి దాసరి అంజయ్య,తొగరి ధర్మావ్వ, గన్నారం చిన్న నరసయ్య,తొగరి నరసయ్య, సంగం మాజీ నాయకులు గంగా రాజ్యం,చంటి శంకర్,పెద్ద నరసయ్య,బుదయ్య,గంగాధర్,ప్రవీణ్,జానీ,చిన్న సాయిలు శ్రీనివాస్ వార్డ్ మెంబర్, గంగా నరసవ్వ నరసయ్య, బీఎస్పీ రూరల్ ఇంచార్జ్ నరేష్ కుమార్, మాజీ గౌరవ అధ్యక్షులు జెగ్గ రాములు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# క్రీడలతో మేధస్సు వికాసం: మత్తు పదార్థాలకు దూరంగా యువత

– నిజామాబాద్ రూరల్‌లో 10 ఎకరాలలో క్రీడ స్టేడియం మంజూరు – ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి





నిజామాబాద్ రూరల్: జనవరి, 11 (ప్రజా జ్యోతి) సమయపాలనతో క్రీడలు ఆడితే యువతి, యువకుల్లో మేధస్సు పెరిగి పోటీ పరీక్షల్లో రాణించేందుకు ఎంతో దోహదం చేస్తుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి తెలిపారు. డిచ్‌పల్లి మండలంలోని సిఎంసి మెడికల్ కాలేజ్ గ్రౌండ్‌లో ఆర్.పి. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ఆదివారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, ఆటలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, క్రమశిక్షణ, విజయ సాధనకు దోహదం చేస్తాయని అన్నారు. క్రికెట్‌లో గెలుపు--ఓటములు సహజమని, ఓడినవారు తమ లోపాలను సరిదిద్దుకుని మరింత కృషితో ముందుకు సాగాలని సూచించారు. గెలిచినవారు కూడా మరిన్ని విజయాలు సాధించేలా నిరంతరం సాధన చేయాలని తెలిపారు.

**మత్తు పదార్థాలకునో – క్రీడలకే ఓటు**

యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా రాష్ట్ర ప్రభుత్వం ఈగిల్ టీమ్‌ను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. మత్తు పానీయాలను మానేసి క్రీడల వైపు మళ్లితే జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు సాధించే అవకాశాలు ఉంటాయని అన్నారు.

**ఒలింపిక్స్ లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనతో తెలంగాణ యువత ఒలింపిక్స్‌లో రాణించాలనే లక్ష్యంతో స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీలు స్థాపించారని ఎమ్మెల్యే వివరించారు. సీఎం కప్, ఇంటర్‌జోన్ టోర్నమెంట్లు, పాఠశాలలు--కాలేజీల్లో క్రీడా కార్యక్రమాల ద్వారా క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.

**రూరల్‌లో 10 ఎకరాల క్రీడా స్టేడియం**

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో 10 ఎకరాల స్థలంలో క్రీడా స్టేడియం మంజూరైందని, దీని ద్వారా రూరల్ యువత రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనే అవకాశాలు మరింత పెరుగుతాయని అన్నారు.

**ఆర్.పి. హాస్పిటల్ మేనేజ్‌మెంట్‌కు అభినందనలు**

క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించిన ఆర్.పి. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజ్‌మెంట్‌ను ఎమ్మెల్యే అభినందించారు. యువతను మత్తు పదార్థాల నుండి దూరంగా ఉంచి క్రీడల వైపు మళ్లించడం గొప్ప సేవగా పేర్కొన్నారు. గెలిచిన జట్టుకు శుభాకాంక్షలు తెలుపుతూ, ఓడిన జట్టుకు కూడా ప్రోత్సాహం అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేంద్రప్రసాద్, గంగదాస్, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, పోలసాని శ్రీనివాస్ శాంసన్, రామచందర్ గౌడ్, డిచ్‌పల్లి మండల సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షుడు వాసుబాబు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా సుదర్శన్ నాయక్



ఇందల్వాయి జనవరి 11 ( ప్రజా జ్యోతి న్యూస్ ) ఇందల్వాయి మండల సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులుగా ఇందల్వాయి తండాకు చెందిన బాధావత్ సుదర్శన్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఈ మేరకు ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ సాయిబాబా ఆలయ ప్రాంగణంలో నూతన కమిటీని సర్పంచులు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, ఉపాధ్యక్షులుగా ఎత్తు తాండాకు చెందిన గణేష్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోగా ప్రధాన కార్యదర్శిగా పడాల రోహిత్ గౌడ్ (డోనకల్ సర్పంచ్) ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు, సర్పంచ్ లా పోరానికి నూతనంగా నియామకమైన సుదర్శన్ నాయక్ మాట్లాడుతూ సర్పంచ్ల సమస్యల పట్ల నిరంతరం ఎమ్మెల్యే భూపతిరెడ్డి సహకారంతో కృషి చేస్తానన్నారు, ఎంతో విలువైన సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా తనకు అవకాశం ఇచ్చినందుకు మండల సర్పంచులకు రుణపడి ఉంటారని ఈ సందర్భంగా ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో మండల సర్పంచులు చింతల కిషన్. కరణం శ్రీనివాస్. వనిత కుమార్, శిరీష మైపాల్ నాయక్, లోకని గంగామణి గంగారం, లావుడియా మీనా భాయ్ గంగాధర్, భారతి జగత్ సింగ్ పవర్, బంతిలాల్, హరి సింగ్ తదితరులు పాల్గొన్నారు

# పెద్దవాల్గోట్ జెడ్పీ హైస్కూల్
# 1988-89 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




నిజామాబాద్ రూరల్: జనవరి, 11 (ప్రజా జ్యోతి) సిరికొండ మండలంలోని పెద్దవాల్గోట్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1988--1989 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఎంతో ఉత్సాహంగా, ఆప్యాయ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. దాదాపు మూడు దశాబ్దాలకు పైగా గడిచిన తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆనాటి పాఠశాల రోజుల్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు.పాఠశాల ప్రాంగణంలో గడిపిన అమూల్యమైన క్షణాలు, తరగతి గదుల్లో చేసిన అల్లరి, స్నేహితులతో పంచుకున్న ఆనందాలు, ఆటపాటలు---అన్నీ ఒక్కసారిగా కళ్ల ముందు నిలిచాయి. అప్పటి స్నేహ బంధాలు కాలాన్ని దాటి మరింత బలంగా ఉన్నాయన్న విషయాన్ని ఈ సమ్మేళనం చాటిచెప్పింది. పూర్వ విద్యార్థులు పరస్పరం తమ జీవిత ప్రయాణాలను పంచుకుంటూ, కుటుంబ పరిస్థితులు, ఉద్యోగాలు, సమాజంలో తాము పొందిన స్థాయిల గురించి చర్చించుకున్నారు.ఈ ఆత్మీయ సమ్మేళనానికి ప్రత్యేక ఆకర్షణగా తమకు విద్య నేర్పిన గురువులను ఆహ్వానించారు. ఉపాధ్యాయులను చూసిన వెంటనే పూర్వ విద్యార్థుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. “ఈ రోజు మేము మంచి స్థితిలో ఉన్నామంటే దానికి మూలకారణం మీరు ఇచ్చిన విద్య, క్రమశిక్షణ, విలువలే” అని గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. గురు--శిష్యుల మధ్య ఉన్న అనుబంధం ఈ సందర్భంగా మరింత స్పష్టంగా కనిపించింది. తమ ఆశీర్వాదాలు ఎల్లవేళలా తమపై ఉండాలని కోరుకుంటూ ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు కూడా పూర్వ విద్యార్థులు సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకోవడం తమకు గర్వకారణమని పేర్కొంటూ, ఐక్యతతో ముందుకు సాగాలని హితవు పలికారు. ఈ కార్యక్రమం పూర్వ విద్యార్థుల్లో స్నేహాన్ని పునరుజ్జీవింపజేసినదేకాక, గురు--శిష్య పరంపర యొక్క గొప్పతనాన్ని మరోసారి గుర్తు చేసిన ఘట్టంగా నిలిచింది. సమ్మేళనం ముగిసే సరికి ఆనందం, ఆత్మీయత, జ్ఞాపకాలతో నిండిన అనుభూతులతో పూర్వ విద్యార్థులు తిరుగు ప్రయాణమయ్యారు.

# కోడిపందాలు, పేకాటపై
# కఠిన చర్యలు: పోలీస్ కమిషనర్ హెచ్చరిక




నిజామాబాద్ రూరల్: జనవరి, 11 (ప్రజా జ్యోతి) నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో కోడిపందాలు, పేకాట, ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపీఎస్ హెచ్చరించారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ల పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా బృందాలు ఏర్పాటు చేసి, నిరంతర వాహన తనిఖీలు నిర్వహించడంతో పాటు సరిహద్దు ప్రాంతాల్లో గుర్తించిన ప్రదేశాల్లో గస్తీని మరింత ముమ్మరం చేసినట్లు వెల్లడించారు.మహారాష్ట్ర--నిజామాబాద్ సరిహద్దు పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న అధికారులకు కచ్చితమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. పేకాట, కోడిపందాలు లేదా ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటూ పట్టుబడిన నిందితులపై కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అధికారులకు స్పష్టమైన సూచనలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి ఘటనలపై సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100కు తెలియజేయాలని కమిషనర్ కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన భరోసా ఇచ్చారు.

# ఘనంగా వడ్డే ఓబన్న జయంతి



రెంజల్, జనవరి 11(ప్రజాజ్యోతి): రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో గల ప్రధాన చౌరస్తాలో వడ్డే ఓబన్న జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ ఏకార్ పాషా వడ్డే ఓబన్న చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ 1857 సిపాయిల తిరుగుబాటు కంటే ముందే బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ నిరంకుశ తత్వానికి వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటంలో వడ్డే ఓబన్న చూపిన ధైర్య సాహసాలు అపూర్వమని ఆయన అన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కి కుడి భుజంగా ఉండి సైన్యాన్ని నడిపించి ఆంగ్లేయులను గడగడలాడించిన ఘనత ఆయనదని అన్నారు.ఈ కార్యక్రమం లో వడ్డెర సంఘం మండలధ్యక్షుడు ఎత్తరి సాయిలు, గిరి,మధు, చెంద్రశేఖర్, రాజు, సాయిలు, హన్మంతు, సాయీద్, సబిత్ తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి టీచర్ సొసైటీ నూతన కార్యవర్గం ఎన్నిక



సదాశివనగర్ జనవరి 11 (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లాలోని చత్రపతి టీచర్ సొసైటీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రతినిధులు తెలిపారు. అధ్యక్షులుగా లోకోటి కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి కత్మండి మధు, కోశాధికారి గడ్డమీద కమలాకర్ రావు కోఆర్డినేటర్ లుగా వాడి కాడి కృష్ణాఖర్, పెద్ద బీర కృష్ణమూర్తి, కృష్ణాజిగారి రవిలను ఎన్నుకున్నారు.

# గ్రామ అభివృద్ధికి
# సైనికుడిలా సర్పంచ్ కృషి



రాజంపేట జనవరి 11(ప్రజా జ్యోతి) గ్రామ అభివృద్ధే నా లక్ష్యం, ప్రజల ఆరోగ్యమే నా ప్రధాన బాధ్యత అంటూ రాజంపేట మండల కేంద్రంలో సర్పంచ్ దుబ్బ శ్రీకాంత్ సైనికుడిలా ముందుండి పారిశుద్ధ్య పనులను నడిపిస్తున్నారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులు ఉదయం 7 గంటలకే ప్రారంభమయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటూ, మురికి కాల్వల పూడికతీత, పిచ్చిమొక్కల తొలగింపు వంటి పనులను ముమ్మరంగా చేపట్టారు. ఆదివారం పలు వార్డుల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను సర్పంచ్ స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో వ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలను కోరారు. ప్రజల ఆరోగ్యం కాపాడడమే తన లక్ష్యమని, గ్రామ అభివృద్ధిలో తాను సైనికుడిలా ముందుండి నడిపిస్తానని ప్రజా జ్యోతి దినపత్రికతో సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మీర్ ఇమ్రాన్ అలీ, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా జ్యోతి 2026 క్యాలెండర్ ఆవిష్కరణ



నిజామాబాద్ రూరల్: జనవరి, 11 (ప్రజా జ్యోతి) నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో ప్రజా జ్యోతి దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజా జ్యోతి యాజమాన్యానికి, విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలను నిర్భయంగా వెలికితీస్తూ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్న ప్రజా జ్యోతి పత్రిక యాజమాన్యానికి, విలేకరులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం--ప్రజల మధ్య వారధిగా నిలుస్తూ ప్రజా జ్యోతి పత్రిక విశేష సేవలు అందిస్తోందని కొనియాడారు.తెలుగు పత్రిక రంగంలో ప్రజా జ్యోతి సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిందని, ప్రజల గొంతుకగా నిలుస్తూ మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజా జ్యోతి దినపత్రిక ప్రజా పక్ష పత్రిక అని ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి, ప్రజా జ్యోతి రూరల్ రిపోర్టర్ ములుగు రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కేరళ శబరిమల చిన్ముద్ర సేవా ట్రస్ట్
# ఆహ్వానానికి స్పందించిన సీతాలే రమేష్



బాన్సువాడ ఆర్ సి జనవరి 12 (ప్రజా జ్యోతి) కేరళ రాష్ట్రం శబరిమలలో అఖిల భారత అయ్యప్ప చిన్ముద్ర సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా అన్నదాన కార్యక్రమానికి నిజామాబాద్ జిల్లా బీర్కూర్, పోతంగల్‌కు చెందిన డా. సీతాలే రమేష్ తన మిత్రులతో కలిసి హాజరై సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ బీర్కూర్ తరపున మూడున్నర క్వింటాళ్ల బియ్యాన్ని సేకరించి చిన్ముద్ర సేవా ట్రస్ట్ నిర్వహిస్తున్న అన్నదాన సత్రానికి అందజేశారు. అంతేకాకుండా అన్నదాన కార్యక్రమానికి ఉపయోగపడే విధంగా 300 గ్లాసులను కూడా విరాళంగా అందించడం విశేషం. డా. సీతాలే రమేష్ చేసిన ఈ సేవా కార్యక్రమానికి చిన్ముద్ర సేవా ట్రస్ట్ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. హరిహర సుతుడు అయ్యప్ప స్వామి ఆశీర్వాదంతో రమేష్ ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు డా. సీతాలే రమేష్‌ను మనస్ఫూర్తిగా అభినందించారు. సమాజ సేవ పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతకు ఈ కార్యక్రమం మరో ఉదాహరణగా నిలిచిందని పలువురు పేర్కొన్నారు.

# ఉరి వేసుకొని ఒకరి ఆత్మహత్య

ఇందల్వాయి జనవరి 11 ( ప్రజా జ్యోతి న్యూస్) ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని మండల కేంద్రంలో మహమూద్ అనే వ్యక్తి ఉరివేసుకొని ఇంట్లో ఆత్మహత్య చేసుకున్నాడని స్థానికులు తెలిపారు, మృతుడు మహమూద్ ఆటోడ్రైవర్ గా విధులు నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించే వాడని స్థానికులు తెలిపారు, ఇటీవలే కుమార్తె వివాహం అంగరంగ వైభవంగా నిర్వహించాలని గుర్తు చేశారు, ఆర్థిక ఇబ్బందుల లేక కుటుంబ తగాదాల తెలియదని పలువురు చర్చించుకుంటున్నారు, మృతుడు మహిమూధ్ చాలాకాలంగా ఆటో నడుపుతూ కుటుంబాన్ని ఎంతో ప్రణాళిక బద్ధంగా పెంచేవాడని పలువులు గుర్తు చేసుకుంటున్నారు, కాగా మృతదేహానికి శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించడం జరిగిందని ఎస్ఐ సందీప్ తెలిపారు.




# కలెక్టరేట్‌లో ఘనంగా వడ్డె ఓబన్న జయంతి వేడుకలు

కామారెడ్డి ప్రతినిధి జనవరి 11. (ప్రజాజ్యోతి) స్వాతంత్ర్య పోరాటంలో వడ్డె ఓబన్న ప్రదర్శించిన ధైర్య సాహసాలు అనన్య సామాన్యమైనవని వక్తలు కీర్తించారు. ఆ మహనీయుని జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. వడ్డె ఓబన్న జయంతిని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఆదివారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. వడ్డె ఓబన్న చిత్రపటానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్ ఆయా సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న అని కొనియాడారు. అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ రేనాడు ప్రాంతంలో జన్మించిన ఓబన్న ఆనాడు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జరిపిన సాయుధ పోరులో సైన్యాధ్యక్షుడిగా వీరోచిత పోరాటం చేశారని గుర్తు చేశారు. వడ్డె ఓబన్న ఆశయాల సాధన కోసం కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీ.సీ సంక్షేమ శాఖ అధికారి జయరాజ్, సహాయ సంక్షేమ అధికారి చక్రధర్, ఒడ్డెర సంఘ నాయకులు ఎల్లయ్య , శ్రీనివాస్, ఆయా సంఘాల ప్రతినిధులు కొత్తపల్లి మల్లయ్య, నాగభూషణం, నరేశ్ ,పవన్, స్వామి, అశ్వాక్ , శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.



## హరీష్ రావు పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు



**నంగునూరు, జనవరి 11 (ప్రజా జ్యోతి):-** మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పై కాంగ్రెస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని మాజీ జడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య నంగునూరు సర్పంచ్ సానాదుల బాలపోచయ పి ఏ సి ఎస్ చైర్మన్ కోల రమేష్ గౌడ్ అన్నారు ఆదివారం నాడు మండల కేంద్రమైన నంగునూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అహర్నిశలు ప్రజల అభివృద్ధి కోసం పనిచేస్తున్న హరీష్ రావును కాంగ్రెస్ నాయకులు ఇష్ట వచ్చినట్లుగా మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు రానున్న రోజుల్లో ప్రజలే కాంగ్రెస్ నాయకులకు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారన్నారు టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు 300 కోట్ల వ్యయంతో రైతుల కోసం పామాయిల్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడంతో పాటు పనులు కూడా ప్రారంభమై 50% పైగా పూర్తయినయని అది మర్చిపోయి కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని చెప్పడం సిగ్గుచేటు అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లుగానే కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కూడా అన్ని అబద్ధాలు చెబుతూ పబ్బం గడుక్కుంటున్నారన్నారు అహర్నిశలు రైతుల అభివృద్ధి ధ్యేయం గా పనిచేస్తున్న నాయకుడు హరీష్ రావుఅన్నారు అలాంటి నాయకుని పై ఇష్టానుసారం మాట్లాడితే టిఆర్ఎస్ నాయకులు ఊరుకోరన్నారు ఖబర్దార్ కాంగ్రెస్ నాయకుల్లారా ఇలాంటి మాటలు మరొకసారి మాట్లాడితే టిఆర్ఎస్ నాయకులు తగిన గుణపాఠం చెప్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో కొల మహేందర్ గౌడ్ బిక్షపతి నాయక్ తప్పెట పరశురాములు కోల సతీష్ గౌడ్ మల్లయ్య లతోపాటు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## తుక్కాపూర్ ముదిరాజ్
# సంఘం అధ్యక్షుడుగా చిక్కుడు గోపాల్



**తొగుట, జనవరి 11(ప్రజాజ్యోతి):** తొగుట మండలం తుక్కాపూర్ గ్రామ ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షుడిగా చిక్కుడు గోపాల్ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామ ముదిరాజ్ సభ్యుల ఆధ్వర్యంలో గత కార్యవర్గం కాల పరిమితి తీరిపోయిన సందర్భంగా ఆదివారం జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవాలని నిర్ణయించడంతో సభ్యులందరి ఏకాభిప్రాయంతో చిక్కుడు గోపాల్ ను గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గా ఎన్నుకొన్నారు. ఉపాధ్యక్షుడు గా చిక్కుడు ప్రశాంత్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా బర్రెంకల కుమార్ ముదిరాజ్, క్యాషియర్ గా బోయిన్ స్వామి ముదిరాజ్, సలహాదారుగా చిక్కుడు రమేష్ ముదిరాజ్ కార్యవర్గ సభ్యులుగా బోయిని ప్రశాంత్ ముదిరాజ్, చిక్కుడు తిరుపతి ముదిరాజ్, చిక్కుడు రాజు ముదిరాజ్, గొడుగు నరసింహులు ముదిరాజ్, మాస్టి యాదయ్య ముదిరాజ్, చిక్కుడు స్వామి ముదిరాజ్, బర్రెంకల రవి ముదిరాజ్, బర్రెంకల అశోక్ ముదిరాజ్, బర్రెంకల బాలరాజు ముదిరాజ్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షుడు గోపాల్ మాట్లాడుతూ గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గా ఎన్నుకొన్న ముదిరాజ్ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని, ముదిరాజ్ ల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని, సభ్యుల సహకారంతో సంఘాన్ని బలోపేతం చేస్తానని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు తుక్కాపూర్ ముదిరాజ్ కుల సంఘం సభ్యుల తరఫున ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిక్కుడు స్వామి, చిక్కుడు చంద్రం, మాష్టి యాదయ్య, బర్రెంకల స్వామి, ఉల్లెంగల సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ ఆర్ కాలనీ మామిడియాల బహిలింపూర్ గ్రామాలకు
# డెడ్ బాడీ ఫ్రెజర్ అందించిన మాజీ సర్పంచ్ సత్తయ్య చారి



**ములుగు,జనవరి 11 (ప్రజా జ్యోతి)** మానవత్వం పరిమళించిన వేళ మానవసేవే మాధవసేవ అంటూ గ్రామానికి తనవంతు బాధ్యతగా ఆర్ అండ్ ఆర్(మామిడి యాల,బహిలింపూర్, తానేదార్ పల్లి,తాండ) కాలనీకి మామిడాల గ్రామ మాజీ సర్పంచ్ కమ్మరి సత్తయ్య చారి డెడ్ బాడీ ఫ్రీజర్ ను మామిడి యాల,బహిలింపూర్ గ్రామాల సర్పంచ్ లు ఎడ్ల పోచయ్య,మచ్చల కృష్ణకు గ్రామస్తుల సమక్షంలో ఆదివారం మామిడియాల గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద అందజేశారు. ఈ సందర్భంగా సత్తయ్య చారి మాట్లాడుతూ గ్రామాలలో ఆరోగ్య సమస్యలు,అనుకోని సంఘటన వల్ల ఎవరైనా చనిపోతే అంత్యక్రియలు నిర్వహించడానికి ఆలస్యమైన సందర్భంలో అంత్యక్రియల సమయం వరకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న ఆలోచనతో బయట నుండి తీసుకువస్తే సుమారు 6వేల రూపాయలు ఖర్చు పేదవారిపై భారంగా అవుతున్నదని ఆ భారాన్ని తగ్గించాలన్న ఆలోచనతో సత్తయ్య చారి కుమారులైన రవి చారి,అనిల్ చారి లతో ఆలోచన చేసి గ్రామానికి అందివ్వడానికి నిర్ణయం తీసుకున్నట్టు గ్రామంలో దీని అవసరం ఎవరికీ ఉన్న వారు ఉచితంగానే దీనిని ఉపయోగించుకోవచ్చని ఆయన తెలిపారు. మంచి మనసుతో మంచి ఆలోచన చేసి గ్రామానికి సేవ చేస్తున్న సత్తయ్య చారి వారి కుటుంబ సభ్యులను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఉపసర్పంచులు వార్డు మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు

# యువత వదలి క్రీడావైపు వెళ్లాలి

– సిక్స్ కొట్టి మ్యాచ్ ప్రారంభించిన ఎస్ఐ కోటేశ్వరరావు








**నారాయణఖేడ్ జనవరి 11 (ప్రజా జ్యోతి)** సంగారెడ్డి జిల్లా మాయి కోడ్ లో ఫ్రెండ్స్ క్రికెట్ అసోషియేన్ గ్రామ సర్పచ్ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ను ఆదివారం మనూర్ ఎస్ ఐ కోటేశ్వరరావు రెండవ రోజు పోతు గుడ్డం గ్రాండ్ లో తొలి బంతికి సిక్స్ కొట్టి క్రికెట్ అభిమానులకు ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా మనూర్ ఎస్ ఐ కోటేశ్వరరావు మాట్లాడుతూ.. యువత క్రీడాలో రానిచ్చి మంచి పేరు తెచ్చుకోవాలని మనూర్ ఎస్సై కోటేశ్వరరావు అన్నారు ఆదివారం మైకోడ్ లో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. పండుగ సందర్భంగా ఇలాంటి టోర్నమెంట్ నిర్మించడం అభినందనీయం అని పేర్కొన్నారు. చెడు వ్యసనాలు పడకుండా క్రీడ పరంగా ముందుకు రావాలన్నారు. సంక్రాంతి పండగ లో యువతకు ఉత్తేజపరిచేందుకు గ్రామా సర్పంచ్ కరణం కృష్ణ, 40 క్రికెట్ టీం లు పోటీపడే విధంగా ఏర్పాటు చేశారు. మొదటి బహుమతి స్పాన్సర్ సహస్ర బిల్డర్ ఎండి కె శంకర్, రెండొవ బహుమతి కె .శివశంకర్ ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్న నిర్వాహుకులా కోరిక మేరకు వారు స్పందించారు. శనివారం రోజు క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. 10న మాయి కోడ్ లోని క్రికెట్ గ్రౌండ్ లో టాస్ వేసి ఆటను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణ మాట్లాడుతూ.... యువతకు క్రికెట్ చాలా అవసరం, ఎందుకంటే ఇది శారీరక దృఢత్వం (ఓర్పు, సమన్వయం, కండరాల బలం), మానసిక ఎదుగుదల (ఏకాగ్రత, వ్యూహాత్మక ఆలోచన, సమస్య పరిష్కారం), సామాజిక నైపుణ్యాలు (టీమ్‌వర్క్, నాయకత్వం, క్రమశిక్షణ), ఆత్మవిశ్వాసం, ఒత్తిడిని ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచుతుంది, ఆరోగ్యకరమైన జీవనశైలికి పునాది వేస్తుంది అన్నారు. ఇట్టి కార్య క్రమంలో ఫ్రెండ్స్ క్రికెట్ టీం సభ్యులు రాజ్ శేఖర్ , ,ఉమాకాంత్ ,విజయ్ సంగారెడ్డి ,ఉప సర్పంచ్ మల్లన్నా ,మాజీ సర్పంచ్ సుధాకర్ ,చంద్రకాంత్ ,ఈశ్వరప్ప ,వామన్ రావు ,శివకుమార్ ,బి .విజయ్ ,బి నగేష్ ,శివాజీ ,సుభాష్ పలువురు యూవత ,గ్రామా పెద్దలు పాల్గొన్నారు

# మల్లన్న ఆలయంలో భక్తుల జనసంద్రం

– ఆదివారం సందర్భంగా కొమురవెల్లికి తరలివచ్చిన వేలాది భక్తులు









**కొమురవెల్లి, జనవరి 11 (ప్రజా జ్యోతి):-** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆలయం ఆదివారం సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. అమ్మేలు స్వామి. మల్లన్న స్వామి అంటూ భక్తులు చేసిన నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. కొమురవెల్లి మల్లన్న జాతరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కొంతమంది భక్తులు తమ కోరికలు నెరవేర్చిన మల్లన్న స్వామికి ముఖ మండపంలోని గంగరేణు చెట్టు వద్ద చేలకపట్నాలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు. మరోవైపు మల్లన్న స్వామి అక్కగా భావించే విజయాచాల గుట్టపై ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మకు భక్తులు మట్టి పాత్రల్లో నైవేద్యం వండి బోనం అలంకరించుకొని శివశక్తుల సింధులతో అమ్మవారి చెంతకు చేరుకున్నారు. అక్కడ కాల్లు, శాకలు పోసి బోనం నైవేద్యం సమర్పించి తమ కుటుంబాలను చల్లగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. జాతరకు విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ వర్గాలు, పోలీస్ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వాహనాల పార్కింగ్, క్యూలైన్లు, తాగునీరు, వైద్య సదుపాయాలు కల్పించారు. ఆదివారం ఒక్కరోజే సుమారు 30 వేల మంది భక్తులు మల్లన్న స్వామిని దర్శించుకున్నట్లు ఆలయ వర్గాలు వెల్లడించాయి.

## అన్నదమ్ములిద్దరూ లీమ్కా బుక్ అఫ్
# రికార్డ్ సాధించడం అభినందనీయం

– రామకృష్ణ, రఘురాలను విజేతలను సన్మానించిన గజ్వేల్ ఏసీపీ నర్సింలు



**రాయపోల్, జనవరి 11 (ప్రజా జ్యోతి):** కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని చిన్న తనంలోనే అన్నదమ్ములిద్దరూ కరాటే పోటీలో లీమ్కా బుక్ అఫ్ రికార్డ్ సాధించడం ఎంతో గర్వకారణం అని గజ్వేల్ ఏసిపి నర్సింలు అన్నారు. విజేతలు రామకృష్ణ, రఘురాంను ఆదివారం ఘనంగా సన్మానించి లీమ్కా బుక్ అఫ్ రికార్డ్ ప్రశంశ పత్రాన్ని, బంగారు పతకాన్ని ఎసిపి నర్సింలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరాటేలో కఠోర దీక్ష చేశారు కాబట్టే ఇలాంటి విజయం సాదించారన్నారు. రామకృష్ణ, రఘురాం లీమ్కా బుక్ అఫ్ రికార్డ్ లో స్థానం సంపాదించడం అభినందనీయం అన్నారు. 30 నిమిషాల్లో 600కిక్ కొట్టి ప్రపంచం రికార్డ్ ను రామకృష్ణ, రఘురాం సొంతం చేసుకోవడం నేటి బాలలకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. అన్నదమ్ముల విజయం ఆదర్శం అన్నారు. ఈ అరుదైన ఘనత సాధించడం సంతోషం కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విజేతల తండ్రి శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఉన్నారు.

# ప్రజాజ్యోతి క్యాలెండర్ ఆవిష్కరణ

- క్యాలెండర్ ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్ రాము యాదవ్
- ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉన్న ప్రజా జ్యోతి కొనియాడారు
- పజలకు సంక్షేమ పథకాలను దృష్టిలో పెట్టుకొని ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ వస్తున్న ప్రజా జ్యోతి పత్రిక దినపత్రికకు శుభాకాంక్షలు అన్నారు



**మనోహరాబాద్, జనవరి 11 ( ప్రజా జ్యోతి)** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కొండాపూర్ గ్రామ సర్పంచ్ రాము యాదవ్ ఆదివారం, ప్రజా జ్యోతి క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాము యాదవ్ మాట్లాడుతూ ఎన్నో కథనాలు ప్రజల ముందు వస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటున్న ప్రజా జ్యోతి ప్రతి అక్షరం ప్రజల కోసమని ప్రజల కోసం జ్యోతిగా వెలిగేది వెలుతురించేదని గ్రామ సర్పంచ్ తెలిపారు. ప్రతినిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల కోసం శీర్షికలు ప్రచురిస్తూ అన్యాయాలను ఎండగాడుతో ముందుంటున్న ప్రజా జ్యోతి తెలుగు దినపత్రికకు ధన్యవాదాలు కొండాపూర్ గ్రామ సర్పంచ్ రాము యాదవ్ అన్నారు. ప్రజల్లో మెదులుతూ ప్రజల పక్షాన ఉండాలని ప్రజా జ్యోతిని ఎల్లప్పుడూ ఆపేక్షిస్తామని ప్రజా జ్యోతి అంటే మాకు ఒక దిక్సూచి అని కథనాలతో పాటు శీర్షిక ఎన్నో ప్రజల్లోకి తీసుకెళ్తున్న ప్రజా జ్యోతి తెలుగు దినపత్రికకు క్యాలెండర్ ఆవిష్కరించడం నాకు ఎంతో గర్వంగా ఉందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బద్రి మాధవి వెంకటేష్ యాదవ్, గోదా రాధిక మధు యాదవ్, చాకలి సత్యనారాయణ, భాస్కర్ యాదవ్, చింతల బాబు ముదిరాజ్, మన శ్రీకాంత్ యాదవ్, చింతల రేణుక శేఖర్ ముదిరాజ్, కాల్ మీ బాలమని ఆంజనేయులు యాదవ్, ప్రజా జ్యోతి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. వీరితోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఫోటో ఫన్ సంస్థల
# ఆధ్వర్యంలో టేక్మాల్‌లో పతంగుల పోటీలు

**టేక్మాల్ (ప్రజాజ్యోతి) జనవరి11 :** సంక్రాంతి పండుగ పర్వదినం పురస్కారించుకొని మండల కేంద్రమైన టేక్మాల్ పట్టణంలో ఈ నేల 13వ తేదీ ఉదయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఫోటో ఫన్ సంస్థల ఆధ్వర్యంలో పతంగుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఫోటో ఫన్ సంస్థల అధినేత, జిల్లా కాంగ్రెస్ మైనార్టీ కమిటీ చైర్మన్ షేక్ మజ్జార్ తెలిపారు. ఫోటో ఫన్ సంస్థల యాజమాన్యం షేక్ మజ్జార్, షేక్ మక్సూద్ (బాబా) షేక్ ఆసిఫ్ ఆధ్వర్యంలో పతంగుల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పతంగుల పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి ఐదు వేల రూపాయలు, రెండో బహుమతి మూడు వేల రూపాయలు, మూడవ బహుమతి రేండు వేల రూపాయలు నగదు బహుమతి ఉంటుందని అన్నారు. పతంగుల పోటీలను టేక్మాల్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్,ఉప సర్పంచ్ మేకలకాడి శంకరయ్య , పాలక వర్గం సభ్యులు,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మ రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు సుబేదార్ మాన్ కిషన్,ఆకులపల్లి పాపయ్య, భక్తుల కిషోర్ ఆధ్వర్యంలో ఎంపిక జరుగుతుందని తెలిపారు. ఈ పతంగుల పోటీల్లో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని షేక్ మజ్జార్ కోరారు.



## రెడ్డి సంఘం అధ్యక్షుడిగా భూపతి రెడ్డి



**చిన్నకోడూరు,జనవరి11,(ప్రజా జ్యోతి):-** చంద్లాపూర్ గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షుడిగా సూరం భూపతి రెడ్డి గెలుపొందారు. శనివారం జరిగిన ఎన్నికలలో భూపతి రెడ్డి విజయం సాధించడంతో రెడ్డి సంఘ సభ్యులతో పాటు గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంఘ అభివృద్ధి కోసం రెడ్ల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడతానని తెలిపారు. అదేవిధంగా సంఘం ఉపాధ్యక్షుడిగా నకిరెడ్డి భూపతి రెడ్డి, కోశాధికారిగా కాసర్ల దుర్గారెడ్డి నియమితులయ్యారు.

# సిద్దిపేటంటే ఓర్వరెందుకు



**చిన్నకోడూరు,జనవరి11,(ప్రజా జ్యోతి):-ద** అభివృద్ధిలో ముందున్న సిద్దిపేట జిల్లా అంటే ఓర్వలేని గుణమెందుకని సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్ ప్రశ్నించారు. ఆదివారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు పిన్నింటి అబ్బిరెడ్డి, జంగిటి శ్రీనివాస్ లతో కలిసి మాట్లాడారు. అరవై ఏళ్ళ కలను మాజీ సీఎం కేసీఆర్ చొరవతో సాధించుకున్నామన్నారు. నేడు ప్రాంతీయ విభేదాలతో సిద్దిపేట జిల్లాను ముక్కలు చేస్తామంటే చూస్తూ ఊరుకోమని మరో ఉద్యమాన్ని మొదలు పెట్టాల్సి వస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ విబేధాలు ఏర్పరిచి సిద్దిపేట జిల్లాను రద్దు చేయాలని చూడటం పాశవికమైన చర్య అన్నారు. సిద్దిపేట పై కాంగ్రెస్ ఎప్పటికి సవతి తల్లి ప్రేమ చూపిస్తూనే ఉందని, ఏనాడు సిద్దిపేట అభివృద్ధి కొరకు ఆలోచన చేయలేదన్నారు. సిద్దిపేట జిల్లా పై కుట్రలు చేస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. సమావేశంలో ఇట్టబోయిన బాబు తదితరులున్నారు.

## పతంగులు ఎగరవేసే
# ముందు జాగ్రత్తలు వహించాలి



**దౌల్తాబాద్, జనవరి 11: ( ప్రజా జ్యోతి )** పతంగులు ఎగరవేసే ముందు జాగ్రత్త వహించాలని వార్డు సభ్యులు కేసారం నాగరాజు అన్నారు. ఆదివారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు పతంగులు ఎగురవేసే ముందు బిల్డింగుల పైన, కరెంటు వైర్ల పైన,చూసుకొని జాగ్రతగా పతంగులు ఎగురవేయాలని తెలియజేశారు. మాంజా దారం వాడకుండా మంచిగా నాణ్యమైన దారాలను వాడి (కైట్) పతంగులును ఎగురవేయాలి అన్నారు. విద్యార్థులకు వారం రోజులు తల్లిదండ్రులు అందరూ పిల్లలని జాగ్రతగా చూసుకోవాలని , విద్యార్థుల తల్లిదండ్రులకు తగు సూచనలను తెలియజేశారు.



## ప్రజలకు,
# ప్రభుత్వానికి వారధిగా 'ప్రజాజ్యోతి'

– నిష్పక్షపాత వార్తలతో సమస్యల వెలికితీత
– పత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



**నర్సాపూర్/కౌడిపల్లి జనవరి 11 (ప్రజాజ్యోతి)** ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య పత్రికలు వారధిలా పనిచేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కౌడిపల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ క్యాంప్ కార్యాలయం ప్రారంభించిన, అనంతరం 'ప్రజాజ్యోతి' పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజంలో పత్రికల పాత్ర అత్యంత కీలకమని, ముఖ్యంగా 'ప్రజాజ్యోతి' పత్రిక క్షేత్రస్థాయిలో ఉన్న సామాన్యుల సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకువస్తూ, పాలకుల దృష్టికి చేరవేయడంలో ముందుండటం అభినందనీయమని అన్నారు. ప్రజల పక్షాన నిలబడి వార్తా కథనాలను అందిస్తున్న పత్రికా యాజమాన్యానికి, సిబ్బందికి ఆమె శుభాకాంక్షలు తెలిపారు. నిరంతరం ప్రజా సమస్యలపై గళం విప్పుతూ, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి పాఠశాల విద్యార్థి సాయి అర్చన జాతీయస్థాయికి ఎంపిక





సైన్స్ ఫెయిర్ టెక్నాలజీ గైడ్ టీచర్ జి.రవికుమార్ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు



**చౌడాపూర్ మండల్ (ప్రజాజ్యోతి) జనవరి 11 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన బడుగు బలహీన వర్గాల నుంచి వచ్చిన సాయి అర్చన సైన్స్ ఫెయిర్ టెక్నాలజీలో జరిగిన పోటీలో రాష్ట్రస్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఎమర్జింగ్ టెక్నాలజీ అని తీమ్ విభాగంలో" విండ్ అండ్ సోలార్ బేసిడ్ ప్యాడి హార్వెస్టర్ అనే ప్రాజెక్టు జడ్.పి.హెచ్.ఎస్ కొత్తపల్లి పాఠశాలలో చదువుతున్న బి.సాయి అర్చన 9వ సీనియర్ విభాగంలో తృతీయ బహుమతి సాధించి జాతీయ స్థాయికి ఎంపిక కావడం జరిగింది. మొన్న జరిగిన 7,8,9 తేదీలలో రాష్ట్రస్థాయిలో జరిగిన సైన్స్ ఫెయిర్ కామారెడ్డి జిల్లాలో నిర్వహించగా 33 జిల్లాల నుంచి బాల వైజ్ఞానిక్ ప్రదర్శిని సైన్స్ ఫెయిర్కి వచ్చిన 500కి పైగా ప్రాజెక్టులతో పోటీపడి జాతీయస్థాయికి తృతీయ బహుమతిగా అర్హత సాధించింది.

**ప్రాజెక్టు వివరాలు :** విండ్ అన్డ్ సోలార్ బేస్డ్ ప్యాడి హార్వెస్టర్ను చిన్న సన్న కారు పేద రైతులు వరి పంట నాటిన తర్వాత పంటను కోయడానికి పెద్ద పెద్ద హార్వెస్టర్ల యొక్క ఖర్చులు భరించలేక సొంతంగా చేసుకోలేక ఖర్చుల భారాలు ఎక్కువై అప్పులపాలై కుటుంబ భారాన్ని మోయలేక కష్టాలు పాలైన వారి తల్లిదండ్రులను చూసినటువంటి విద్యార్థి తన పాఠశాలలో చదువుతున్నటువంటి భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు జి రవికుమార్ గారితో తన సమస్యను చెప్పుకోగా తన ఆలోచనలకు అనుగుణంగా రవికుమార్ గారి ప్రోత్సాహంతో విద్యార్థి సాయి అర్చన పేద రైతులు ఒకటి రెండు మూడు ఎకరాలు ఉండేటటువంటి రైతులు సులభంగా తమ పొలం నుంచి వరి పంటను కలెక్ట్ చేసుకునేటటువంటి యంత్రాన్ని రూపొందించడం జరిగింది. ఈ యంత్రం కేవలం వరి పంట నుండి వడ్లను మాత్రమే వేరు చేస్తుంది. అంతేకాక ఇది స్వయం చాలకంగా అంటే సోలార్ ఎనర్జీ మరియు విండ్ ఎనర్జీతో పని చేస్తుంది. తద్వారా రైతులు తమ పంటను సులభంగా ఎన్నిసార్లు అయినా ఎప్పుడైనా కరెంటుతో పని లేకుండా పెట్రోల్, డీజిల్ తో పని లేకుండా తమ పంటచేళ్ళ నుండి వరిని సులభంగా హార్వెస్ట్ చేసుకోవచ్చు. అదే విధంగా పెద్దపెద్ద యంత్రాలు వెళ్లలేని పొలాలకు కూడా సులభంగా చేరుకుని తక్కువ స్పేస్ ఆక్రమించేటట్లు మరియు తేలికగా ఉండేటట్లు చిన్నపిల్లలు కూడా దీనిని నడపగలిగేటట్లు రూపొందించడం జరిగింది. అంతేకాక ఈ యంత్రము సైకిల్ కు గాని బైక్ కు గాని ట్రాలీ బండిలా కట్టుకొని పొలానికి కానీ, మార్కెట్ యార్డు కానీ రైస్ మిల్లుకు గాని సులభంగా తీసుకొని వెళ్లేటట్లు రూపొందించడం జరిగింది. అంతేకాక ఈ యంత్రము మల్టీపర్పస్‌గా వ్యవసాయ పనుల్లో ఉపయోగించేటట్లు రూపొందించడం జరిగింది. దీని ద్వారా వ్యవసాధారులకు భారీగా ఖర్చులు తగ్గించి ఆర్థిక సుస్థిరతను పెంచి ఆత్మహత్యలను నివారించడమే తన ధ్యేయమని విద్యార్థి చెబుతుంది. గైడ్ టీచర్ జి రవికుమార్ గారు విద్యార్థి యొక్క మంచి ఆశయాన్ని అర్థం చేసుకొని తన ఆలోచనలకు అనుగుణంగా యంత్రాన్ని రూపొందించడంలో సఫలీకృతుడై జాతీయ స్థాయికి తీసుకొని వెళ్లడం జరిగింది. ఈ ప్రాజెక్టుకు జాతీయ స్థాయికి మరికొన్ని రైతులకు ఉపయోగపడే విధంగా యంత్రంలో మరికొన్ని మార్పులు చేసి చేసి ప్రదర్శిస్తానని చెప్తుంది.పాఠశాల ఉపాధ్యాయులు ఈ కోటి రెడ్డి గారు మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థి బి.సాయి అర్చనను మరయు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు జి రవికుమార్ గార్లను అభినందించడం జరిగింది. కొత్తపల్లి గ్రామస్తులు తమ విద్యార్థి సాధించిన ఘనతను మరియు ఉపాధ్యాయుడు రవికుమార్ ను అభినందించడం జరిగింది.

# జినుగుర్తి గేటు సమీపంలో ఓబన్న 219వ జయంతి వేడుకలు

ఆదర్శనీయుడు వడ్డే ఓబన్న





**తాండూరు జనవరి 11 ప్రజా జ్యోతి :** స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న 219వ జయంతి వేడుకలు వడ్డెర సంఘం సీనియర్ నాయకుడు పి.రాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని పలువురు వడ్డెర సంఘానికి చెందిన ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం పలువురు సర్పంచులు, మాజీ సర్పంచులు, సంఘ పెద్దలు మాట్లాడుతూ దేశ స్వతంత్రానికి పూర్వమే ఓబన్న చేసిన ఉద్యమం నేటికీ ఆదర్శనీయంగా నిలుస్తుందన్నారు. అత్యంత వెనుకబడిన వర్గాల కోసం ఆయన చేసిన త్యాగం మరువలేనిదన్నారు. నాటి దొరలను ఎదిరించి పోరాడిన మహనీయుడు ఓపన్న అని కొనియాడారు. రానున్న రోజులలో ఓబన్న జయంతి వేడుకలు అన్ని గ్రామాలలో జరిగేటట్లు కార్యచరణ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు అల్లాపూర్ సర్పంచ్ వడ్డే చెన్నప్ప, మల్కాపూర్ సర్పంచ్ సిరిగిరిపేట పండరి, బషీరాబాద్ మండలం కొర్వి చెడ్ గని సర్పంచ్ వడ్డే శ్రీనివాస్, అంతారం మాజీ సర్పంచ్ వడ్డే రాములు,ఉప సర్పంచ్ వడ్డె రవి, ఉల్లప్ప, వెంకటయ్య, కృష్ణ,మల్లేశం, బస్వరాజ్ తదితరులు ఉన్నారు.

# ప్రజా జ్యోతి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు జనవరి 11 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి 2026 ప్రజాజ్యోతి దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాజ్యోతి దినపత్రిక అంచెలంచెలుగా ఎదుగుతూ నిష్పక్షపాతంగా వార్తలను సేకరించడమే కాకుండా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఎప్పటికప్పుడు కథనాలు రాయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిపి మాజీ వైస్ చైర్మన్ రవి గౌడ్, జిల్లా గ్రంథలయ సంస్థ మాజీ చైర్మన్ మురళీకృష్ణ గౌడ్, తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగప్ప, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొట్టు నర్సింలు, మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకుడు ఇందూరు ప్రకాశం,కొమ్ము గోపాల్ రెడ్డి, యువ నాయకులు బంటు వేణు,జగదీష్ తదితరులు ఉన్నారు.

# ఏ ఎన్నికలు వచ్చిన కాంగ్రెస్ పార్టీదే విజయం - ఎమ్మెల్యే



**యాలాల్ జనవరి 11 ప్రజా జ్యోతి :** కోకట్ గ్రామ మాజీ సర్పంచ్ విజయ లక్ష్మీవెంకటప్ప వారి అనుచరులు దాదాపు 100 మంది తాండూరు ఎమ్మెల్యే బీఎంఆర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కోకట్ గ్రామం నాకు పెద్ద మెజారిటీ ఇచ్చింది.

నాకు చూపించిన ప్రేమ నేను ఎప్పటికీ మరువలేను.ఏ ఎన్నికలు వచ్చిన కోకట్ లో కాంగ్రెస్ పార్టీ గెలవాలి.గ్రామంలో నీటి సమస్య లేకుండా చేస్తా.గ్రామంలో నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం.కొకట్ బ్రిడ్జి మంజూరు చేయించి,సీఎం రేవంత్ రెడ్డితో శంకుస్థాపన చేయిస్తా. సంగెంకుర్దు దేవాలయం వరకు రోడ్డు శివరాత్రి నాటికి పూర్తవుతుంది.గ్రామంలో పాత, కొత్త అని తేడా లేకుండా అందరూ కలిసి పని చేయండి. పార్టీలో చేరిన వారికి శుభాకాంక్షలు, అభినందనలు.ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటీ చేర్మెన్ బాల్ రెడ్డి యాలాల మాజీ సోసైటీ చేర్మెన్ సురేందర్ రెడ్డి,డిసిసిబి వైస్ రవి గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి,హన్మంత్ ముదిరాజ్, అక్బర్ బాబా,మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి,వివిధ గ్రామ సర్పంచ్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అందుబాటులోకి తారు రోడ్డు

- సిరిగిరి పేట్, సంకి రెడ్డిపల్లి గ్రామాలకు లింకు రోడ్డు
- రూ 1కోటి 25 లక్షల నిధులతో నిర్మాణం
- రోడ్డును పరిశీలించిన పంచాయతీరాజ్ ఏఈ నందిని రెడ్డి



**తాండూరు జనవరి 11 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం సిరిగిరి పేట్,సంకి రెడ్డి పల్లి రెండు గ్రామాలను కలిపే నూతన లింకు రోడ్డు నిర్మాణం పనులను తాండూర్ పంచాయతీరాజ్ శాఖ ఏఈ నందిని రెడ్డి పరిశీలించారు. ఆదివారం రోజు నిర్మాణం పనులు జరుగుతున్న క్రమంలో తారు రోడ్డును నాణ్యతతో ఉండే విదంగా నిర్మాణం పను లు చేపట్టాలని సంబంధిత కాంట్రాక్టర్ కు సూచించారు. ఇప్పటికే సగం రోడ్డు పనులు పూర్తి కావడంతో స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల నుంచి ఈ రోడ్డు మార్గంలో వెళ్లే వాహన దారులకు తక్కువ సమయంలోనే చేరుకునే అవకాశం ఉందన్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రత్యేక చొరవతో గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతంగా సగ్గుతునేని పలువురు చెప్తున్నారు. ఈ బీటి రోడ్డుకు సుమారు రూ 1కోటి 25 లక్షల నిధులు మంజురవడం జరిగిందని ఏఈ తెలిపారు.

# దుర్గం చెరువు గ్రామంలో చిన్నారులకు గాలిపటాల పంపిణీ







**మోమిన్ పేట జనవరి 11 (ప్రజా జ్యోతి) :** మోమిన్ పేట మండల పరిధిలోని దుర్గం చెరువు. వెల్చాల్. గ్రామాంలొ హైదరాబాద్ నుంచి వచ్చిన కిషోర్ గుప్తావారి చిన్నారులతో కలిసి దుర్గం చెరువు గ్రామ సర్పంచ్ లావణ్య మోహన్ ఆధ్వర్యంలో చిన్నారులకు గాలిపటాలను పంపిణీ చేసి వారి ముఖాల్లో ఆనందం నింపారు. పండుగ వాతావరణాన్ని తలపించేలా జరిగిన ఈ కార్యక్రమం గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా గ్రామంలోని చిన్నారులు ఉత్సాహంగా గాలిపటాలు ఎగరేస్తూ హర్షం వ్యక్తం చేశారు. కొందరు పిల్లలు తొలిసారిగా గాలిపటాలు అందుకోవడంతో మరింత సంతోషం వ్యక్తం చేయడం అందరినీ ఆకట్టుకుంది. గ్రామ వీధులు పిల్లల ఆనంద కేరింతలతో మారుమోగాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారులకు చిన్న చిన్న ఆనందాలు అందించడం ద్వారా వారి మనసుల్లో మధుర జ్ఞాపకాలు మిగిలిపోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. పిల్లల చిరునవ్వులే తమకు నిజమైన బహుమతిగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్చల్ గ్రామానికి చెందిన ప్రతాప్ రెడ్డి, దుర్గం చెరువు గ్రామా సర్పంచ్ లావణ్య మోహన్ సిహెచ్ కృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ జనార్ధన్, పల్లె నర్సింలు. ఎర్ర.వెంకటేశం, గ్రామ పెద్దలుతదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

– ఎమ్మెల్యే శ్రీగణేష్

– సిఎంఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్





**బోయిన్ పల్లి, జనవరి 11 (ప్రజా జ్యోతి) :** పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ స్పష్టం చేశారు. నియోజకవర్గ పరిధిలోని 14 కుటుంబాలకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆదివారం పికెట్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద, నిరుపేద కుటుంబాలు వైద్య ఖర్చుల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వారిని ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకం ద్వారా ఇప్పటికే అనేక మంది పేదలు వైద్య సహాయం పొందుతూ లబ్ధి చెందుతున్నారని తెలిపారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. వైద్య సహాయం అవసరమైన ఎవరైనా తమను నేరుగా సంప్రదించవచ్చని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవంగ బంగారమ్మ జాతర ఉత్సవాలు

– ప్రత్యేక పూజలు నైవేద్యాలు సమర్పించిన గ్రామ ప్రజలు

– అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి






**తాండూరు జనవరి 11 ప్రజా జ్యోతి :** తాండూరు మండలం సిరిగిరిపేట గ్రామ శివారులో వెలసిన బంగారమ్మ జాతర ఉత్సవాలు గ్రామ సర్పంచ్ పరశురాం , గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామంలోని మహిళా భక్తులు అమ్మవారికి బోనాలతో నైవేద్యాలు సమర్పించి వారి వారి మొక్కలు తీర్చుకోవడానికి ఊరేగింపుగా బయల్దేరారు. అమ్మవారి దర్శించుకున్న భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ పెద్దలు వెంకటయ్య, అమ్రేష్, వెంకటయ్య, శివయ్య, తుప్పుడు శేఖర్, మాజీ ఎంపీటీసీ సుశీల వెంకటేష్ లు ఎమ్మెల్యే ను శాలువ తో సన్మానించారు.ఈ కార్యక్రమంలో తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, ఉమ్మడి రంగా రెడ్డి జిల్లా డిసిసిబి మాజీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జె నాగప్ప,సిరిగిరి పేట్ ఉప సర్పంచ్ పప్పి, గ్రామ పెద్దలు యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూకట్ పల్లిలో రోడ్ల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

– రూ.60.5 లక్షల వ్యయంతో రోడ్డు పనులకు అంచనాలు...త్వరలో పనులు ప్రారంభం




**కూకట్ పల్లి, జనవరి 11 (ప్రజా జ్యోతి) :** టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన పర్యటనలో భాగంగా ఎన్ఆర్ ఎస్ఏ కాలనీ, డైమండ్ హిల్స్, సీబీసీఐడి కాలనీలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల వాసులు తమ ప్రాంతాల్లో రోడ్ల దుస్థితిని బండి రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. కాలనీ ప్రజల అభ్యర్థన మేరకు, రోడ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా బండి రమేష్ వెంటనే చర్యలు తీసుకొని ఇంజనీరింగ్ అధికారుల ద్వారా రోడ్ల పనుల కోసం వర్క్ ఎస్టిమేషన్లు వేయించడం జరిందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శివ చౌదరి అన్నారు.

**అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి :** సీబీసీఐడి కాలనీ రోడ్డు పనులకు రూ. 25 లక్షలు, ఎన్ ఆర్ ఎస్ ఏ కాలనీ, డైమండ్ హిల్స్ రోడ్డు పనులకు రూ. 35.5 లక్షలు, ఇంజనీరింగ్ అధికారులు త్వరలో టెండర్లు పిలిచి, రోడ్డు పనులు ప్రారంభిస్తారని తెలిపారు. ఇదివరకే గోపాల్ నగర్‌లో రూ. 80 లక్షల వ్యయంతో రోడ్డు పనులు ప్రారంభం కాగా, డైమండ్ హిల్స్ ప్రాంతంలో ఐమాక్స్ లైట్లు, వీధి దీపాల ఏర్పాటు విషయం అందరికీ తెలిసిందేనని అన్నారు. ఈ అభివృద్ధి పనులన్నీ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని చేపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకుఇది నిదర్శనం అని అన్నారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి ప్రజల తరఫున బండి రమేష్ కు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శివ చౌదరి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రతి ఒక్కరూ మూడు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలి

– తెల్ల హరికృష్ణ, దాసరి రాహుల్ ప్రదీప్ మిత్రమండలి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిఖరం



**కూకట్ పల్లి, జనవరి 11 (ప్రజా జ్యోతి) :** యాంత్రిక జీవితానికి అలవాటు పడిన ప్రతి ఒక్కరు మూడు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెల్ల హరికృష్ణ, దాసరి రాహుల్ ప్రదీప్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వడ్డేపల్లి ఎన్ క్లేవ్ లో ఆర్.ఎన్.సి హాస్పిటల్ డాక్టర్ రమేష్ సౌజన్యంతో తెల్ల హరికృష్ణ, దాసరి రాహుల్ ప్రదీప్ మిత్ర మండలి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వడ్డేపల్లి ఎన్ క్లేవ్ కార్యదర్శి డాక్టర్ సంతోష్ కుమార్, పీఎస్ఆర్కే భగవాన్, కిషోర్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెల్ల హరికృష్ణ, రాహుల్ ప్రదీప్ మాట్లాడుతూ రోజువారి జీవనశైలిలో ప్రజలు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని, దీనిని నివారించేందుకు తమ వంతు కృషిగా తెల్ల హరికృష్ణ, దాసరి రాహుల్ ప్రదీప్ మిత్ర మండలి గత ఆరు నెలలుగా హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ, వివేకానంద నగర్ కాలనీ డివిజన్ లో పలుచోట్ల బ్లడ్ డొనేషన్ క్యాంప్, హై టెస్టింగ్ క్యాంప్, హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇది ఐదవ క్యాంప్ నిర్వహిస్తున్న వైద్య శిబిరమని పేర్కొన్నారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్,




థైరాయిడ్, జీఆర్‌బీఎస్, సీబీపీ, ఈసీజీ పరీక్షలతో పాటు డాక్టర్ కన్సల్టేషన్, ఉచిత మందులు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 80 మందికి పైగా కాలనీవాసులు పాల్గొని వైద్య సేవలను ఉపయోగించుకున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న హాస్పిటల్స్ సిబ్బందికి డాక్టర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# తెల్లదొరల గుండెల్లో వణుకు పుట్టించిన ధీరుడు వడ్డే ఓబన్న

– మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్




**కూకట్ పల్లి, జనవరి 11 (ప్రజా జ్యోతి) :** స్వాతంత్ర పోరాట సమయంలో తెల్లదొరలను గడగడలాడించి వారి గుండెల్లో వణుకు పుట్టించిన ధీరుడు వడ్డెరల ముద్దుబిడ్డ వడ్డే ఓబన్న అని మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ అన్నారు. ఆదివారం కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ జనతా నగర్ లో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మూసాపేట్, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, ప్రభాకర్ గౌడ్, సీనియర్ నాయకులు జిల్లా గోపాల్, సంఘం ప్రతినిధులు నర్సింహా, బందప్ప, మైసయ్య, సత్తయ్య, సాయిలు, రాజు, నాగేష్, ఇనుగంటి రాజు, గోపాల్, శివరాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు విజయవంతం

మేడిపల్లి జనవరి 11 (ప్రజా జ్యోతి)
మేడిపల్లి మండల కేంద్రంలోని పిఎన్ఆర్ గార్డెన్లో ఉమ్మడి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. రెండు మండలాల ఆడపడుచులు పాల్గొన్నారు. పాల్గొన్న ఆడపడుచులు అందరికీ కన్సోలేషన్ బహుమతులు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అందించారు. ప్రత్యేక బహుమతులుగా మొదటి బహుమతి ఆషాడపు స్రవంతి, రెండవ బహుమతి గుండేటి రవళి, మూడవ బహుమతి జుంబర్తి ప్రసన్న విజేతలను భీమారం ఎంపీడీవో నీరజ విజేతలుగా నిర్ణయించారు.మేడిపల్లి ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి దంపతులు విజేతలకు బహుమతులు అందజేశారు.





ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యుడు మకర రాశిలోకి సంక్రమించడంతో మకర సంక్రాంతిగా కొత్త వెలుగులతో సంక్రాంతి పండగను జరుపు కుంటాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెసిడెంట్ ఏదులాపురం దయాకర్, గౌరవ అధ్యక్షులు చింతకింది లక్ష్మీపతి, ప్రెస్ క్లబ్ సభ్యులు, గ్రామ సర్పంచ్ మకిలి దాసు, ముఖ్య అతిథులు ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి దంపతులు, భీమారం మండల ఎంపీడీవో నీరజ, ఉమ్మడి కాంగ్రెస్ పార్టీల మండల అధ్యక్షులు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుగ్గిళ్ళ రమేష్, సర్పంచులు సట్టా భూమేష్, పెటైరి రోజా నాగరాజు, యాగండ్ల సంజన శ్రీనివాస్ గౌడ్, వేముల లింబాద్రి, ఉప సర్పంచ్ అర్జున్, చారి బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి నాయకులు పొన్నం నరేష్ జన్మదిన వేడుకలు.

ఎండపల్లి జనవరి 11, (ప్రజా జ్యోతి)



మండలంలోని గుల్లకోట గ్రామానికి చెందిన బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ,సీనియర్ నాయకులు పొన్నం నరేష్ గౌడ్ జన్మదిన వేడుకలను గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అభిమానులు వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అభిమానులు సన్నిహితులు పాల్గొన్నారు

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి

కరీంనగర్ బ్యూరో, జనవరి 11( ప్రజాజ్యోతి)
స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో ఘనంగా జరిగాయి. కరీంనగర్ ఆర్డీఓ మహేశ్వర్ ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ వడ్డే ఓబన్న బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర పోరాటంలో సాయుధ పోరాటం చేశారని అన్నారు. ఆంగ్లేయ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిలిచిన యోధుల్లో ప్రముఖ వ్యక్తి అని అన్నారు. వడ్డే ఓబన్న కేవలం వడ్డెర కులానికి కాకుండా భారతదేశ ప్రజలందరి బానిస సంకెళ్ళ నుండి విముక్తి కోసం తెగించి పోరాడిన యోధుడు అన్నారు. అంతటి మహోన్నత వ్యక్తిని స్మరించుకుంటూ జయంతిని అధికారికంగా నిర్వహించడం మంచి



విషయమన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ అభివృద్ధి శాఖ అధికారి ఎం.అనిల్ ప్రకాష్ జిల్లా వడ్డెర సంఘం ప్రతినిధులు బి. సమ్మయ్య, సిహెచ్ రాజ్ కుమార్, సిహెచ్ పద్మ, ఓ రమేష్, ఎస్. ఉప్పలయ్య పాల్గొన్నారు.

## సన్‌రైజ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

కరీంనగర్ టౌన్ జనవరి 11( ప్రజా జ్యోతి)
18 వ డివిజన్ , కోతపల్లి శివాలయం ప్రాంగణంలో ఆదివారం సన్ రైజ్ హాస్పిటల్ వారి ఉచిత ఆరోగ్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ ఆరోగ్య శిబిరంలో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. అనుభవజ్ఞులైన వైద్యులు ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సూచనలు అందించడంతో పాటు ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశారు. ఈ సేవలకు గ్రామస్తులు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎండీ జమీల్ ుద్దీన్, రుద్ర రాజు, గున్నాల రమేష్, గందు రాంబాబు, వాడే వెంకట్రెడ్డి, సిరిపురం శ్రీనాథ్, గాజుల విద్యాధ, కోత శివరామ్



తదితర ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యమే తమ



ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.

## కోరుట్ల 19వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం కోరుతూ మహమ్మద్ అమెర్ దరఖాస్తు

- కుటుంబ రాజకీయ నేపథ్యాన్ని వివరించిన అమెర్
- పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర
- కోరుట్లలో 19 వ వార్డ్ కాంగ్రెస్ టికెట్ రేసులో అమెర్
- ప్రజాసేవే ధ్యేయంగా అమెర్
- కాంగ్రెస్ టికెట్ కోసం రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కు దరఖాస్తు అందజేత
- అమెర్ ఆశలు పార్టీ నిర్ణయంపై ఎదురుచూపు

కోరుట్ల, జనవరి 11 ప్రజాజ్యోతి
కోరుట్ల పట్టణంలో 19 వ వార్డు నుంచి కాంగ్రెస్



పార్టీ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కోరుతూ బిలాల్‌పురాకు చెందిన మహమ్మద్ అమెర్ రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావుకు దరఖాస్తు ఫారం సమర్పించారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ తరఫున రానున్న



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆశావహుల నుంచి వినతులు స్వీకరిస్తున్న సందర్భంగా ఆయన జువ్వాడి కృష్ణారావును కలుసుకుని తన అభ్యర్థిత్వంపై విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మహమ్మద్ అమెర్ తన కుటుంబ రాజకీయ నేపథ్యాన్ని వివరించారు. తన తండ్రి అన్వర్ గత 15 సంవత్సరాలుగా కోరుట్ల పట్టణంలోని 21వ వార్డు కౌన్సిలర్‌గా సేవలందిస్తూ ప్రజల్లో విశేషమైన గుర్తింపు సంపాదించుకున్నారని పేర్కొన్నారు. ప్రజాసేవే లక్ష్యంగా తమ కుటుంబం ఎప్పటికీ కాంగ్రెస్ పార్టీకి అంకితంగా పనిచేస్తోందని తెలిపారు.తాను కూడా గతంలో కాంగ్రెస్



పార్టీ నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న అనుభవం ఉందని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో తన వంతు పాత్ర పోషించానని అమెర్ తెలిపారు. 19వ వార్డులో ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఉండటంతో పాటు, స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన ఉందని చెప్పారు.తనకు అవకాశం కల్పిస్తే కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, వార్డులో మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో పని చేస్తానని అన్నారు. పార్టీ అధిష్టానం తన అభ్యర్థిత్వాన్ని సానుకూలంగా పరిశీలించి అవకాశం కల్పిస్తుందనే ఆశాభావాన్ని మహమ్మద్ అమెర్ వ్యక్తం చేశారు.

## చిలుకవాగుకు కొత్త ఊపిరి

* ఏళ్ల నాటి సమస్యపై తొలి అడుగు
* గ్రామస్తుల్లో పెరిగిన ఆశలు
* పల్లె అభివృద్ధికి సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి గట్టి ఆరంభం



కొడిమ్యాల,జనవరి 11,(ప్రజాజ్యోతి):
ఏళ్ల తరబడి నిర్లక్ష్యానికి గురై వర్షాకాలం వచ్చిందంటే కొడిమ్యాల మండల కేంద్ర ప్రజలను భయపెట్టిన చిలుకవాగు సమస్యకు పరిష్కార



దిశగా కీలక అడుగు పడింది. సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన వెంటనే వాగు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి,పాలక వర్గం ఉద్దేశాన్ని స్పష్టంగా చాటారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని చిలుక వాగు కొన్ని సంవత్సరాలుగా మురికితో నిండిపోయి, దుర్వాసనతో ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తోంది. వర్షాకాలంలో వరదనీరు ప్రవహించి, మిగతా కాలంలో మురుగు కాలువగా మారిన ఈ వాగు, స్థానిక ఆరోగ్యానికి ముప్పుగా మారింది. ఈ పరిస్థితిని మార్చేందుకు గ్రామ సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి నడుం బిగించారు.గ్రామస్తుల సహకారంతో చిలుక వాగు శుభ్రత కార్యక్రమాన్ని ప్రారంభించాడు.వాగులో పేరుకుపోయిన చెత్తను తొలగిస్తూ,పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు శ్రమదానం నిర్వహిస్తున్నారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కూడా ఈ సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించారు. వాగు అభివృద్ధికి నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. వాగు పరిసరాల్లో వాకింగ్ ట్రాక్, లైటింగ్, పచ్చదనం వంటి



సౌకర్యాలు కల్పించాలన్న దిశగా మార్పు చేపట్టనున్నట్లు తెలిపారు. నూతన పాలకవర్గం బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజుల్లోనే కీలక సమస్యపై దృష్టి సారించడాన్ని గ్రామస్తులు అభినందించారు.చిలుకవాగు పనులు పల్లె రూపురేఖలను మార్చే దిశగా ముందడుగుగా నిలుస్తాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఉప సర్పంచ్ గుర్రం నర్సయ్య గౌడ్,వార్డు సభ్యులు రమేష్,నాయకులు లింగాల అజయ్, సాయి,రంజిత్,శేఖర్,సన్నీ తదితరులు ఉన్నారు. చిలుకవాగు గ్రామానికి జీవనాధారం చిలుక వాగు మన గ్రామానికి జీవనాధారం.దీన్ని శుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత.ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నామని తెలిపారు.

–గడ్డం జీవన్ రెడ్డి సర్పంచ్ కొడిమ్యాల

## షాహిన్ అకాడమీ ఆధ్వర్యంలో స్మార్ట్ స్కాలర్‌షిప్ టెస్ట్–2025

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి, (ప్రజా జ్యోతి), జనవరి 11:
షాహిన్ అకాడమీ కరీంనగర్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం స్మార్ట్ స్కాలర్‌షిప్ టెస్ట్–2025ను విజయవంతంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎన్ఎస్ భవన్లో నిర్వహించిన ఈ పరీక్షలో పెద్దపల్లి పట్టణంతో పాటు కమాన్‌పూర్ తదితర ప్రాంతాల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.
ఈ స్కాలర్‌షిప్ టెస్ట్‌లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు షాహిన్ అకాడమీలో 100 శాతం ఉచిత విద్యను స్కాలర్‌షిప్ రూపంలో అందించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. దాదాపు 100 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరై ఫేజ్–2 పరీక్షల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించారని తెలిపారు.
ఫలితాలే అకాడమీ స్థాయికి నిదర్శనం
ఈ సందర్భంగా షాహిన్ అకాడమీ కరీంనగర్ పీఆర్వో రఫీ మాట్లాడుతూ, ఈ సంవత్సరం అకాడమీ విద్యార్థులు ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 468 మార్కులు, బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను 437 మార్కులు సాధించారని తెలిపారు.
అంతేకాకుండా ఏడుగురు విద్యార్థులు MBBS సీట్లు సాధించడం అకాడమీ బోధనా నాణ్యతకు



నిదర్శనమన్నారు.
అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, ఫలితాలపై దృష్టి సారించిన బోధనా విధానం, క్రమశిక్షణతో కూడిన విద్యా వాతావరణం వల్లే ఈ స్థాయి ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.
సహకరించిన వారికి కృతజ్ఞతలు
ఈ స్కాలర్‌షిప్ పరీక్షను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన శ్రేయోభిలాషులు, వాలంటీర్లు, స్థానిక మద్దతుదారులందరికీ షాహిన్ అకాడమీ యాజమాన్యం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసిందని రఫీ తెలిపారు.

## మన్నెంపల్లి లో ఉచిత వైద్య శిబిరం


తిమ్మాపూర్ జనవరి 11( ప్రజాజ్యోతి )
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లిలో ధ్రువ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్ హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. సంస్థ ఎండి డాక్టర్ శ్రీకర్ ఆధ్వర్యంలో తమ సిబ్బందితో 250 మందికి ఉచిత పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. నిరు పేదలకు వైద్య శిబిరం ఓ వరం లాంటిదని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పొన్నం సునిత అనిల్ గౌడ్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బూడిద కిషన్,వార్డు సభ్యులు బుజ్జ శ్రీనివాస్, సుదగొని పర్షరాములు, దరిపల్లి రమ్యశ్రీ, దుర్గం హైమావతి, పోతుగంటి రమేష్,నాంపల్లి శంకరయ్య ,నార్ల అశోక్, గుర్రం



జగదీష్,కమ్మం సుధాకర్, బౌతు గంగాధర్,సుదగోని సది,ధరిపెల్లి వేణు, బినపెల్లి సంపత్,తదితరులు ఉన్నారు.

## రేణికుంట సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా ఒడ్డె ఓబన్న 219 జయంతి

తిమ్మాపూర్ జనవరి 11( ప్రజాజ్యోతి )
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో స్వాతంత్ర సమరయోధుడు, ఒడ్డె ఓబన్న 219 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి,మిఠాయి పంపిణీ చేసిన సర్పంచ్ ఎలుక అంజనేయులు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బ్రిటీష్ వారి నిరంకుశత్వాన్ని ఎదిరించిన స్వాతంత్ర సమరయోధుడు,అక్రమ పన్ను వసూళ్లపై తిరుగుబాటు చేసిన ధీశాలి శ్రీ ఒడ్డె ఓబన్న ,రాయి కొట్టే చేతులే అయిన,దేశ నిర్మాణానికి బలమైన పునాది వేసరాని, ఒడ్డె కులానికి గర్వకారణమైన మహానుభావుడు ఒడ్డె ఓబన్న జ్ఞాపకాలను స్మరించుకోని ఒడ్డె ఓబన్న ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ,ఆయన చూపిన శ్రమ మార్గంలో నడవాలని కోరారు కార్యక్రమంలోసర్పంచ్ ఎలుకఅంజనేయులు,తాజా మాజీ వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, ఉపసర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి,వార్డు సభ్యులు,తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, పోతుగంటి అనిల్ ,బోయిని సంగీత సతీష్,తమ్మనవేణి స్వప్న రాములు,గోనెలస్వప్న సది, కుంభం లక్ష్మీ అశోక్ భవాండ్ల ప్రవీణ్, బోయిని లావణ్య సతీష్, కొరి వంశీ, కనపర్తి వెంకటవ్వ చంద్రశేఖర్, బోయిని శంకరయ్య,వడ్డెర సంఘం గ్రామ అధ్యక్షులు పల్లపు ఎలయ్య, సంఘ సభ్యులు బోదాసు తిరుపతి ,ప్రవీణ్, శ్రీనివాస్, రవి,లింగయ్య,పల్లపు కొమురయ్య,కుంచం కుమార్, శివరాత్రి నర్సింగ్,రాజు,తిరుపతి ప్రశాంత్,చెందు దున్నపోతుల సమ్మయ్య, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు



## దుమ్ము లేపుతున్న మొరం మాఫియా

- యథేచ్ఛగా మొరం తరలింపు
- ఆదివారం అక్రమార్కులకు పండుగలా మొరం దందా

కథలాపూర్, జనవరి 11(ప్రజాజ్యోతి):
గ్రామీణ ప్రాంతాల్లో మొరం మాఫియా ఆగడాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి. అనుమతులు లేకుండా విలువైన మొరం తవ్వి, అక్రమంగా తరలిస్తూ కోట్లాది రూపాయల వ్యాపారం సాగిస్తున్నారు. ఆదివారం దుంపేట శివారు ప్రాంతంలో వరద కాలువ నుండి మొరం తవ్వకాలు జరిపి, ట్రాక్టర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిస్తు



న్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ తవ్వకాల వల్ల వ్యవసాయ భూములు నాశనం అవుతుండటంతో పాటు, పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతోంది. చెరువులు, వాగులు, ప్రభుత్వ భూములు కూడా మట్టి మాఫియా బారిన పడుతున్నాయి. స్థానికులు ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపించడంతోనే మొరం మాఫియా ఆగడాలు కొనసాగుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కొందరు అధికారుల మౌన సమ్మతి వల్లే అక్రమ వ్యాపారం నిర్భంధం లేకుండా సాగుతోందన్న ఆరోపణలు ఉన్నాయి. మొరం మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమ తవ్వకాల్లో పాల్గొన్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి, ప్రత్యేక నిఘా పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## సెయింట్ జార్జ్ పాఠశాల విద్యార్థుల 'వండర్ లా' పర్యటన

కరీంనగర్ టౌన్, జనవరి 11( ప్రజాజ్యోతి)
కరీంనగర్ నగరంలోని సెయింట్ జార్జ్ పాఠశాల 10వ తరగతి విద్యార్థులు విహార యాత్రలో భాగంగా హైదరాబాద్‌లోని వండర్ లా వినోద కేంద్రాన్ని సందర్శించారు. నిత్యం పాఠ్యాంశాలు, పరీక్షలతో బిజీగా ఉండే విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని కలిగించేందుకు పాఠశాల యాజమాన్యం ఈ విహార యాత్రను ఏర్పాటు చేసింది.ఆదివారం ఉదయం పాఠశాల నుండి బయలుదేరిన విద్యార్థులు, వండర్ లాలో రోజంతా అత్యంత ఉత్సాహంగా గడిపారు. అక్కడ ఉన్న వివిధ రకాల అడ్వెంచర్ రైడ్స్, వాటర్ రైడ్స్, మ్యూజికల్ ఫౌంటైన్ వంటి వినోద కార్యక్రమాల్లో పాల్గొని కేరింతలు కొట్టారు. పరీక్షల



ఒత్తిడి నుండి ఉపశమనం పొందేందుకు ఈ పర్యటన తమకు ఎంతో ఉపయోగపడిందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల సమగ్ర వికాసానికి చదువుతో పాటు వినోదం, విహార యాత్రలు కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థుల్లోని సృజనాత్మకతను పెంపొందించడానికి, వారిని ఒత్తిడి నుంచి దూరం చేయడానికి ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంఖుస్థాపన చేసిన సుడా చైర్మన్

కరీంనగర్ టౌన్, జనవరి 11 (ప్రజాజ్యోతి)
26 వ డివిజన్ ఆదర్శనగర్ లో 20 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇరుకు రోడ్లు ఉన్న చోట్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్నామని దీని వల్ల రోడ్లు ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటాయని అన్నారు.చాలా ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతిని ఉందని ఒక్కొక్కటి గా అన్ని రోడ్లు డ్రైనేజీలను మెరుగు పరచుకుంటూ ముందుకు వెళ్తున్నామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ



కార్పొరేషన్ అధ్యక్షుడు అంజన్ కుమార్,మాజీ కార్పొరేటర్ ఆర్ష మల్లేశం,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,దండి రవీందర్,గీసా శ్రీనివాస్,మన్నె పద్మారావు,కొండటి లక్ష్మినారాయణ, మన్నె పద్మావతి,గీసా కాంతమ్మ,దినేష్,సిగిరి రవి,కుంభం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర జనవరి 11: (ప్రజా జ్యోతి)
తెలంగాణ రాష్ట్రంలోని పల్లెల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండలం ఇస్లాంపూర్ గ్రామం లో రూ. 20 లక్షలతో నిర్మిస్తున్న నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పల్లెల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని గుర్తు చేశారు. గ్రామాల్లో సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు ఇబ్బందులకు గురి చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ



అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు అభివృద్ధి బాట పట్టాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో చొప్పదండి నియోజక వర్గం లోని ప్రతి పల్లెను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. స్థానిక సర్పంచ్ బారాజు ప్రభాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ సుంకే రవిందర్, స్థానిక ఎమ్మార్వో అంబటి రజిత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,వెలిచాల తీర్మల్ రావు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్,రామిడి రాజిరెడ్డి, సాగి అజయ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# టెట్ పరీక్షలు ప్రశాంతం

– జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 11, ప్రజా జ్యోతి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో టెట్ పరీక్షలు ఆదివారం అబ్దుల్ కలాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజికల్ సైన్సెస్‌లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెషన్--× లో మొత్తం 100 మందికి పరీక్ష కేటాయించగా, 89 మంది హాజరై, 11 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. అదేవిధంగా సెషన్--×× లో కూడా మొత్తం 100 మందికి పరీక్ష కేటాయించగా, 88 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరై, 12 మంది గైర్హాజరైనట్లు వెల్లడించారు.పరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షల నిర్వహణకు నియమించిన అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించడంతో పరీక్షలు ప్రశాంతంగా పూర్తయ్యాయని తెలిపారు. జిల్లా యంత్రాంగం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు, పర్యవేక్షణ చర్యలు తీసుకోవడం వల్ల టెట్ పరీక్షలు విజయవంతంగా నిర్వహించగలిగామని జిల్లా కలెక్టర్ అన్నారు.

## సీఐ సేవలు అమోఘం.. కోరం సీతారాములు..





**గుండాల ప్రజా జ్యోతి జనవరి 11** ప్రజల మన్ననలు పొందిన సిఐ రవీందర్ సేవలు అమోఘమని గుండాల సర్పంచ్ కోరం సీతారాములు అన్నారు ఆదివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో గ్రామస్తులు ఏర్పాటుచేసిన సన్మాన వీడ్కోలు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు సిఐ రెండున్నర సంవత్సరాలు పైగా పనిచేసిన కాలంలో ప్రజలతో మమేకమై పనిచేస్తూ ప్రతి ఒక్కరిని పలకరిస్తూ సేవలు అందించాడని అన్నారు ఏజెన్సీ ప్రాంతమైన గుండాలలో వాహనదారులకు లైసెన్సులు ఇప్పించడంలో సిఐ కృషి అభినందనీయమని అన్నారు గుండాల ప్రముఖ వ్యాపారి మానాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సిఐ రవీందర్ పనిచేసిన పదవి కాలంలో ఎవరిని ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా తన దృష్టికి వచ్చిన ప్రతి విషయాన్ని ఆలోచించి నిర్ణయం తీసుకునేవాడని ఆయన సేవలను ఎవరు మర్చి పోరని ఆయన అన్నారు గుండాల గ్రామస్తులు కోడూరి శ్యామ్ తౌడు శెట్టి నాగరాజు గడ్డం లాలయ్య గడ్డం వీరన్నలు ఆర్.ఎం.పి సతీష్ మాట్లాడుతూ 2024 లో వచ్చిన వార్తలలో గుండాల సీఐ చేసిన సేవలు ప్రజలు మర్చిపోరని ఆస్తి నష్టం జరిగిన ప్రాణ నష్టం జరగకుండా అధికారులు పనిచేశారని అందులో గుండాల సీఐ రవీందర్ సేవలు మరువలేమన్నారు ఈ కార్యక్రమంలో తిరుకుల్లూరి వెంకటేశ్వర్లు యాసారపు తిరుపతి స్థానికులు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## శ్రీ క్రాంతి హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం








**ములకలపల్లి, జనవరి 11, ప్రజాజ్యోతి:** శ్రీ క్రాంతి హాస్పిటల్స్, పాల్వంచ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని జగన్నాథపురం గ్రామంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని స్థానిక సర్పంచ్ కుంజా వినోద్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీ క్రాంతి హాస్పిటల్స్ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. వైద్య వృత్తిని వ్యాపార దృష్టితో కాకుండా సేవాభావంతో నిర్వహిస్తున్న క్రాంతి హాస్పిటల్స్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిబిరంలో ప్రముఖ దంత వైద్య నిపుణురాలు డాక్టర్ చైతన్య వైద్య సేవలు అందించి, రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్రాంతి హాస్పిటల్స్ డాక్టర్ రమేష్, స్థానిక కాంగ్రెస్ నాయకులు గాదేగోని జగదీష్, మరీదు నాగు, కూరం రామకృష్ణ, పెనుబల్లి వెంకటేష్, మీడియం నారాయణ, సోయం బోడప్ప, రామాచారి, కోమల్ల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గేటు కారేపల్లిలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

ముగ్గుల పోటీలు, భోగి మంటలు నిర్వహణ







**కారేపల్లి, జనవరి 11,ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామంలో ఆదివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలు గ్రామపంచాయతీ కార్యదర్శి కె. అనూష, సర్పంచ్ పూసం ఎల్లయ్య,పాలకమండలి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల, ఎర్రబోడు గ్రామపంచాయతీ సెక్రటరీ రాజేశ్వరి లు ముఖ్య అతిథిగా హాజరైనారు. ముందుగా భోగి మంటలు వేసి గ్రామంలో చెడు పోయి అంతా కొత్త పాలకమండలి ఆధ్వర్యంలో శుభాలు జరగాలని వారు కోరారు. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించారు, ఈ ముగ్గుల పోటీలలో మహిళా మణులు, యువత పాల్గొని ముగ్గులు వేశారు ఈ ముగ్గుల పోటీలలో పాల్గొన్నటువంటి మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఎంతో టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న ఈ రోజుల్లో మన సాంప్రదాయాన్ని సంస్కృతులను కాపాడేవి పండగలని,ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా చెడును పారదోలి అంతా శుభాలు జరగాలని భోగిమంటలేస్తాము, రంగురంగుల రంగవల్లులతో ఇండ్ల ముందు ముగ్గులు వేసుకొని అంతా శుభాలు జరగాలని భగవంతుని కోరుకుంటాము. ఈ సాంప్రదాయాన్ని సంస్కృతులను పెద్దలు మనకు ఇచ్చిన వరంలా భావించి అందరము కలిసి మెలిసి ఆనందంగా జీవించాలని వారన్నారు. ఈ కొత్త పాలక మండలి గేట్ కారేపల్లి గ్రామాన్ని అభివృద్ధిలో ముందంజలో ఉంచాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కందుల శ్రీనివాస్, వార్డు సభ్యులు,గేటు కారేపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సాయిని తిరుపతయ్య, గ్రామ పెద్దలు, యువతీ,యువకులు, గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీపీఐలో 167 కుటుంబాలు చేరిక

- పోరాటాల ఫలితంగానే జానాధారణ పొందుతున్న సిపిఐ
- పేదల కష్టాలు గుర్తించేది ఎర్ర జెండానే
- సీపీఐ శత వసంతాల ముగింపు భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి
- ఎన్నికలవేళ డబ్బు సంచులతో వచ్చే పార్టీలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- ఎమ్మెల్యే కూనంనేని సహకారంతో పాల్వంచను మరింత అభివృద్ధి చేసుకుందాం
- పాల్వంచ బస్తీల అభివృద్ధి సిపిఐతో కార్పొరేటర్లతోనే సాధ్యం
- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా





**పాల్వంచ: కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 11,ప్రజా జ్యోతి** పేదల కష్టాలు, కన్నీళ్లు గుర్తించేది ఎర్ర జెండానే అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా అన్నారు. ఆదివారం పట్టణ పరిధిలోని శ్రీనివాస బంజారా కాలనీ లో సిపిఐ, ప్రజాసంఘాలో 167 కుటుంబాలు చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చేరికల సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని సిపిఐలో చేరిన వారికి పార్టీ కండవ లు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాటాలు, ఉద్యమాల ఫలితంగానే సిపిఐ జానాధారణ పొందుతుందని అన్నారు. పాల్వంచ బస్తీల అభివృద్ధి సిపిఐ తోనే సాధ్యంనీ, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వాలపై పోరుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరుతున్నవారు సిపిఐ, అనుబంధ ప్రజాసంఘాల బాధ్యతలు తీసుకొని ప్రజా సమస్యల పరిష్కరంకోసం కృషి చేయాలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి అవసరమైతే పోరాటాలు నిర్వహించాలని సూచించారు. కార్యకర్తలు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రజాక్షేత్రంలో ఉంటూ సేవలందించే పార్టీలనే ప్రజలు ఆదరిస్తారని, సిపిఐ సేవలను గుర్తించి ఇటీవల వందలాదిమంది వివిధ పార్టీల నుంచి సిపిఐలో చేరారని, వారి నమ్మకానికి అనుగుణంగా సమస్యల పరిస్కారంకోసం కృషిచేస్తామని అన్నారు. ప్రజా సమస్యల పరిస్కారమే సిపిఐ ఏకైక అజెండా అని అందుకోసం ఎలాంటి త్యాగానికైనా వెనుకాడబోమని స్పష్టం చేశారు. స్థానిక శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు పాల్వంచ అభివృద్ధికి నిత్యం కృషి చేస్తూ కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చూపిస్తున్నారని, మరింత అభివృద్ధి చేసుకోవటానికి ప్రత్యేక గ్రాంట్లు కోసం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపారని తలిపారు. గత 20 సం.లుగా ఎన్నికలు లేక అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న పాల్వంచను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కార్పోరేషన్ ఎన్నికలు తీసుకొచ్చిన ఘనత ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం ,జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు వీ పద్మజ, డీ సుధాకర్, ఇట్టి వెంకట్రావు, శనగారపు శ్రీనివాసరావు, ఎస్ ఏ రెహమాన్, బీవీ సత్యనారాయణ, ఆదినారాయణ, నాగమణి, కరీం, ఆలకుంట శోభన్, సిలువేరు చంద్రకళ, అశు బత్తుల రాణి, కమ్మ చెచ్చు రాంబాబు, ఎస్.కె రహీం, మద్దినేని పద్మ, మేల శ్రీను, నారా పోగు నాగరాజు, జెడ్ పెట్ మహాలక్ష్మిలి తదితరులు పాల్గొన్నారు.

# నేడు పొంగులేటి క్యాంపు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

– ప్రకాశం స్టేడియంలో సాయంత్రం 3:00 గంటల నుండి

విజేతలకు బహుమతులు అందించనున్న మంత్రి పొంగులేటి, ఎంపీ రామసహాయం





**కొత్తగూడెం, జనవరి11( ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళ కాంగ్రెస్, రెవిన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఆధ్వర్యంలో రేపు సాయంత్రం 3:00గంటల నుండి కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ముత్యాల ముగ్గుల పోటీ నిర్వహిస్తున్నట్టు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భద్రాద్రి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు దేవిప్రసన్న తెలిపారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 33 డివిజన్ ల నుండి మహిళలు పాల్గొంటారని, విజేతలకు రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసహాయంరఘు రాంరెడ్డి బహుమతులు అందిస్తారని వారు తెలిపారు.1వ బహుమతి రూ,, 30,000/-, 2వ బహుమతి25,000/-, 3వ బహుమతి, 20,000/-, 4వ బహుమతి 5,000/-, 5వ బహుమతి10,000/- కన్సోలేషన్ బహుమతులు (ఐదుగురికి) రూ,, 5,000/- ఇవ్వనున్నామన్నారు. ఇవే కాక ముగ్గుల పోటీలో పాల్గొనే ప్రతి ఒక్కరికి ఆకర్షణీయమైన బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలో పాల్గొనే వారు సొంతంగా ముగ్గులు, రంగులు తెచ్చుకోవాలని, కేవలం 1 గంటలోనే ముగ్గు వేయాలని విజేతల ప్రకటన అంతిమ నిర్ణయం జడ్జి లదే నని తెలిపారు. ఇప్పటికే ఈ పోటీలకు పేర్లను నమోదు చేసుకుంటున్నారు. పోటీల ప్రారంభ సమయానికి ముందు వరకు కూడా పేర్లను నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు.ఈ సమావేశంలో ఐఎన్టీయుసి వైస్ ప్రెసిడెంట్స్ ఎండి రజాక్, పితాంబరం, రైల్వే బోర్డు సభ్యులు వై శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ రాంబాబు, మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షులు కరీం పాషా,ఓబీసీ వెంకట్ యాదవ్, మహిళ నాయకురాళ్లు ఆకునూరి సుప్రియ, హైమావతి, రమాదేవి, పుష్పలత, అమడగాని రాజకుమారి, రుక్మిణి, మరియు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ గెలిపించుకుందాం..

# అభివృద్ధిలో ముందు ఉంచుదాం.. ఎమ్మెల్యే రాగమయి

– పేదోడి సొంతింటి కల నెరవేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎమ్మెల్యే రాగమయి

– ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశాలు చేసిన ఎమ్మెల్యే





**సత్తుపల్లి జనవరి11(ప్రజా జ్యోతి)** పేదోడి సొంతింటి కల నెరవేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 8వ వార్డు ఎన్టీఆర్ కాలనీలో,శీలం వెంకట్ నారాయణ వరలక్ష్మి,13వ వార్డు జవహర్ నగర్ లోని వంగల పుల్లయ్య ,కృష్ణ కుమారి ఇటీవల తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు పూర్తవటంతో ఆమె గృహప్రవేశం చేశారు. ఇంటి యజమానులకు నూతన వస్త్రాలు అందించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నిరుపేదల అభివృద్ధి జరుగుతుందని, రాబోయే మున్సిపాలిటీ ఎలక్షన్లో మున్సిపాలిటీని గెలిపించుకుంటే అభివృద్ధిలో తిరుగు ఉ ఒడదని, ఇప్పటికే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లు రాష్ట్రానికి,రాష్ట్రంలో ఉన్న ప్రజలకు ప్రజాపాలన అందించి,ఉత్తమ పరిపాలన అందిస్తున్నారని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గం నిధులకు అభివృద్ధి కి ఇబ్బంది లేకుండా నడుస్తుందని, ఇంకా అభివృద్ధి కావాలి అంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని, పట్టణంలోని 23 వార్డులను కైవసం చేసుకుంటేనే అభివృద్ధి చూసుకునే పని ఉండదని తెలియజేశారు. మహిళలు ప్రభుత్వ పథకాలు ద్వారా ఆనంద సంబరాలు జరుపుకుంటున్నారని, ముందు ముందు కూడా ఇదే సంతోషాలతో అనేక సంక్షేమ పథకాలతో అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ కమిషనర్ నరసింహ,తోట సుజలా రాణి,గాదె చెన్నారావు,కమల్ పాషా,చల్లగుండ్ల నరసింహారావు ,చల్లగుండ్ల కృష్ణయ్య,గొర్లమర్రి రామ్మోహన్ రెడ్డి,దూదిపాళ్ల రాంబాబు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు,మహిళలు, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ఉన్నారు.

## మాట ఇచ్చాడు పనులు ప్రారంభించాడు: మధుబాబు

– చక చకా అభివృద్ధి పనులకు శంకుస్థాపన – ఆనందోత్సవములో గంగారం గ్రామ ప్రజలు





**సత్తుపల్లి జనవరి11(ప్రజా జ్యోతి)** ఆనాడు ఇచ్చిన మాట, ఈనాడు నెరవేరుస్తున్న పనుల అభివృద్ధి బాట మాట తప్పకుండా ఇచ్చిన మాట ప్రకారం సర్పంచ్ ను గెలిపించండి గంగారాన్ని బంగారం లాగా మార్చుతాను అని మాట ఇచ్చిన మహనీయుడు, మహానుభావుడు,గంగారం గ్రామ విధేయుడు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి(చిట్టి నాయన)వారి తనయుడు దాసరి మధుమోహన్ రెడ్డి(మధుబాబు) పంచాయితీ ఎలక్షన్ ముందు గంగారం గ్రామ అభివృద్ధి ప్రణాళిక మేనిఫెస్టో అందరి సమక్షంలో,ఆలయం ముందు పూజలు చేసి ప్రజలకు తెలియ చేశారు.అదే మాట ప్రకారం వెంటనే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తొ ఇంటిగ్రేటెడ్ పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. అదేవిధంగా ఆదివారం గురుభట్ల గూడెం సిసి రోడ్లు నిర్మాణ పనులు పూర్తి చేశారు. పాత హరిజనవాడ డ్రైనేజీలు నిర్మాణ పనులు పూర్తిస్థాయిలోకి వచ్చినాయి. 15వ బెటాలియన్ లో ఉన్న శివాలయానికి రేకుల షెడ్లు ఏర్పాటు చేశారు. అదేవిధంగా కామాక్షి అమ్మవారి దేవాలయానికి రేకుల షెడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఇంత అభివృద్ధి పనులు వేగవంతంగా చేస్తున్న క్రమంలో దాసరి మధుమోహన్ రెడ్డిని ప్రజలు ఆరాధ్య దేవుడిగా భావిస్తున్నారు. గంగారం గ్రామ సర్పంచ్ కాకర్ల రేవతి, ఉపసర్పంచ్ బెజవాడ రాధా, పాలకవర్గ సభ్యులతోటి,గ్రామ పెద్దలతోటి నిర్మాణ పనులను చక చకా వేగవంతం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు గ్రామస్తులు ఉన్నారు.

## దుగ్గినేని శ్రీనివాసరావుకు ఘన సన్మానం



**కారేపల్లి, జనవరి 11, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన దుగ్గి నేని శ్రీనివాసరావు గత ఐదు సంవత్సరాలు కారేపల్లి సొసైటీ చైర్మన్ గా పదవి బాధ్యతలు నిర్వహించారు. గత 15 రోజుల క్రితం పదవీకాలం ముగిసింది. ఈ సందర్భంగా ఆదివారం గేటు కారేపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ పూసం ఎల్లయ్య, నూతన పాలకమండలి, పంచాయతీ కార్యదర్శి అనూష ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల గ్రామస్తులు కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు రైతులకు ఎంతో ఎనలేని సేవ చేశారని ఆయన ఇంకా ముందు ముందు అత్యున్నతమైన పదవులు పొంది, ప్రజా సేవ చేసి ప్రజల మన్ననలు పొందాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, నూతన పాలక మండలి సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓసీల డిమాండ్లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా

## ఓసీ సింహగర్జనలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 11, (ప్రజా జ్యోతి): ఓసీల డిమాండ్లను,కోర్కెలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రంలో ఓసి జేఏసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్ట్ అండ్ సైన్స్





కళాశాల మైదానంలో నిర్వహించిన సింహ గర్జన సభకు హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాలు, అన్ని కమ్యూనిటీల సమావేశాలకు హాజరవుతున్నామని, అదే విధంగా ఓసీల సమస్యలు, కోరికలను కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు తాను కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు. ఓసీల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వ స్థాయిలో చర్చ జరగేలా ప్రయత్నిస్తానన్నారు. క్రిమిలేయర్ ప్రవేశపెట్టి దాన్ని ఆమోదిస్తే అన్ని కులాలలో అన్ని వర్గాలకు అన్ని కమ్యూనిటీలకు సరైన న్యాయం జరుగుతుందని శాసనసభ్యులు రాజెందర్ రెడ్డి అన్నారు. ఈ సభలో మాజీ శాసనసభ్యులు టి. రాజేశ్వరరావు మాట్లాడుతూ ఎవరు దేశవ్యాప్తంగా కోరుకున్న ప్రధాని నరేంద్ర మోడీ ఈబిసి ప్రవేశపెట్టి దేశవ్యాప్తంగా ఓసీలకు కొంత ఊరట కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓసి జేఏసీ కన్వీనర్ గోపు జైపాల్ రెడ్డి, గంగు ఉపేంద్ర శర్మ,దుబ్బ శ్రీనివాస్, నాయకులు, వివిధ జిల్లాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ఓసి సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# గజనీ, ఔరంగజేబులు మట్టిలో కలిసిపోయారు..

నిర్వహించిన డ్రోన్ షోలో సోమనాథ్ ధైర్యం, స్వాభిమానం, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఆదివారం (జనవరి 11) సోమనాథ్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రసంగించారు. సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్‌ను ఉద్దేశించి ప్రధాని మోదీ మాట్లాడుతూ, 'మహమద్ గజనీ నుండి ఔరంగజేబు వరకు దాడులు చేశారు. కాని సోమనాథ్ పేరులో సోమ్ అంటే అమృతం అని వారు మర్చిపోయారు. కాబట్టి, దానిని నాశనం చేయడానికి ప్రయత్నించినప్పుడల్లా, సోమనాథ్ ఆలయం మళ్లీ లేచింది. మతపరమైన అణచివేతదారులు చరిత్ర పుటల్లోకి పరిమితం కాగా, సోమనాథ్ ఆలయం నేటికీ స్వాభిమానంతో అలాగే ఉంది. దాడి చేసిన వారు మట్టిలో కలిసిపోయారు' అని అన్నారు.ప్రధాని మోదీ మాట్లాడుతూ,.. వెయ్యేళ్ల క్రితం, ఇదే స్థలంలో ఎలాంటి వాతావరణం ఉండేదో చరిత్ర చదివితే తెలుస్తుంది. ఇక్కడ ఉన్న మీరు, వారి పూర్వీకులు, మా పూర్వీకులు తమ ప్రాణాలను పణంగా పెట్టారు. తమ విశ్వాసం కోసం, తమ నమ్మకం కోసం, మహాదేవుని కోసం వారు తమ సర్వస్వాన్ని త్యాగం చేశారు. వెయ్యేళ్ల క్రితం, ఆ దుర్మార్గులు తాము గెలిచామని అనుకున్నారు. కాని నేడు వెయ్యేళ్ల తర్వాత కూడా సోమనాథ్ మహాదేవుని ఆలయంపై ఎగురుతున్న జెండా భారతదేశం శక్తి, దాని సామర్థ్యం ఏమిటి అని మొత్తం ప్రపంచానికి చాటిచెప్పింది. సోమనాథ్ చరిత్ర విధ్వంసం, ఓటమి చరిత్ర కాదు. ఇది విజయం, పునర్నిర్మాణ చరిత్ర అని ప్రధాని మోదీ అన్నారు. భారతదేశంలో సోమనాథ్ వంటి వేల సంవత్సరాల పురాతన పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. ఈ ప్రదేశాలు మన సామర్థ్యం, ప్రతిఘటన, సంప్రదాయానికి పర్యాయపదంగా ఉన్నాయి. కాని దురదృష్టవశాత్తు, స్వాతంత్ర్యం తరువాత బానిస మనస్తత్వం కలిగిన ప్రజలు వాటిని విస్మరించడానికి ప్రయత్నించారు. ఆ చరిత్రను మరచిపోయేలా చేసేందుకు దేశంలో ఎన్నో కుట్రలు జరిగాయి. ప్రధాని మోదీ మాట్లాడుతూ, శనివారం రాత్రి 1,000 డ్రోన్‌ల ద్వారా వేద గురుకులాల నుండి 1,000 మంది విద్యార్థుల సమక్షంలో సోమనాథ్ 1,000 సంవత్సరాల కథను ప్రదర్శించారు. ఆదివారం నాడు 108 అశ్వాలతో ఆలయం వరకు శౌర్య యాత్ర, మంత్రాలు, భజనల అద్భుతమైన ప్రదర్శన అన్నీ మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో దేశ గర్వం, గౌరవం, కీర్తి, గౌరవం, జ్ఞానం కూడా ఉంది. ఇందులో వైభవ వారసత్వం ఉంది. ఇందులో ఆధ్యాత్మికత భావన, ఆత్మీయత ఉంది. వీటన్నింటికి మించి మనకు దేవాధిదేవుడు మహాదేవుని ఆశీర్వాదం ఎప్పుడూ ఉంటుంది అన్నారు.

# ఎస్ఎల్‌బీసీ సొరంగం తవ్వకాలకు ఆధునిక పరిజ్ఞానం

టీబీఎం స్థానంలో అత్యాధునిక పద్ధతిలో టన్నెల్ తవ్వకాలు జరపనున్నారని, మిగిలిన సొరంగ మార్గం 9.8 కిలోమీటర్ల పరిస్థితులపై సమాచారం అందించే ఎలక్ట్రో మాగ్నటిక్ సర్వే పూర్తయినట్టు అధికారులు ఉత్తమ్ కుమార్ రెడ్డికి తెలిపారు. భూగర్భ పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేసే విధంగా సపోర్ట్ సిస్టం కూడా ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు. ప్రపంచంలోనే అతి పొడవైన సొరంగ మార్గం ఎస్ఎల్‌బీసీని పూర్తి చేయడాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని మంత్రి వివరించారు. సొరంగ మార్గం పనుల్లో క్షేత్ర స్థాయిలో పని చేసే సిబ్బందికి 25 % అదనపు జీతాలు ఉంటాయని అన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి**

**సమస్యలపై పోరాడే సంఘం టీడబ్ల్యూజేఎఫ్**

**వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య**

గద్వాల, జనవరి 11 (ప్రజా జ్యోతి ): జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజల సమస్యల పరిష్కారానికి పాత్రికేయులు నిజాయితీతో కృషి చేయాలని ఆయన కోరారు. ఆదివారం గద్వాల పట్టణంలోని అనంత ఫంక్షన్ హాలులో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జోగులాంబ గద్వాల జిల్లా మూడో మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జర్నలిస్టులు సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను బయట పెట్టి సమాజ హితం కోసం పాటు పడాలని అన్నారు. తన పరిధిలోని జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.



**జర్నలిస్టుల సమస్యలపై పోరాడే సంఘం టీడబ్ల్యూజేఎఫ్ -వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య**

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేయడం తగదని, సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోని వచ్చి రెండేండ్లు అవుతున్నా... జర్నలిస్టులకు ఇప్పటి వరకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేక పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. రెండేండ్ల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అక్రెడిటేషన్ల జీవో 239కి బదులు ఇటీవల 252 జీవో జారీ చేసిందని, కొత్త రూల్స్ తో జర్నలిస్టులను అయోమయానికి, ఆందోళనకు గురి చేసిందని అన్నారు. తప్పుల తడకగా ఉన్న ఈ జీవోను వెంటనే సవరించాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలపై చిత్తశుద్ధితో పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని, ఈ సంఘం జర్నలిస్టులకు అండగా ఉంటుందని మామిడి సోమయ్య అన్నారు. సంఘాన్ని బలోపేతం చేసి సమస్యలపై పోరాడేందుకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహాసభలో ఫెడరేషన్ రాష్ట్ర కో- కన్వీనర్లు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపురావు



తదితరులు ప్రసంగించారు. జిల్లా అడ్ హక్ కమిటీ కన్వీనర్ గిరిబాబు అధ్యక్షతన జరిగిన మహాసభలో ఫెడరేషన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు అక్బర్ బాష,వనపర్తి జిల్లా కార్యదర్శి రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ఎన్నిక**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జోగులాంబ గద్వాల జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికయింది. జిల్లా అధ్యక్షుడిగా బి. గిరిబాబు, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులు, సురేష్,కె.వెంకటేష్, కేబీ తిమ్మప్ప, మహబూబ్,కార్యదర్శిగా జి.నాగరాజు, సంయుక్త కార్యదర్శులుగా మోయిజ్, రవిప్రకాష్, సిరిగిరి కృష్ణ, కోశాధికారిగా బీసన్న,కార్యవర్గ సభ్యులుగా ఇబ్రహీం, ఎం.నర్సింహులు, రాఘవేందర్, నర్సింహ్మ, నరేష్, దేవేందర్ రెడ్డి,బి.వెంకటేష్, భీముడు, గిడ్డారెడ్డి, ప్రభాకర్, కిష్టన్న, రామకృష్ణ, దేవరాజు, విష్ణువర్ధన్ గౌడ్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అక్బర్ బాష, వెంకట్రావు, జాతీయ కౌన్సిల్ సభ్యుడు ఎం.నర్సింహులు ఎన్నికయ్యారు. ఎమ్మెల్యే తో పాటు మాజీ మార్కెట్ చైర్మన్ పచ్చర్ల శ్రీధర్ గౌడ్. పటేల్ ప్రభాకర్ రెడ్డి. మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి. బిజ్జారం సర్పంచ్ భర్త శ్రీనివాస్ రెడ్డి. మాజీ జెడ్పిటిసి సత్య రెడ్డి నాయకులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన జర్నలిస్టులు పాల్గొన్నారు.

# జనవరి 9నుండి18వరకు జరిగే జీపు జాతలను జయప్రదం చెయ్యండి

## చింతపల్లి బయన్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు

నార్కట్ పల్లి, జనవరి 11 ( ప్రజా జ్యోతి ): మండల కేంద్రంలో ఆదివారం చెరుకుపెద్దు లు అధ్యక్షతన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చింతపల్లి బయన్న మాట్లాడుతూ... సిఐటియు, రైతు,వ్యవసాయ



కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే జీపు జాతలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లేబర్ కోడ్స్, వి బి జి రామ్ జీ చట్టం, జాతీయ విత్తన, విద్యుత్ సంస్కరణ బిల్లుల రద్దుకై జరిగే దేశవ్యాప్త ఉద్యమంలో భాగస్వాములు కావాలని కార్మికులకి రైతులకి ప్రజలకి పిలుపునిచ్చారు. గత 11 సంవత్సరాలుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాయడమే కాకుండా రాష్ట్ర హక్కులను హరిస్తూ చట్టాలను చేసిందని, ఒక వైపు ప్రజా సంక్షేమం వల్లిస్తూనే 11 సంవత్సరాల పాలనలో కార్పొరేట్ సంస్థలకు 16 లక్షల కోట్ల రాయితీలు అందజేస్తుందన్నారు. చివరకు ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని, అంబానీ వంటి బడా పెట్టుబడి దారులకు కట్టబెట్టింది అని అన్నారు. అత్యంత ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్లను అమలు విద్యుత్ సంస్కరణ చట్టం విత్తన బిల్లు విబిజీ రామ్ జీ చట్టం భీమా రంగంలోని 100% విదేశీ పెట్టుబడులకు అనుమతి ఇచ్చిందని వారు ఆందోళన చెందారు. అణు రంగంలోకి ప్రవేటు కంపెనీలకు అనుమతిస్తూ చట్టం చేయడం దుర్మార్గమని వారన్నారు.

వీటికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు,రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు భాగస్వాములై దశలవారీగా జరిగే ఆందోళన కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈనెల 19న జిల్లా కేంద్రంలో జరిగే ప్రదర్శన సభకు పెద్ద ఎత్తున కార్మికులు,రైతు,కూలీలు ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు జాల యాదమ్మ,కుమ్మరి శంకర్,దండు రవి ఆమనగంటి ఐలయ్య,బోల్లెద్దు సైదులు, కట్ట రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంగ రంగ వైభవంగా అట్టహాసంగా ఆనందోత్సాహల నడుమ జీనియస్ పాఠశాల పాఠశాల వార్షికోత్సవం

## ముఖ్య అతిధులుగా హాజరైన విద్యశాఖ అధికారి సత్యనారాయణ జాగృతి విద్య సంస్థ ల చైర్మన్ డా,సూర్యనారాయణ రెడ్డి

భువనగిరి,జనవరి 11(ప్రజాజ్యోతి): మార్పులకు అనుగుణంగా విద్యార్థులు తమ మేధస్సును పెంపొందించుకోవాలని జిల్లా విద్యాశాఖ,అధికారి కే



సత్యనారాయణ అన్నారు. శనివారం స్థానిక జీనియస్ పాఠశాలలో జరిగిన పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు,విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ అలవర్చు కొని చెడు మార్గాల వైపు వెళ్లకుండా మంచి మార్గాన్ని ఎంచుకొని,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చి తమ భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని అన్నారు విద్యార్థులు తమ వంతు, బాధ్యతగా సమాజ మరియు దేశ సేవ కార్యక్రమాల్లో కూడా పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. కార్య క్రమానికి ముందుగా జిల్లా విద్యాశాఖ అధికారి జాగృతి విద్య సంస్థ ల



చైర్మన్ డా,బొజ్జ సూర్యనారాయణ రెడ్డి చైర్మన్ పడాల,శ్రీనివాస్ డైరెక్టర్స్ తోట శ్రీధర్,కంటం నాగేందర్ ఎ,మణిపాల్ రెడ్డి ఎస్ రాజిరెడ్డి ఎన్,సత్యనారాయణ డైరెక్టర్లతో కలిపి జ్యోతి ప్రజ్వల చేసి అనంతరం ప్రార్థన గీతం ఆలపించారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ముఖ్య అతిథులను తల్లిదండ్రులను,ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా







సూర్యనా రాయణ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల పూర్వ విద్యార్థులు డాక్టర్లుగా,సాఫ్ట్వేర్ రంగంలో మరియు,వివిధ రంగాలలో రాణిస్తున్న వారికి పాఠశాల యాజమాన్యం జ్ఞాపికలు అందజేసి అభినందించామని తెలిపారు. విద్యార్థులు కష్టపడి కాకుండ ఇష్టపడి చదవాలని అన్నారు. అలాగే ఉన్నత స్థాయి ఉద్యోగాలు సంపాదించి సమాజం లో చదువుకు దూరమైన వారిని ప్రోత్సాహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బి స్వర్ణలత వైస్ ప్రిన్సిపల్ దిలీప్ కుమార్ ఏవో జి,రవి మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# రూ.547 కోట్ల సైబర్ క్రైమ్..

పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. ఎంత అవగాహన కల్పిస్తున్నా.. నిరక్షరాస్యుల కన్నా చదువుకున్న వారే సైబర్ మోసగాళ్లకు చిక్కి దారుణంగా మోసపోతున్నారు. మొన్న ఏకంగా సీనియర్ ఐపీఎస్ అధికారి సతీమణి కొన్ని కోట్ల రూపాయలు మోసపోగా తాజాగా మారుమూల ప్రాంతంలో ఏకంగా వందల కోట్ల సైబర్ నేరం జరిగింది. రూ.547 కోట్ల సైబర్ నేరం జరగడం తీవ్ర సంచలనం రేపగా.. ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. పోట్రూ మనోజ్ కల్యాణ్, ఉడతనేని వికాస్, మేడా భానుప్రియ ఈ సైబర్ మోసాలకు ప్రధాన నిందితులుగా గుర్తించినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రకటించారు. కల్యాణ్ ఖాతాల్లో రూ.114 కోట్లు, అతడి భార్య భానుప్రియ ఖాతాల్లో సుమారు రూ.44.5 కోట్లు, కల్యాణ్ బావమరిది మేడా సతీష్ ఖాతాల్లో రూ.130 కోట్లు, బొమ్మిడాల నాగలక్ష్మి ఖాతాల్లో రూ.80 కోట్ల లావాదేవీలు జరిగాయని కమిషనర్ వివరించారు. ఇప్పటికీ సుమారు రూ.547 కోట్ల మేర సైబర్ నేరం జరిగిందని.. ఇంకా విచారణ జరుగుతుండడంతో మోసపోయిన లెక్క అనేది ఇంకా తేలాల్సి ఉందని తెలిపారు.

# డిజిటల్ అరెస్ట్ కు వృద్ధ దంపతులు బలి

ద్వారా, వారి ఇంట్లోనే వారిని బందీలుగా చేసి ఈ దారుణానికి పాల్పడ్డారు. వివరాల్లోకి వెళితే, ఢిల్లీలోని గ్రేటర్ కైలాష్ ప్రాంతంలో డాక్టర్ ఓం తనేజా, డాక్టర్ ఇందిరా తనేజా దంపతులు నివసిస్తున్నారు. ఐక్యరాజ్యసమితి (ఖచీ)లో సుమారు 48 ఏళ్ల పాటు పనిచేసి, 2015లో పదవీ విరమణ చేసి భారత్‌లో స్థిరపడ్డారు. గత డిసెంబర్ 24న వీరికి గుర్తుతెలియని వ్యక్తుల నుంచి ఫోన్ కాల్ వచ్చింది. తాము టెలికాం, పోలీసు అధికారులమని పరిచయం చేసుకున్న నేరగాళ్లు, వారిపై మనీ లాండరింగ్ కేసులు ఉన్నాయని, అరెస్టు వారెంట్లు కూడా జారీ అయ్యాయని బెదిరించారు. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన ఆ వృద్ధ దంపతులను, సైబర్ కేటుగాళ్లు 'డిజిటల్ అరెస్ట' అంటూ భయపెట్టారు. డిసెంబర్ 24 నుంచి జనవరి 10 వరకు, అంటే దాదాపు 17 రోజుల పాటు వీడియో కాల్ ద్వారా వారిని నిరంతరం నిఘాలో ఉంచారు.

# తెలంగాణలో సినిమా పాలిటిక్స్..

•

వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా సినిమా టికెట్ల ధరల పెంపు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, సంబంధిత సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డివ్యాఖ్యలు గందరగోళానికి దారితీస్తున్నాయి. తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రిగా ఉన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. టికెట్ల పెంపు జీవోల గురించి తనకు తెలియదని, తన దగ్గరకు ఫైల్ రాలేదని చెప్పడం హాట్ టాపిక్ అవుతోంది. ఒక కేబినెట్ మంత్రికి తెలియకుండానే ఆయన శాఖలో ఇంత పెద్ద నిర్ణయం ఎలా జరిగిందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు ప్రశ్నించారు. హెూం శాఖ నుండి నేరుగా జీవోలు వస్తుంటే, అసలు ఈ ప్రభుత్వాన్ని నడిపిస్తున్న రాజ్యాంగేతర శక్తి ఎవరని నిలదీశారు. గతంలో అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తాను సీట్లో ఉన్నంత కాలం టికెట్ల రేట్ల పెంపు, బెనిఫిట్ షోలు ఉండవని ప్రగల్భాలు పలికారని, కానీ ఇప్పుడు రాత్రికి రాత్రే జీవోలు ఎలా విడుదలవుతున్నాయని హరీష్ రావు ప్రశ్నించారు. ఇప్పటికే మూడు సినిమాలకు అడ్డగోలుగా రేట్లు పెంచారని, ఇది ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని విమర్శించారు. సినిమా పరిశ్రమను తెలంగాణ ప్రభుత్వం తన రాజకీయ కక్షలకు వేదికగా మార్చుకుందని బిఆర్ఎస్ ఆరోపించింది. "వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే" అన్నందుకు ఒక హీరో సినిమాపై కక్ష గట్టడం, పేరు మర్చిపోయినందుకు మరో హీరోను జైలుకు పంపడం వంటి చర్యలు పాలకుడికి తగవని హరీష్ రావు హితవు పలికారు. నచ్చిన వారికి రూ. 600 టికెట్ రేటుకు పర్మిషన్ ఇస్తూ, ఇతరులకు వివక్ష చూపుతున్నారని విమర్శించింది. ఇటీవల ప్రభాస్ లేటెస్ట్ మూవీ రాజా సాబ్ విషయంలోనూ పాలిటిక్స్ జరిగాయని, డార్లింగ్ ఫ్యాన్స్ ఆరోపిస్తున్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967